ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT


శనివారము, మార్చి 16, 2002

11శా. స. VII స. వాల్యూం -- III నంబరు -- 6

శకసంవత్సరము - 1923, ఫాల్గుణం - 25

**SATURDAY, THE 16th MARCH, 2002**

**11 L.A. VII S. VOL-- III No. - 6**

25 - PHALGUN , 1923 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ డి . నరసింహులు |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ యం .పాండురంగాచార్య |

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( ఏడవ సమావేశము : పద్దెనిమిదవరోజు )**

**శనివారము, మార్చి 16, 2002**

**సభ ఉ. గం. 8 .30 ని. లకు సమావేశమైంది**

**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

------

### విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు

4. జీరో అవర్

5. అర్జీల సమర్పణ

6. సంతాప ప్రతిపాదన

ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ కొత్త రామచంద్రరావు గారి మృతి పట్ల

7. సభాసమక్షంలో ఉంచిన పత్రములు

8. 2002 – 2003 సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం . LI (51) – శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానములు, పర్యావరణం

అభ్యర్థన నెం . XLVIII (48) – చిన్నతరహా నీటిపారుదల

అభ్యర్థన నెం . XLVI (46) – పెద్దతరహా నీటిపారుదల, మురుగునీటి పారుదల వరద నియంత్రణ

అభ్యర్థన నెం . XLVII (47) – మధ్యతరహా నీటి పారుదల

అభ్యర్థన నెం . XLIX (49) – విద్యుచ్ఛక్తి అభివృద్ధి

------------

**(సభ ఉదయం గం. 8-30 సమావేశమైనది)**
**( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు )**

## సభా కార్యక్రమము

(కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురుగౌరవ సభ్యులు వారి, వారి స్థానాలలో నిలబడి వారు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని గురించి ప్రస్తావిస్తూ న్యూస్ పేపర్లను సభకు చూపసాగారు)

(భారతీయ జనతా పార్టీకి చెందిన గౌరవ సభ్యులు వారి, వారి స్థానాలలో నిలబడి వారు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని గురించి ప్రస్తావించసాగారు)

( ఎం.ఐ.ఎం. పార్టీకి చెందిన గౌరవ సభ్యులు వారి, వారి స్థానాలలో నిలబడి వారు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని గురించి ప్రస్తావించసాగారు)

డా. జి. చిన్నారెడ్డి(వనపర్తి):-ఇది ప్రత్తి రైతుల సమస్య మేడమ్. ప్రత్తి రైతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కరీంనగర్‌లో ప్రత్తి కొనుగోలు జరగడం లేదు. ప్రత్తి రైతుల ఆత్మహత్యలను ఆపాలి. కదం త్రొక్కిన ప్రత్తి రైతులు అని ఈ రోజు పేపర్లలో కూడా వచ్చింది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి(మలక్‌పేట):- అధ్యక్షా, హైదరాబాద్ సిటీలోప్రతి శుక్రవారం మధ్యాహ్నం చార్మినార్ దగ్గర, మక్కా మసీదు దగ్గర ప్రార్థనలు చేయడం, అల్లర్లు సృష్టించడం ఇదే తంతు జరుగుతున్నది. నిన్న అల్లరి మూకలు రాళ్ల రువ్వారు. స్టాబింగ్ చేశారు. అమాయక విద్యార్థులు బలిగొన్నారు. పాత నగరలో మామూలు వాతావరణం లేదు. పోలీసుల మీద కూడా రాళ్ల రువ్వారు. ఆ దశలో ఫైరింగ్ జరిగింది. మేము అడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చాము. దానిని ఏలా చేయాలి. చర్చ జరగాలి. ఇలా జరగడం అనేది ఇది మొదటిసారి కాదు. ప్రతి శుక్రవారం ఇలాగే జరుగుతూ వుంటుంది. హైదరాబాద్‌లో మంటలు పెడుతున్నారు. ఇలా చేసే వారెవరో బయటకు రావాలి. అల్లరి సృష్టించే వారెవరు? అల్లరి మూకలను అరెస్ట్ చేశారా? అరెస్ట్ చేయాలని ఇడిమాండ్ చేస్తున్నాము. హిందూ మైనారిటీ సోదరులు భయం గుప్పిటిలో వున్నారు. వారిని కాపాడాలి. పాకిస్తాన్ నుంచి వచ్చిన ఐ.ఎస్.ఐ. ఏజెంట్లు వాళ్ల పాస్‌పోర్ట్స్ గడువు అయిపోయిన తరువాత కూడా ఇక్కడనే వుండి అల్లర్లు సృష్టిస్తున్నారు. గొడవలు చేసే వాళ్ల మీద ప్రభుత్వం ఏమి చర్య తీసుకున్నది? గొడవలకు కారకులు ఏవ్వరు? హోమ్ మినిష్టర్ ఇప్పుడే స్టేట్‌మెంట్ ఇవ్వాలి. హిందూ సోదరులకు రక్షణ కల్పించవలసిన అవసరం వున్నది.

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్):- ఇద్దరు అమాయక పిల్లలు చనిపోయారు. దీనికి సంబంధించి హోమ్ మినిష్టర్ స్టేట్‌మెంట్ ఇవ్వాలి.

SRI ASADUDDIN OWAISI (Charminar): Two students coming after writing their examinations have been attacked and stabbed. Why they have not arrested the people responsible for this? Let the Government come forward with a statement.

శ్రీ ఎన్. వరదరాజులరెడ్డి(ప్రొద్దుటూరు) :- ప్రత్తి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వారిని ఆదుకోవాలి. విధి లేని పరిస్థితులలో రైతులు వీధినపడుతున్నారు. సి.సి.ఐ. ప్రత్తిని కొనుగోలు చేయాలి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- ఐ.ఎస్.ఐ. ఏజెంట్లు వున్నారు. ఉగ్రవాదులు వున్నారు. వాళ్లను ముందు అరెస్ట్ చేయాలి. హైదరాబాద్ సిటీని కాపాడవలసిన అవసరం ఎంతైనా వున్నది. సిటీ కాపాడినప్పుడే పెట్టుబడులు రావడానికి అవకాశం వుంటుంది. శాంతి భద్రతలను కాపాడవలసిన అవసరం వున్నది. మక్కా మసీదు దగ్గర ప్రతి శుక్రవారం గొడివలవుతున్నాయి. కత్తిపోట్లు జరుగుతున్నాయి. రాళ్ల రువ్వుతున్నారు. అక్కడి ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు రావాలంటే భయపడుతున్నారు. వాళ్ల ఆస్తులను కబ్జా చేసుకున్నారు. దీని మీద వెంటనే స్టేట్‌మెంట్ ఇవ్వాలి. పాకిస్తాన్ నుంచి వచ్చిన ఐ.ఎస్.ఐ. ఏజెంట్లు అరాచకాలను సృష్టిస్తున్నారు. హిందువులకు, ముస్లింలకు రక్షణ కల్పించవలసిన అవసరం ఎంతైనా వున్నది.

శ్రీ యు. పురుషోత్తమరెడ్డి(రామన్నపేట):- కరీంనగర్‌లో ప్రత్తి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. సి.సి.ఐ. ప్రత్తిని కొనుగోలు చేయడం లేదు.

శ్రీ గద్దె బాబురావు(చీపురుపల్లి):- అధ్యక్షా, రోజు ఇలాగే సమయం వృధా అవుతున్నది. క్వశ్చన్ అవర్ జరగడం లేదు.

శ్రీ యు. పురుషోత్తమరెడ్డి:- ( వారి చేతిలో వున్న పేపర్‌ను సభకు చూపిస్తూ ) ఇది ఎవరు వ్రాసారని అనుకుంటున్నారు. తెలుగు దేశానికి వత్తాసుపలికే 'ఈనాడు' పేపరే వ్రాసింది.

శ్రీ ప్రేమ్‌సింగ్ రాథోడ్(మహారాజ్‌గంజ్):- అధ్యక్షా, పాత బస్తీలో వున్న వాళ్ల ప్రాపర్టీలను వదిలిపెట్టి వెడుతున్నారు. వాళ్ల జీవితాలకు రక్షణ లేదు. చార్మినార్ వెళ్లాలంటే బయపడుతున్నారు. మక్కా మసీదు దగ్గర అల్లర్లు జరుగుతున్నాయి. దీనికి సంబంధించి ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇవ్వాలి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- చార్మినార్ ఏరియాకు వెళ్లాలంటే భయపడుతున్నారు. పాకిస్తాన్ నుంచి వచ్చిన వాళ్లు వాళ్ల పాస్‌పోర్ట్ గడువు అయిపోయిన వాళ్లు ఎంత మంది వున్నారు? వాళ్లను ఎందుకు అరెస్ట్ చేయలేదు. పాకిస్తాన్ నుంచి వచ్చిన ఐ.ఎస్.ఐ. ఏజెంట్లు దీనికి కారణం కాదా అని అడుగుతున్నాను. దేశంలో కానీ, ప్రపంచంలోకానీ, ఎక్కడ ఏమి జరిగినా హైదరాబాద్ అట్టుడికిపోతుంది. ప్రతి శుక్రవారం ఇది ఒక తంతులాగా తయారైంది. దీనికి ఎవరు బాధ్యులు? ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుంది? నిన్న ఒక అమ్మాయి శ్మశాన వాటికలో చని పోయిన విషయం అందరికి తెలుసు. ఇవన్నీ బైటకురావాలి.

ఉ.8.40

(ప్రతిపక్ష సభ్యులచే తీవ్ర అంతరాయం)

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : మేము ఎడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చాము కాబట్టి, అక్కడ ప్రతి శుక్రవారం కారకులు ఎవరు, అందుకు కారణాలు ఏమిటి అనే దాని మీద ప్రభుత్వం వెంటనే స్టేట్‌మెంట్ ఇవ్వాలి. దీని మీద చర్చ జరగాలని కోరుతున్నాను. అధ్యక్షా, శుక్రవారం రాగానే ప్రస్తుత కాలంలో పాత బస్తీలో బ్రతికే పరిస్థితి లేదు. వారు బయటకు వెళ్లిపోతున్నారు. వారి ఆస్తులను ధ్వంసం చేస్తున్నారు. పోలీసులు కేవలం ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. అమాయకులైన వారిని చంపేస్తున్నారని నిన్న ఈ హౌజ్‌లో మేము చెప్పడం జరిగింది. పాకిస్తాన్ నుంచి వచ్చి, వీసా ఎక్స్‌పైర్ అయిపోయిన వారు ఎంత మంది వున్నారు, వారికి ఎవరు షెల్టర్ ఇస్తున్నారు అనేది చెప్పాలి.

డా. జి. చిన్నారెడ్డి : అధ్యక్షా, ప్రత్తి రైతులను కాపాడాలి, ఈ విషయంపై ప్రభుత్వం నుంచి ఒక ప్రకటనను ఇప్పించాలి.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, పాకిస్తాన్ నుంచి వచ్చిన ఐ.ఎస్.ఐ. ఏజంట్లు ఇక్కడ వున్నారు. వారికి రాజకీయంగా ఇక్కడ అండ దొరుకుతోంది. అయితే వారిని సమర్థిస్తున్న వారు ఎవరు? ప్రతిరోజూ గొడవలు సృష్టించడానికి కారణం ఎవరు గవర్నమెంట్ చెప్పాలి, మీరు మా ఎడ్జర్నమెంట్ మోషన్‌ను అలో చేయండి, దానిపైన చర్చ జరగాలి.

جناب پریم سنگھ راٹھوڑ۔ پتھر مارنے والے کون تھے، ان کو کیوں گرفتار نہیں کیا گیا؟ جو لوگ صحیح نماز پڑھنے والے ہیں انھیں نماز پڑھنے دیا جائے لیکن جو لوگ گڑبڑی کرنے آتے ہیں ان کے خلاف کاروائی کی جائے۔ یہ گڑبڑی کی وجہہ سے ساری دوکانیں بند ہو جارہی ہیں۔ اے ایس ای اور دوسرے غنڈے عناصر لوگوں کو جو گڑبڑی کرتے ہیں انہیں گرفتار کیا جائے۔ شہر حیدرآباد کی پرامن فضاء کو خراب کر رہے ہیں۔

---

There is no safety in the old city. There is no protection for the lives of innocent people. Even the police people are stabbed.

SRI ASADUDDIN OWAISI: Two students have been stabbed. Who is responsible for this? Let the Government come forward with a Statement.

మేడమ్ స్పీకర్ ః లెట్ మి సే. వినండి, మీరు మీ సీట్లలో కూర్చోండి. I have received three Adjournment Motions.

1. Adjournment Motion given notice of by Dr.Y.S.Rajasekhar Reddy and others regarding protest and staged dharnas by the cotton farmers as the Cotton Corporation of India has refused to buy the cotton on Friday, the 15th, March, 2002 in Karimnagar District leading to farmers suicides again in the State.

2. Adjournment Motion given notice of by Sri N.Indrasena Reddy and others regarding stabbing of innocents and pelting of stones on police by unsocial elements on 15-3-2002 and

3. Adjournment Motion given notice of by Sri Asaduddin Owaisi and others regarding stabbing of two students in Lal Darwaza area who were returning from the S.S.C. examination centre to their houses on 15-3-2002 have been disallowed.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి (పులివెందుల)ః ఇది ప్రత్తి రైతుల సమస్య అమ్మా.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ ః మేడమ్ స్పీకర్ గారూ, నిన్న జరిగిన సంఘటనలు మీరు చూసారు. నిన్న ఏ విధమైన సంఘటనలు జరిగాయి అనే దానికి సంబంధించి అన్ని పత్రికలూ రిపోర్ట్ చేసాయి. ఆ సంఘటనలవపై ఈ నాడు ఎడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చారు. దానిపైన నేను ఇమ్మీడియట్‌గా ఏమీ స్టేట్‌మెంట్ ప్రిపేర్ చేసుకోలేదు. కాని ఒక్క విషయం చెప్పదలచుకున్నాను. ఒక వైపున అవుట్‌సైడ్ లేనిపోని అపోహలూ, అనేక సమస్యలూ వున్నాయి. హైదరాబాదు నగరంలో కాని, ప్రత్యేకించి పాత బస్తీలో కాని ప్రజలెవరూ అల్లర్లను కోరుకోవడం లేదు. వారు ప్రశాంత మైన వాతావర ణం వుండాలనే కోరుకుంటున్నారు. నిన్న వాలంటరీ ఆర్గనైజేషన్స్ ఇన్‌క్లూడింగ్ మహిళలు ఏ విధంగా అల్లర్లు జరగకుండా పోలీసులతో సహకరించారో మనకు తెలుసు.

ఆ విధంగా హిందువులు కాని, ముస్లిమ్స్ కాని అన్నదమ్ములలాగ వుండాలనే భావనతో వున్నారు. ఇక్కడ మీరు అనవసరంగా ఏదో చెప్పి, ఒకరిపైన మరొకరు అనవసరమైన విషయాలను రెయిజ్ చేసి అపోహలు సృష్టించవద్దు. నిన్న రాత్రి అంతా మాకు నిద్ర లేదు. ఆ ఏరియాలో వుండే ఆఫీసర్స్ కూడా నిద్ర పోకుండా పనిచేసారు. ఇప్పుడు ఎగ్జామ్స్ అవుతున్నాయి. చిన్న పిల్లలు ఎగ్జామ్స్ వ్రాస్తున్నారు. ఆ విధంగా ప్రశాంతకరమైన వాతావరణాన్ని కలుగజేయడానికి అన్ని ప్రయత్నాలూ జరిగాయి. దానిపైన ఇక్కడే డిస్కషన్ పెట్టి హిందువులకు రక్షణ లేదని వీరు, ముస్లిమ్‌లకు రక్షణ లేదని వారు అంటున్నారు.

అందుకని అధ్యక్షా, బి.జె.పి., ఎం.ఐ.ఎం. వారిని కామ్‌గా వుండమనండి. వారు ఇక్కడ లేనిపోని సమస్యలు సృష్టిస్తున్నారు. ప్రతి ఒక్కరూ అన్నదమ్ములలాగ కలసి మెలసి ప్రశాంతంగా వుండాలని కోరుకుంటున్నారు. రాజకీయంగా ఎవరు చేసినా, అనవసరమైన ఇబ్బందులు ఏర్పడతాయి. ఆ విధంగా చేయడం చాలా పొరపాటు. Let them cooperate with the Government. ఆ విధంగా చేయమని చెప్పండి కాని ఇంకా ఇందులో అనవసరమైన సమస్యలను సృష్టించి వున్న వాతావరణాన్ని వేడెక్కించి, సమస్యలను పొడిగించడం భావ్యం కాదు. ఇది నా రిక్వెస్ట్. Let them cooperate with the Government. అన్ని విధాలుగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది, సభ్యులందరినీ సహకరించమని కోరుకుంటున్నాను.

(బి.జె.పి., ఎం.ఐ.ఎం. సభ్యులచే తీవ్ర అంతరాయం)

SRI ASADUDDIN OWAISI: What is he saying Madam Speaker? He is saying BJP and MIM and we are responsible. What are we to do?

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : మేడమ్, హోమ్ మినిస్టర్ గారు చెప్పిన మాటలను విత్‌డ్రా చేసుకోవాలి. వారు రక్షణ కల్పిస్తారనే ఉద్దేశ్యంతో మేమున్నాము. ప్రతి శుక్రవారం అక్కడ గొడవలు జయగుతున్నాయి. అందుచేత వారు చెప్పిన మాటలను వారు విత్‌డ్రా చేసుకోవాలి.

SRI PREMSINGH RATHORE: Give protection to Hindus.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, వారు మా గురించి మాట్లాడినటువంటివి విత్‌డ్రా చేసుకోవాలి. పాకిస్థాన్ నుంచి వచ్చిన వారిని వీసా అయిపోయిన త రువాత కూడా ఎందుకు అరెస్ట్ చేయలేదు? గొడవ జరుగుతుందని మేము చెబుతూనే వున్నాము కదా. అక్కడ వున్న వారికి రక్షణ కల్పించాలి కాని ఈ విధమైన స్టేట్‌మెంట్స్ ఇవ్వడం కాదు.

డా. కె.లక్ష్మణ్ (ముషీరాబాద్): అధ్యక్షా, రాత్రంతా మాకూ నిద్ర లేదు. రాత్రంగా మేము ఎంత ట్రై చేసినా ఎ.సి.పి. గారు దొరకరు, డి.సి.పి. గారు దొరకరు, అసలు ఎవరూ ఫోనే ఎత్తడం లేదు. మేము ఎవరికి చెప్పుకోవాలండీ మా బాధని.

SRI ASADUDDIN OWAISI: He is making allegations on us. You please give us mike, Madam Speaker.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : శుక్రవారం, శుక్రవారం అక్కడ గొడవలు జరుగుతాయని వారికి తెలియదా?

MADAM SPEKAER: Please listen. After Zero Hour, I will call all Floor Leaders to my Chamber. We will decide there.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : ఎవరినో అనాలని అందరినీ ఒకే విధంగా జమ కట్టి మాట్లాడడం హోం మినిస్టర్ గారికి సరియైన పద్ధతి కాదు.

MADAM SPEAKER: Please resume your seats. You please listen.

SRI ASADUDDIN OWAISI: Let the Home Minister withdraw those words.

ఉ.8.50

( అంతరాయం )

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః ఎవరిని అరెస్ట్ చేశారు, హిందు అమ్మాయిని రేప్ చేసి గడ్‌బడ్ చేశారు. ఎవరి మీద చర్య తీసుకున్నారు.

MADAM SPEAKER: You don't want to listen. Do as you like. What is this?

(INTERRUPTIONS)

MADAM SPEAKER: You can allow the Government. What about us? What about our rights? The Home Minister can say anything rubbish he wants to say? Why should he mention our party name?

MADAM SPEAKER: What is this?

SRI Y.RAMAKRISHNUDU: If the Hon'ble Speaker posts the issue raised by Dr.Y.S.Rajasekhar Reddy and others with regard to cotton farmers on Monday, the Government is ready to answer. I have no objection.

MADAM SPEAKER: You ask the Minister for Agriculture to make a statement on Monday.

SRI Y.RAMAKRISHNUDU: I will certainly inform him.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి(మడకసిర)ః స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పండి

SRI Y.RAMAKRISHNUDU: Why do you bother?

మేడం స్పీకర్ః నేను డైరెక్ట్ చేస్తున్నాను కదా. మీరు ఎందుకు....

శ్రీ వై. రామకృష్ణుడుః రఘువీరారెడ్డిగారికి వారి లీడర్‌ని ఫాలో అవ్వాలని చెబుతున్నాను. వారు ఓ.కె. అన్నారు. వీరు మళ్లీ ఇంకోటి అంటే ఎలా?

మేడం స్పీకర్ః మినిస్టర్ ఫర్ లెజిస్లేటివ్ అఫేర్స్...

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః దీని గురించి స్టేట్‌మెంట్ ఎప్పుడు ఇస్తారు.

మేడమ్ స్పీకర్ః జీరో అవర్ అయిన తరువాత , I will call all Floor Leaders to my Chamber. We will decide there.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః వారు మా గురించి అనుచితమయిన మాటలు మాట్లాడారు. దానిని విత్‌డ్రా చేసుకోమనండి..

( అంతరాయం )

SRI ASADUDDIN OWAISI: What is the Government doing? What is the police doing?

SRI Y.RAMAKRISHNUDU: Every day, this House is not prepared to lose the time of the Business. The agenda belongs to every Member. This House is not prepared to lose the time every day. Members should be cautious about that. ప్రతి రోజూ, ప్రతిసారి లేచి అరగంట బిజినెస్ లూజ్ చేసుకోవడం మంచిది కాదు. డిజ్ అలౌ చేశారు. కావాలంటే వారిని వేరే ఫార్మ్‌లో రమ్మనమనండి మినిస్టర్ వేరే విధంగా వస్తారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః వారు ఎన్నయినా మాట్లాడవచ్చా. మా గురించి అనుచితమయిన మాటలు మాట్లాడారు. దానిని విత్‌డ్రా చేసుకోమని చెప్పండి. వారు స్టేట్‌మెంట్ ఎప్పుడు ఇస్తారు.

MADAM SPEAKER: He did not say anything.

డా.యం.వి. మైసూరారెడ్డి(కమలాపురం)ః పాయింట్ ఆఫ్ ఆర్డర్. రూల్ 67 క్రింద అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. మీరు డిజ్ అలౌ చేశారు. తరువాత మంత్రిగారు ఏదయినా ఐవిల్ మేక్ ఎ స్టేట్‌మెంట్ అంటే అర్థం ఉంది. మంత్రిగారు లేచి అడ్జర్న్‌మెంట్ మోషన్ మీద సమాధానం చెప్పడం అనుచితమయిన వ్యాఖ్య చేయడం మంచిది కాదు. సమాధానం విరుద్ధంగా ఉంది. ఎక్స్‌పంజ్ చేసి మళ్లీ పిలవండి. ఇది రోజూ, రోజూ సాంప్రదాయం అయితే బాగుండదు.

MADAM SPEAKER: After Zero Hour, I will call all Floor Leaders to my Chambers.

SRI ASADUDDIN OWAISI: What is the Government doing? How long can they blame us? They don't know as to what happened on last Friday. Who is responsible for the yesterday's incident? Let them say. He is saying as to whatever he wants to say. If the Home Minister cannot control the situation, let him resign.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః అనుచిత వ్యాఖ్యలను విత్‌డ్రా చేసుకోమనండి.

MADAM SPEAKER: Please resume your seats.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, you control the Minister. He cannot say as to whatever he wants to say.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ః నేను ఎప్పుడూ కూడా వ్యక్తిగతంగా ఎవరినీ ఏమీ అనలేదు. ఒకే విషయం చెప్పాను. ఆల్‌వేస్ హౌజ్‌లో డిబేట్ వస్తే మేమంతా ముస్లిం ప్రతినిధులుగా యంఐయంవారు, మేమంతా హిందూ ప్రతినిధులుగా బిజేపివారు అదే విధంగా ఇద్దరూ మాట్లాడడం పద్ధతి కాదని చెబుతున్నాను. I stand by it. ఎవరూ కూడా కొట్లాడాలని, తగాదాలు పెట్టాలనీ అనుకోవడం లేదు. అనవసరమయిన విషయాలకు వెళ్లడం, విషయాలను కాంప్లికేట్ చేయడం, ఆ విధంగా మాట్లాడడం పద్ధతి కాదు. MIM represents certain section of the people. BJP also represents certain section of people. We represent both. కాంగ్రెస్‌వారందరూ, ఇక్కడున్న వారందరికి చెప్పేదేమంటే, ఆలోచన చేస్తే సమస్యలు పరిష్కారమవుతాయితప్ప ఇంకొకటి కాదు. ఆ విధంగా ఉండమని చెబుతున్నాను. నేనన్న ఆ మాటలకు నేను కట్టుబడి ఉన్నాను. ప్రతీదానికి మేము హిందువులకు ప్రతినిధులుగా హిందువులకు అన్యాయం జరిగినట్లుగా, ముస్లింలకు ప్రతినిధులుగా ముస్లింలకుఅన్యాయం జరుగుతున్నట్లుగా ఆ విధంగా మాట్లాడడం మంచిది కాదు. పొలిటికల్ పార్టీస్ ఒక బాధ్యతతో మనం అంతా కూడా అబౌ రిలీజియస్‌గా అబౌ ఇండివిడ్యుల్‌గా రైజ్ కావాలి. ఇటువంటి ఇష్యూస్ వచ్చినప్పుడు వాటిని ప్రక్కన పెట్టాలి. ప్రశాంత వాతావరణంలో ఆలోచన చేసి వదిలిపెట్టాలి. ఇంకా దానిని లేనిపోని ఇబ్బందులు కలగచేయడానికి ప్రయత్నం చేయవద్దు.

నాకు ఇండివిడ్యుల్‌గా ఎవరి మీద ఏమీ లేదు. ఇండివిడ్యుల్‌గా చెప్పవలసిన అవసరం లేదు. పొలిటికల్‌గా ఆ విధమయిన లైన్ తీసుకుంటున్నారు. అది రెండు పార్టీలకు మంచిది కాదని చెప్పాను. ఐ స్టాండ్ బై ఇట్.

( అంతరాయం )

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: ఈక్వలైజ్ చేసి మాట్లాడితే తప్పు. మేము సెక్యులరిజంఅని మాట్లాడే పద్ధతి మంచిది కాదు. వారిని విత్‌డ్రా చేసుకోమనండి. వారు ఎలిగేషన్ చేశారు. విత్‌డ్రా చేసుకోమనండి. మాకు మైక్ ఇవ్వండి. మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి. వారు చెప్పిన స్టేట్‌మెంట్‌ని విత్‌డ్రా చేసుకోమనండి. లేదంటే, మేము మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి. ఈక్వలైజ్ చేస్తే అవతలివారు నమ్ముతారని అనడం కాదు. కాబట్టి మంత్రిగారు విత్‌డ్రా చేసుకోవాలి. వారు అనుచితమయిన వ్యాఖ్యలు చేశారు. మాకు మైక్ ఇవ్వండి, మేము మాట్లాడతాము.

( అంతరాయం )

మా పార్టీలో ముస్లింలు మంత్రులుగా, ఎం.ఎల్.ఏలుగా, యం.పిలుగా ఉన్నారు. అలా వారుమాట్లాడడం తప్పు. వారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ని వాలంటరీగా విత్‌డ్రా చేసుకోమనండి. వారు ఏమి చేస్తున్నారో, వీరేమి చేస్తున్నారో అన్నీ మాట్లాడదాము.

శ్రీ ప్రేమ్‌సింగ్ రాథోడ్: హిందువుల గురించి, ముస్లింల గురించి మాట్లాడుతున్నారు...

( అంతరాయం )

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి: ఇంద్రసేనారెడ్డిగారు అడిగిన ట్లు ఇప్పటికి తెలుగుదేశంపార్టీ రియలైజ్ అయినట్లుంది. ఇప్పటికయినా ఢిల్లీలో వారి సపోర్ట్‌ని విత్‌డ్రా చేసుకోమనండి....

( అంతరాయం )

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: మేము హోమ్ మినిస్టర్‌గారిని రిక్వెస్ట్ చేస్తున్నాము.

( అంతరాయం )

( యంఐయం సభ్యులు శ్రీ ముంతాజ్‌అలీఖాన్, శ్రీ సయ్యద్ సజ్జాద్ పోడియం వద్ద కూర్చున్నారు )

ఉ.9.00

(అంతరాయం)

MADAM SPEAKER: Syed Sajjad, Mumtaz Ahmed Khan please go and resume your seats. I will not allow.

(Sri Syed Sajjad and Mumtaz Ahmed Khan went back and resumed their seats.)

SRI ASADUDDIN OWAISI: The Hon'ble Minister for Home has cast allegations on us. The Home Minister can say whatever he wants. He can say BJP and MIM. He can say Hindus and Muslims. What is the Government doing? They should know the facts. He made allegations against our Party. You please allow us to speak.

(అంతరాయం)

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి :- వారికి మైక్ ఇచ్చారు. మా గురించి వారు మాట్లాడారు. మీరు మాకు అవకాశం ఇవ్వకపోతే ఎట్లా ?

(అంతరాయం )

SRI ASADUDDIN OWAISI: I would like to refer to Page 920 of Kaul and Shakdher.

(INTERRUPTIONS)

MADAM SPEAKER: What is this?

SRI ASADUDDIN OWAISI: The Home Minister has told Hindus and Muslims. Please allow us to go on record. Madam Speaker, he has made allegations against our party and you are not allowing us to speak. More than 10,000 students are writing exams in Old city and they are afraid of writing examinations.

SRI D.NAGENDER (Asifnagar): At least by now, Indrasena Reddy has realised.

(INTERRUPTIONS)

SRI ASADUDDIN OWAISI: I am on a Point of Order.

MADAM SPEAKER: Under which Rule?

SRI ASADUDDIN OWAISI: I would like to quote page 920 of Kaul and Shakdher. When allegations are made against a particular party, the Leader or the Chief of that party or group (we are a group according to your Ruling) in the House is permitted to make a statement relating thereto. Here, the Home Minister has made certain allegations against us. He is telling Hindus and Muslims. We would like to know as to who is responsible for the whole incident. 10,000 students are going to write the examinations. We would like to know about the security arrangements being provided by the Government. The Chair should come to our rescue.

SRI Y. RAMAKRISHNUDU: I too have been following the proceedings very sincerely and carefully. I think what the Hon'ble Member has said is not applicable here. Because అధ్యక్షా, హోం మంత్రి గారు అలిగేషన్స్ ఎవరిపైనా చేయలేదు. మీరు ఇక్కడ ప్రశాంతముగా కూర్చొంటే, మనం ప్రశాంతముగా ప్రొసీడింగ్స్‌ని నిర్వహించుకోవచ్చుని చెప్పారు. అలిగేషన్స్ అంటే, ఏదైనా ఇబ్బందికరమైన మాట మాట్లాడితే తప్పు. మీరిద్దరు (బి.జె.పి. మరియు ఎమ్.ఐ.ఎమ్.) నెమ్మదిగా, ప్రశాంతముగా ఉంటే ప్రొసీడింగ్స్ ప్రశాంతముగా ఔతాయని అన్నారు. బయట ప్రశాంతముగా ఉందని అంటే it cannot be construed as an allegation.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, కౌల్ అండ్ షక్దర్ పుస్తకంలోని పేజ్ నెం.920 లో ఉంది. You are representing so and so party. You are representing so and so person and so and so religion అనే విషయం వారు మాట్లాడుతున్నారు. అన్ని మతాలకు సంబంధించిన వారు మా పార్టీలో ఉన్నారు. మేము అన్ని మతాలను రిప్రజంటే చేస్తున్నాము. అందరికి రక్షణ కల్పించాలని కోరుతున్న వారిలో మేము మొదటి వారం. హోం మంత్రి గారు మాకు సర్టిఫికెట్ ఇవ్వాల్సిన అవసరం లేదు. హోం మంత్రిగారు ఎప్పుడు మాట్లాడినా, అవతలవైపు వారు ఏమి మాట్లాడినా ఈక్వలైజ్ చేసి మాట్లాడితే తప్పు. బయట ప్రజలేమనుకొంటారు. ఈ పద్ధతి మంచిది కాదు. వారు ఆ మాటాలను విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, ఒక particular section of the peopleని రిప్రజంట్ చేసినట్లు మీరిక్కడ మాట్లాడుతున్నారు అది మంచిది కాదు. ముస్లీమ్ లకు అన్యాయం జరిగినట్లు వారు మాట్లాడుతున్నారు. హిందువులకు అన్యాయం జరిగినట్లు వీరు మాట్లాడుతున్నారు, ఆ విధంగా ప్రవర్తిస్తున్నారు. ఆ విధంగా inside and outside వారి ప్రవర్తన ఉంది. అది మంచిది కాదని చెప్పాను.

(అంతరాయం )

جناب اسد الدین اویسی - ہم مُسلِم کو سپورٹ کرتے ' بی- جے -پی - ہندوں کو سپورٹ کرتی '
تو آپ بیچ والوں کو سپورٹ کرتے کیا؟

-—

(అంతరాయం )

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :-నేను చెప్పింది, రాజకీయ పార్టీలు అబౌవ్ రిలీజియన్ రైజ్ కావాలి. పొలిటికల్ పార్టీలు అందర్ని రిప్రజంట్ చేయాలి. అందర్ని రిప్రజంట్ చేస్తున్నట్లు ఉద్ధేశ్యం ఇవ్వాలి. ఈ విషయాన్ని నేను క్రొత్తగా అనడం లేదు. ఈ సభలో ఎప్పుడైనా మత కలహాలకు సంబంధించిన అంశాలు ప్రస్తావనకు వచ్చినప్పుడు మీరు ఒక సెక్షన్ ఆఫ్ పీపుల్ గురించి, వారు ఒక సెక్షన్ ఆఫ్ పీపుల్ గురించి మాట్లాడుతున్నారు. పేద వారు సఫరౌతున్నారు. పేద వార్కి ఎటువంటి మతాలు లేవు. సఫరౌతున్న వ్యక్తుల గురించి మాట్లాడితే నేను ఒప్పుకొంటాను. మీరు ఏ విధమైన ఇంప్రెషన్ ఇస్తున్నారో అది మంచిది కాదు. మంచి పద్ధతి కాదు. ఆ విధంగా మీరు ఉండకండి. ప్రశాంత వాతావరణాన్ని కల్గచేయడానికి మీరు సహకరించాలని కోరుతున్నాను. లేనిపోని అపోహలు కల్గించడానికి వీలు కల్గేటటువంటి వాతావరణం మనం చేయవద్దు. ఈ రోజు ఇటువంటి డిబేట్ చేస్తే మీకేమి వస్తుంది. ఈ రోజు what are they expecting? ఈ రోజు పూర్తిస్థాయిలో పోలీసు అరేంజ్‌మెంట్స్ చేశాము. సీనియర్ పోలీసు అధికార్లు రేయింబవళ్లు తిరుగుతున్నారు. అక్కడ ఎటువంటి సంఘటనలు జరగకుండా చూస్తున్నారు. ప్రతిసారీ మీరు గమనిస్తున్నారు. పోలీసులపై రాళ్లు వేసి కొట్టడం జరుగుతోంది. అయినా, ఓపికతో ఉండి ప్రజలందరి సహకారంతో ఏ విధమైన వాతావరణం కల్పించాలో అది కల్పిస్తున్నాము. ఇక్కడ డిబేట్ పెట్టి, డిస్కషన్ పెట్టుకొని what are they expecting? I do not know. ఇంకా రాంగ్ ఇంప్రెషన్ ఇస్తున్నారు. అది ఇవ్వవద్దని కోరుతున్నాను.

MADAM SPEAKER : I will call all Floor Leaders to my Chamber and we will decide. మీ అభిప్రాయం మీరు చెప్పారు కదా.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- మీరు, మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలి. మీరిద్దరు ఇక్కడ ప్రశాంతముగా కూర్చొంటే, బయట ప్రశాంతముగా ఉంటుందని తెలియజేస్తున్నారు. It has gone on records. Let him withdraw those words. ఆ వర్డ్స్‌ని వారు విత్‌డ్రా చేసుకోవాలి. మేము హిందువులకు రిప్రజంట్ చేస్తున్నామట, వారు ఏవిధంగా మాట్లడుతున్నారో చూడండి. మేము అందరి గురించి పదే పదే మాట్లాడుతున్నాము. ఓల్డ్ సిటిలో ప్రతి శుక్రవారము గొడవలు జరుగుతున్నాయని చెప్పాము. వారిని అరెస్ట్ చేయాలని చెప్పాము. Home Minister should not be allowed to say such things. నన్ను మాట్లాడనివ్వండి.

(అంతరాయం )

SRI PREMSINGH RATHORE: That is the allegation he has made against us. Don't we have any right to speak about Hindus? Hindus are also citizens of this country.
ఉ. 9.10

(అంతరాయం )

శ్రీ వై.రామకృష్ణుడు :- అధ్యక్షా, I am appealing to the honourable memers to resume their seats. ఈ విధంగా స్టాల్ చేయడం మంచి పద్ధతి కాదు. అందుచేత బిజినెస్ స్టాల్ చేయడానికి ఎవరు బాధ్యులు అయితే వారి మీద చర్యలు తీసుకొనడానికి గవర్నమెంట్ సిద్ధంగా ఉంది. అందులో అనుమానం లేదు. ప్రతి రోజూ 40 నిమిషాలు, ఒక గంట సేపు హౌస్ టైమును పోగొట్టుకోవడానికి మేము సిద్ధంగా లేము. ఈ విధంగా స్టాల్ చేయడం మంచిది కాదు. మీరు కూర్చుని వేరే ఫార్మ్ లో వచ్చి డిస్కస్ చేస్తామంటే మాకు అభ్యంతరం లేదు. కానీ 24 గంటలూ హౌస్‌ను స్టాల్ చేయడానికి ప్రయత్నం చేయవద్దు. హౌస్‌ను ఎవరు స్టాల్ చేసినప్పటికీ Government is not prepared to lose the time.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :- అధ్యక్షా, అడ్జర్న్‌మెంట్ మోషన్ యిచ్చాము. దాని మీద వారు స్టేట్‌మెంట్ ఇచ్చినట్లయితే సరిపోతుంది. ఈ రోజు ఈ ఇష్యూ మీద మాట్లాడమని ఎవరు చెప్పారు? ఇష్యూను క్రియేట్ చేసింది, సభలో సమయాన్ని వృధా చేసింది ఎవరు?

(అంతరాయం )

డా వై. ఎస్. రాజశేఖర రెడ్డి :- అమ్మా మేడమ్ స్పీకర్ గారూ, I request the Hon'ble Minister for Home, because some of the honourable members సెంటిమెంటల్‌గా హర్ట్ అయినట్లుగా ఉన్నారు. కనుక మంత్రి గారు ఏ మేరకు వారు హర్ట్ అయ్యారోగానీ , తమరు మాట్లాడిన ఇన్‌టెన్షన్ అది కాదు. వారిని హర్ట్ చేసేటువంటి ఆలోచన తమకు లేదనీ మంత్రి గారితో చెప్పిస్తే బాగుంటుందని నా సూచన.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ :- మేడమ్ స్పీకర్, మీరు కావాలంటే నేను మాట్లాడిన రికార్డులను చూడండి. నేను ఎవరినీ హర్ట్ చేయాలనే ఇంటెన్షన్‌తో మాట్లాలేదు. ఇప్పటికీ హర్ట్ చేయాలన్న ఆలోచన నాకు లేదు. నేను అన్నదేమంటే మీరు అనవసరమైన ఒక ఇంప్రెషన్ ఇస్తున్నారు. అలా ఇవ్వకూడదు అని ఎడ్వైజ్ చేశాను. ఆ విధంగా అపీల్ చేశాను. దానిని కూడా పొరపాటు అంటే ఎలా?

جناب اسدالدین اویسی - آپ کیا بیچ والے ہیں ، تالیاں مارنے والے ہیں یا ہائی کورٹ کے رہنے والے ہیں -

నా రిక్వెస్ట్ ఒకటే. ఎవరినీ కూడా హర్ట్ చేయాలనీ, ఎవరి మనసునూ బాధపెట్టాలన్న ఉద్దేశ్యం నాకు లేదు. మీరు కావాలంటే ఫ్లోర్ లీడర్స్‌ను పిలవండి. I will explain. నేను ఎక్స్‌ప్లైన్ చేసి అక్కడ ఏమి జరుగుతున్నదో చెబుతాను. నేను ఎక్స్‌ప్లైన్ చేసిన తరువాత కూడా మీరు ఏదో రకంగా డిబేట్ ఎలవ్ చేయదలచుకుంటే అది మీ ఇష్టానికే వదలి పెడతాను. But let them understand the gravity of the problem. ఫ్లోర్ లీడర్స్‌ను ఒకసారి మీ వద్దకు పిలవండి. నేను వారికి ఎక్స్‌ప్లైన్ చేస్తాను. వాళ్లు కన్విన్స్ కాకపోతే అప్పుడు మీరు ఎలవ్ చేయండి. దానికి నేను సిద్ధంగా ఇఉన్నాను. అందుకు నాకు ఎటువంటి అభ్యంతరం లేదు. ఇక్కడ లేనిపోని అపోహాలు లేవనెత్తడానికి ప్రయత్నం చేయడం మంచి పద్ధతి కాదు. ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పడంలో మీరు కంట్రిబ్యూట్ చేయండి. అదీ నా రిక్వెస్ట్ . దయచేసి అమాయకులైన వారిని అనవసరమైన ఇబ్బందులు పెట్ట వద్దని మీ ఇద్దరిని నేను కోరుతున్నాను. కైండ్లీ కోపరేట్ విత్ ది గవర్నమెంట్ .

(అంతరాయం )

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి ః- అధ్యక్షా, హైదరాబాద్ రాజధానీ నగరంలో పాత బస్తీలో ....

మేడమ్ స్పీకర్ ః- సబ్జెక్ట్ లోకి వెళుతున్నారా? మళ్లీ మీరు మొదలు పెట్టారా?

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి ః- నేను మాట్లాడకుండానే , నన్ను మాట్లాడనీయకుండా మీరు ఇలా చేస్తే ఎలాగండీ?

MADAM SPEAKER: No, I will not allow.

(అంతరాయం )

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి ః- మేము మాట్లాడతామంటే మమ్మల్ని మాట్లాడనీయడం లేదు. అక్కడ వారికి నాలుగు సార్లు అవకాశం ఇచ్చారు. మాకు ఇవ్వడం లేదు. వారిని ఎడ్మిట్ చేశారు. ఎన్‌డిఏ ప్రభుత్వాన్ని విత్‌డ్రా చేసుకోమని...

(అంతరాయం )

వారు మాట్లాడడానికి అవకాశం ఇస్తారు. మాకు ఇవ్వరు. ప్రశాంత వాతావరణాన్ని కోరుకుంటూ ఆ విధంగా మాట్లాడడానికి మాకు అవకాశం ఇవ్వక పోతే ఎలా? ఈ రోజు ఇక్కడ డిస్టర్బ్ చేసింది, డైవర్ట్ చేసింది, అనుచితమైన వ్యాఖ్యలు చేసింది ఎవరు?

ఈ రోజు హౌస్‌లో వారు మాట్లాడిన దానిని విత్ డ్రా చేసుకోమని చెప్పండి . లేదా మాకు మైక్ ఇవ్వండి మేము మాట్లాడతాము. అటువైపు మాట్లాడడానికి వారికి నాలుగు సార్లు మైకు ఇచ్చారు. ఇక్కడ రెండు సార్లు ఇచ్చారు. వారు మాట్లాడినప్పుడు ఏమి చెప్పారో ఆ మాటలను విత్‌డ్రా చేసుకోమంటున్నాము.

MADAM SPEAKER: No, I will not allow. మీరందరి సహకరించండి. క్వశ్చనవర్ టైము అయిపోయింది. డిమాండ్స్ ఉన్నాయి. డిస్కషన్ ఉంది డిమాండ్స్ మీద డిస్కషన్ వుంది. దానికోసం మనం రూల్ 74, రూల్ 304 లను కూడా వదలి పెట్టుకున్నాము. ఈ విధంగా ఎవరూ కోపరేట్ చేయకపోతే సభ ఎలా నడుస్తుంది?

SRI ASADUDDIN OWAISI: Chair is allowing the Minister to make allegations. What about our rights, Madam? I am proud to be a muslim. What about yesterday's incidents? you speak about yeserday's incidents.

MADAM SPEAKER: I will call all the Floor Leaders to my chamber after Zero Hour. Now I will not allow anybody.
ఉ.9.20

(అంతరాయం)

శ్రీ వై.రామకృష్ణుడు: అధ్యక్షా, ఇప్పటికే 40 నిముషాలు అయినది ఒన్ అవర్లో మనం క్వొశ్చన్ అవర్ పూర్తి చేయాలి. హోం మంత్రిగారు ఏమి తప్పు చెప్పలేదు. ఇక్కడ మనం ప్రశాంతంగా ప్రొసీడింగ్సు నడుపుకుంటే బయట ప్రశాంతంగా వుంటుందనే అర్థం వచ్చేటట్లు చెప్పారు తప్పితే ఏమి ఎలిగేషన్ పెట్టలేదు. దాని గురించి మనం ఇక్కడ రాద్ధాంతం చేసుకోవలసిన అవసరం లేదు. అందుచేత ఇప్పుడు ప్రొసీడింగ్సు నడుపుకుందాము, మీరు క్వొశ్చన్ అవర్ పూర్తి చేయండి. హౌస్‌ను ఇలా స్టాల్ చేస్తే ప్రొసీడింగ్సు నడుపుకోడానికి చర్యలు తీసుకోవలసిన అవసరం వస్తుంది .

(అంతరాయం)

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, హోం మంత్రిగారు ఏమి మాట్లాడినారో రికార్డ్సు తీసి చూడండి.

మేడమ్ స్పీకర్: కూర్చోండి.

(అంతరాయం)

7 నిముషాలు వుంది, కనీసం రెగ్యులర్ ఎజండాలోకి వెళదాము, ఇంపార్టెంటు క్వొశ్చన్సు ఉన్నాయి.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

మేడమ్ స్పీకర్: క్వొశ్చన్ నెం . 167 (4261) పోస్టుపోన్డు ఎట్ ద రిక్వెస్టు ఆఫ్ ద మెంబరు.

(అంతరాయం)

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, హోం మంత్రిగారిని విత్‌డ్రా చేసుకోమనండి, రెండవ పైపు మాట్లాడే అవకాశం ఇచ్చారు.

(అంతరాయం)

ఇది సరైనటువంటిది కాదు,  మాకు న్యాయం జరగాలి, మెంబర్సుకు న్యాయం జరగాలి, మాకు మైక్ ఇవ్వాలి,  మీరు మాకు మాట్లాడే పర్మిషన్ ఇవ్వాలి.  హోం మినిష్టరుగారి స్టేటుమెంటు సరైనది కాదు.

మేడమ్ స్పీకర్: ఐ విల్ నాట్ ఎలౌ ఎనీబడీ

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, వాళ్లను ఇష్టం వచ్చినట్లు మాట్లాడినిస్తున్నారు, ఎడ్జెర్నమెంటు మోషన్ మీద మంత్రిగారు స్టేటుమెంటు ఇచ్చారు. కాంగ్రెస్ వారు సెంట్రల్ గవర్నమెంటు సపోర్టు విత్‌డ్రా చేసుకోమని అంటుంటే వారికి మైక్ ఇచ్చారు. దాని మీద మేము మాట్లాడానికి మైక్ ఇవ్వండి.

మేడమ్ స్పీకర్: (అధికార పక్ష సభ్యుల వైపు చూస్తు) మీరు కూర్చోండి, విప్పు ఎందుకండి అట్లా అరుస్తారు.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, మీరు రికార్డ్సు చూడండి. చాలా అనుచిత వ్యాఖ్యలు చేశారు. మాకు మైక్ ఇవ్వండి, లేకపోతే హోం మంత్రిగారిని విత్‌డ్రా చేసుకోమనండి. లేకపోతే మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

MADAM SPEAKER: I want to call all the Floor Leaders to my chamber after the Zero Hour. Now Question No.4137.

(అంతరాయం)

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, మేము ప్రొటెస్టు చేస్తాము.

మేడమ్ స్పీకర్: ఇంకా మనం ఎజండాలోకే పోలేదు, మీరు ప్రొటెస్టు ఎట్లా చేస్తారండి?

## ఆవాస విద్యా సంస్థల సపసైటీలకు ఏకీకృత డైరెక్టరేటు

ప్రశ్న నెం .168(4137)

సర్వశ్రీ ఎన్.నరసింహయ్య, సున్నం రాజయ్య(భద్రాచలం) – గౌరవనీయులైన సాంఘిక శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. ఆంధ్రప్రదేశ్ నైవాసిక విద్యాసంస్థల సొసైటీ, ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ నైవాసిక విద్యాసంస్థల సొసైటీ, ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ నైవాసిక విద్యాసంస్థల సొసైటీలకు ఏకీకృత డైరెక్టరేటును కలిగివుండాలని ఏదేని విజ్ఞాపన ప్రభుత్వానికి అందిందా?
ఆ. ఈ విషయంలో ప్రభుత్వం ఏదేని నిర్ణయాన్ని తీసుకుందా?
ఇ. అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి?

**సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు ( శ్రీ జె.ఆర్.పుష్పరాజు)**

అ.  అవునండి. ఆంధ్రప్రదేశ్ నైవాసిక విద్యాసంస్థల సొసైటీ, ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ నైవాసిక విద్యాసంస్థల సొసైటీ ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ నైవాసిక విద్యాసంస్థల సొసైటీలకు ఉమ్మడిగా ఒక నైవాసిక విద్యాసంస్థల సొసైటీ డైరెక్టరేటును నెలకొల్పవలసిందిగా కోరుతూ 2222002 తేదీన నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ ఎన్.నరసింహయ్యగారి నుండి విజ్ఞాపన అందింది.
ఆ. విజ్ఞాపన ప్రభుత్వ పరిశీలనలో వుంది.
ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

మేడమ్ స్పీకర్: నరసింహయ్య

(అంతరాయం)

నరసింహయ్యగారు మీరు క్లారిఫికేషన్ అడగరా అండీ,

శ్రీ నోముల నర్సింహయ్య: మేడమ్, హౌస్ ఇన్ నాట్ ఆర్డరు,

(అంతరాయం)

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, మీరు మాకు మైక్ ఇవ్వండి, మా పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడారు, మాకు వ్యతిరేకంగా మాట్లాడారు. మాకు చెప్పుకొనే అవకాశం ఇవ్వండి, లేకపోతే వాళ్లను విత్‌డ్రా చేసుకోమని చెప్పండి. ఇటువైపు కూడా సెంట్రల్ గవర్నమెంటు ఇస్యూ మీద మాట్లాడినారు.

( అంతరాయం)

SRI Y.RAMAKRISHNUDU: Madam, I appeal to Indrasena Reddy Garu and others to please resume their seats.
ఉ.9.30

Madam, I appeal to Indrasena Reddygaru to kindly allow the proceedings to go on. మన ప్రొసీడింగ్స్ ఇప్పటికే వన్ అవర్ లేట్ అయ్యాయి. స్పీకర్‌గారు తమ ఛాంబర్‌లోకి పిలిపిస్తామన్నారు. ఛాంబర్‌లోకి వచ్చిన తరువాత ఫ్లోర్‌లీడర్స్ అందరం డిస్కస్ చేద్దాము. Let the proceedings run smoothly.

మేడమ్ స్పీకర్: ఇప్పటికే ఒన్ అవర్ అయిపోయింది. This is already 9.30. I will not allow anybody. I will call all the floor leaders to my chamber. We will decide there.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: రికార్డ్స్ చూసిన తరువాత విత్‌డ్రా చేస్తారా చెప్పండి.

MADAM SPEAKER: I will see the records. రికార్డ్స్ చూస్తాను.

శ్రీ నోముల నర్సింహయ్య: మంత్రిగారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నైవాసిక విద్యాసంస్థల సొసైటి మరిరెండు సొసైటీలు వేర్వేరుగా ఉండటంవలన విధాన నిర్ణయాలు చేయడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. విద్యా బోధన విషయంలో తగినవిధంగా వారిలో పోటీతత్వం పెరగటంలేదనే భావం ఉన్నది. మూడు రకాల నైవాసిక సొసైటీలవలన వేర్వేరు ఇబ్బందులు ఎదురౌతున్నాయి. వీటన్నింటికీ కలిపి ఒకే డైరెక్టరేట్ ఏర్పాటుచేయటంవల్ల వీటిని సమన్వయంచేసి తగినవిధంగా ప్రోత్సహించటానికి అవకాశం ఉంటుంది. ఈవిధంగా ఒకే డైరెక్టరేట్‌ను ఏర్పాటుచేయటంవల్ల విద్యార్థులకు కొంత మెరుగైన విద్యాబోధన జరుగుతుంది. ఒకే డైరెక్టరేట్ లేనందున మానిటర్ చేయటంలో ఇబ్బందులు ఎదురౌతున్నాయి. ఎస్.సి., ఎస్.టి., ఇతర విద్యార్థుల రెసిడెన్షియల్ స్కూల్స్‌లో 90% పైచిలుకు దుర్వినియోగం జరుగుతున్నది. ఈ విషయమై గత శాసనసభలో చర్చ కూడా జరిగింది. ఒకే డైరెక్టరేట్ ఏర్పాటుచేయటంవల్ల ఆవిధమైన దుర్వినియోగం జరగదు.

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్: అధ్యక్షా, సొసైటీలోని అణగారిన వర్గాల, దళిత వర్గాల పిల్లలకు ఉన్నత ప్రమాణాలతో విద్యను అందించాలనే సదుద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ సొసైటీలను నిర్వహించటం జరుగుతోంది. దాంట్లో భాగంగా 230 ఇన్‌స్టిట్యూషన్స్‌ను సాంఘిక సంక్షేమశాఖ నిర్వహిస్తున్నది. ట్రైబల్ వెల్ఫేర్ క్రింద 52 ఇన్‌స్టిట్యూషన్స్, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి 93 ఇన్‌స్టిట్యూషన్స్ నిర్వహించటం జరుగుతోంది. పర్‌క్యాపిటా ఇన్‌వెస్ట్‌మెంట్ ప్రకారం చూస్తే సాంఘిక సంక్షేమశాఖలో ఒక్కొక్క విద్యార్థికి రూ.15,000, ట్రైబల్ వెల్ఫేర్‌లో ఒక్కొక్క విద్యార్థికి రూ.14,000, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ నిర్వహించేటువంటి ఎ.పి.ఆర్.ఇ.ఎస్. సొసైటీలో ఒక్కొక్క విద్యార్థికి రూ.11,000 ఖర్చుచేయటం జరుగుతోంది. అన్ని జాగ్రత్తలు తీసుకోవటంవల్ల ఈనాడు ఉన్నతమైన ప్రమాణాలు ఇవ్వటమే కాకుండా ఉత్తీర్ణతా స్థాయిని కూడా గణనీయంగా పెంచటం జరిగింది. వీటి ఐడెంటిటీ కోల్పోకుండా ఇంకా ఎక్కువగా కాన్‌సన్‌ట్రేట్ చేసి ఇంకా మెరుగైన చర్యలు తీసుకోవటానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. వీటిని ప్రస్తుతం మూడు డిపార్ట్‌మెంట్‌ల ద్వారా నిర్వహించటం జరుగుతోంది. గౌరవసభ్యులు రిప్రజెంట్ చేసిన అంశాన్ని ఎగ్జామిన్ చేస్తున్నామని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఎస్.సి. మరియు ఎస్.టి.లకు డబ్బు చాలా విడుదలచేస్తామని చెబుతున్నారు. 2000-01 సంవత్సరానికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారు 3,099 కోట్లు విడుదలచేయగా అందులో రూ.817 కోట్లు మాత్రమే ఖర్చుచేశారు, రూ.2,282 కోట్లు అసలు విడుదలే చేయలేదు. ఒకవైపు ఈవిధంగా చేస్తూ మరొకవైపు సమగ్రంగా కాన్‌సన్‌ట్రేట్ చేస్తున్నామనటం ఎంతవరకు కరెక్ట్? గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇచ్చిన డబ్బే పూర్తిగా విడుదలచేయకుండా కాన్‌సన్‌ట్రేట్ చేస్తున్నామని చెప్పటం ఎంతవరకు కరెక్ట్? తగినవిధంగా కాన్‌సన్‌ట్రేట్ చేసి విద్యావిధానాలలో వారికి ఉపయోగపడేవిధంగా మార్పుచేయాల్సిన అవసరం ఉన్నది.

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్: ఈనాడు ఆ ఫిగర్స్ కూడా నావద్ద ఉన్నాయి. వేరే క్వశ్చన్ వేసినట్లయితే పూర్తి వివరాలు చెబుతాను.

## పులులపై సర్వే

ప్రశ్న నెం.169 (4494)

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి (బాల్కొండ)- గౌరవనీయులైన అడవులు, పర్యావరణ, శాస్త్ర సాంకేతికశాఖా మంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. పులులపై సర్వేను నిర్వహించిన విషయం వాస్తవమేనా?
ఆ. అయితే అడవులలో ఎన్ని పులులను గుర్తించారు? వాటిని రక్షించటానికి తీసుకున్న చర్యలు ఏమిటి?

**అడవులు, పర్యావరణ శాఖామంత్రి (శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు):**

అ. అవునండీ.
ఆ. రాష్ట్రంలో 199 పులులను గుర్తించడమయినది. పులుల వేటను నిరోధించటానికి అటవీ ప్రాంతాలలో గట్టి సంరక్షణ చర్యలు తీసుకోవడమయినది. అడవులపై నిఘాను పెంచడానికి ఎకో-డెవలవప్‌మెంటు కమిటీల, వన సంరక్షణ సమితుల ద్వారా అడవుల సంరక్షణలో ప్రజలకు భాగస్వామ్యాన్ని కల్పించడమయినది. అంతరించిపోతున్న జాతులను సంరక్షించి వాటి సంఖ్యను పెంచడానికి నివాసాభివృద్ధి పనులను చేపట్టడమయినది. పులుల ప్రాముఖ్యత, జీవావరణ సమతుల్యంలోవాటి పాత్ర, వాటిని సంరక్షించాల్సిన అవసరం గురించి వివిధ ప్రచార సాధనాల, పార్యావరణ అవగాహన కేంద్రాల ద్వారా ప్రజలను చైతన్యపరచడమయినది.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి: మేడమ్ స్పీకర్, మంత్రిగారు పులుల సంఖ్య విషయంలో చెప్పినప్పుడు he said that population of the tigers in the jungles are 199 tigers and he also mentioned about the various measures which they have taken to protect the tigers. In spite of all these measures being taken, our statistics reveal that the population of tigers in Andhra Pradesh is coming down. One of our statistics also reveal that two, three reasons are responsible for this prevailing situation. One is poaching, second is for meat and the third is for religious activities. Does the state government aware of these facts? To curb these activities what are the steps taken by the government?

అటవీ ప్రాంతాల్లో డొమెస్టిక్ క్యాటిల్ అయినటువంటి పశువులను పులులు చంపుతున్నాయి. లోకల్‌గా ఉండే షెఫ్పర్డ్స్ మీట్‌ను పాయిజన్ చేసి వాటిని చంపుతున్నారు. పులుల ఎటాక్‌లో చనిపోతున్న క్యాటిల్‌కు మీరేదైనా కాంపెన్‌సేషన్ ఇస్తున్నారా? పులుల సంఖ్య పెంచటానికి రాష్ట్రప్రభుత్వం వివిధ అంతర్జాతీయ సంస్థలతో, వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్‌తో, మిగిలిన ఎన్.జి.ఓ.లతో సంప్రదింపులు జరిపే ప్రత్యేకమైన కార్యక్రమం ఏదైనా తీసుకున్నారా? తీసుకున్నట్లయితే ఎప్పటిలోగా చేపట్టగలుగుతారు? ఈరోజు పులుల రక్షణగురించి మాట్లాడుతున్నారు, పులుల సంఖ్య పెంచామని చెబుతున్నారు. గతంలో హైదరాబాదులో, నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో సాక్షీ అనే పులి చనిపోయింది. పులి తోలు, గోళ్లు రికవర్ అయ్యాయా? దాని విషయంలో సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ పెట్టామన్నారు. ఎ.వి.ఎస్. రెడ్డి అనే ఒక సీనియర్ ఐ.ఎ.ఎస్. అధికారితో ఎంక్వయిరీ చేపట్టారు. దానిపై ఏ చర్యలుతీసుకున్నారు? దానిగురించి కూడా చెప్పాలి.
**ఉ.9.40**

శ్రీ సిహెచ్.అయ్యన్నపాత్రుడుః అధ్యక్షా, ఈ టైగర్లకు సంబంధించిన సెన్సస్‌ను ప్రతి సంవత్సరం ఏప్రిల్/మే నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుంది. అదేవిధంగా గవర్నమెంటాఫ్ ఇండియా వారు ఈ టైగర్ సెన్సస్‌ను ప్రతి నాలుగు సంవత్సరాలకొకసారి నిర్వహించడం జరుగుతుంది. గవర్నమెంటాఫ్ ఇండియా వారి టైగర్ సెన్సస్ ప్రకారం 1974లో మన రాష్ట్రంలో పులుల సంఖ్య కేవలం 35 మాత్రమే ఉండగా 1999లో 183, 2000 సంవత్సరంలో 197, 2001 సంవత్సరంలో 199 ఉందని ఈ విధంగా

పులుల సంఖ్య పెరుగుతూవస్తున్నదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదేవిధంగా వన సంరక్షణ సమితుల ద్వారా వన్యప్రాణి సంరక్షణ చర్యలు కూడా తీసుకోవడం జరుగుతున్నది. ఎక్కడైనా పులుల దాడిలో అడవి బయట ఏ ఇతర జంతువైనా చనిపోతే లోకల్ గ్రా మ పంచాయతి వారు ఆ జంతువుకు ఎంత నష్టపరిహారాన్ని నిర్ణయిస్తే దానిని చెల్లించడం కోసం బడ్జెట్‌లో ప్రొవిజన్ కల్పించడం జరుగుతున్నది. దీని కొరకు గత సంవత్సరంలో రు.8.00 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. గౌరవ సభ్యులు సాకీ హత్య గురించి అడిగారు. దాని గురించి సీనియర్ ఐ.ఎ.ఎస్.అధికారి ఎ.వి.ఎస్.రెడ్డి గారి ఎంక్వయిరీ రిపోర్టును సి.బి.సి.ఐ.డి. ఇన్వెస్టిగేషన్ అనంతరం వారి నివేదిక ప్రకారం తగు చర్య తీసుకోబడుతుంది.

శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డిః అధ్యక్షా, పులుల సంరక్షణ కొరకు రాష్ట్రప్రభుత్వం వరల్డ్ వైల్డ్ లైఫ్ ఆర్గనైజేషన్లతో కాని, ఇతర ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్లు లేదా ఎన్జీఓలతో గాని ఒప్పందాలు కుదుర్చుకున్నారా? ఆవిధంగా కుదుర్చుకొని వుంటే వాటి విలువ ఎంత? అందులో గవర్నమెంటాఫ్ ఇండియా ఎంత భరిస్తుంది? రాష్ట్రప్రభుత్వం ఎంత భరిస్తుంది? ఇందులో లాంగ్ టర్మ్ కాని లేదా షార్ట్ టర్మ్, మీడియమ్ టర్మ్ ఒప్పందాలేమైనా ఉన్నాయా? ఉంటే ఆ డీటెయిల్స్ ఏమిటో చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను. సాకీ హత్య గురించి సి.బి.సి.ఐ.డి. ఇన్వెస్టిగేషన్ ఎంతవరకు పూర్తయింది? వారికి రిపోర్ట్ ఇవ్వడానికి ఎంత టైమ్ ఇచ్చారు?

శ్రీ సిహెచ్.అయ్యన్నపాత్రుడుః అధ్యక్షా, సాకీ హత్య గురించి సి.బి.సి.ఐ.డి. ఇన్వెస్టిగేషన్ రిపోర్ట్ వచ్చిన తరువాత కాని ఏమీ చెప్పజాలము. ఆ నివేదిక వచ్చిన తరువాత తదుపరి చర్య తీసుకోవడం జరుగుతుంది. వారు అడిగిన మిగతా వివరాలు నా దగ్గర ప్రస్తుతం అందుబాటులో లేవు. గౌరవ సభ్యులకు ఆ వివరాలు పంపించడం జరుగుతుంది.

**Madam Speaker : Question No.170(4473) is postponed at the request of the Member.**

## పార్ధి కులమును ఎస్.టి.ల జాబితాలో చేర్చుట

**ప్రశ్న సంఖ్య 171(4668)**

**శ్రీ జి.సాయన్న (సికింద్రాబాద్ - కంటోన్మెంట్)-** గిరిజన సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరాః

అ. అడవులలో లభించే పండ్లను అమ్ముకుంటూ జీవనోపాధిని గడించుకుంటూదయనీయ పరిస్థితులలో జీవిస్తున్న పర్ధి కులానికి చెందిన వారిని షెడ్యూల్డ్ తెగల జాబితాలో చేర్చే ప్రతిపాదన ఏదైనా ఉన్నాదా?
ఆ. పర్ధి కులానికి చెందిన వారిని షెడ్యూల్డ్ కులానికి చెందిన వారిని షెడ్యూల్డ్ తెగల జాబితానుండి తొలగించి వెనుకబడిన తరగతుల జాబితాలో చేర్చినందున వారికి అభివృద్ధి ఫలితాలు అందక పోవడం వల్ల వారిని షెడ్యూల్డ్ తెగల జాబితాలో చేర్చుతారా ?

గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ( శ్రీమతి ఎమ్. మణికుమారి )

అ. లేదండి.
ఆ. ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ తెగల జాబితాలో పర్ది కులానికి చెందిన వారిని షెడ్యూల్డు తెగలతుగా కప్పుడూ ప్రకటించ లేదు. అందువల్ల వారు షెడ్యూల్డ్ తెగల జాబితా నుండి తొలగించారనే విషయం ఉత్పన్నం కాదు.

శ్రీ జి.సాయన్న: అధ్యక్షా, జంటనగరాలు మరియు చుట్టుపక్కల జిల్లాలలో పార్ధీలు మరియు పార్ధాన్లు పిట్టల వాండ్లు అనే పేరుతో పిలువబడే ఈ ట్రైబల్ జాతి వారికి గతంలో ఎస్.టి.సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది. పార్ధాన్ అనబడే ఆడవారికి ఎస్టీ సర్టిఫికెట్లు, పార్ధీ అనబడే మగవారికి బీసీ సర్టిఫికెట్లు ఇచ్చారు. ఈ కులం వారిని మిగతా అన్ని రాష్ట్రాలలో ఎస్టీ కేటగిరీ క్రింద ఉంచారు. మన రాష్ట్రంలో కూడా గడచిన నాలుగు సంవత్సరాల నుండి ఆడవారికి ఎస్టీ సర్టిఫికెట్లు, మగవారికి బీసీ సర్టిఫికెట్లు ఇచ్చారు. దాని వల్ల వాళ్లు ఆ సర్టిఫికెట్లు తీసుకొని స్కూళ్లలో అడ్మిషన్లు పొంది స్కాలర్‌షిప్పులు కూడా పొందడం జరిగింది. ఉద్యోగాల్లో కూడా జాయిన్ అయ్యారు. 1986లో జరిగిన కార్పోరేషన్ ఎన్నికలలో కూడా పోటీ చేయడం జరిగింది. వీరు ఆంధ్ర రాష్ట్రం మొత్తంలో దాదాపు రెండు లక్షల వరకు ఉంటారు. జంటనగరాలలోని సీతాఫల్ మండి, ఫతేనగర్‌లలో వీరి సంఖ్య ఎక్కువగా ఉంది.రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో వీరి జాతి ఉంది. వీరు ఉదయం నుండి సాయంత్రం వరకు కూరగాయలు, పళ్లు అమ్ముకుని జీవనం కొనసాగిస్తారు. వారు అడవికి వెళ్లి పిట్టలను షికార్ చేస్తారు. వీరు పక్షి మాంసం తింటారు. గతంలో వీరికి ఎస్టీ సర్టిఫికెట్లు ఇచ్చి ఇప్పుడు ఇవ్వకపోవడం వల్ల చాలా ఇబ్బందులనెదుర్కొంటున్నారు. గతంలో ఎస్టీ సర్టిఫికెట్లు పొంది స్కూళ్లలోనూ, ఉద్యోగాల్లోనూ జాయిన్ అయిన వారి పరిస్థి ఏమిటో చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి ఎమ్.మణి కుమారి: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లు పార్ధి కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చలేదు. వీరు వెనుకబడిన తరగతులలో గ్రూప్–ఎ క్రింద సీరియల్ నెం.20 నందు చేర్చబడ్డారు. పార్ధి అనే పదము మరాఠీభాషనుండి వచ్చింది. వారిని ప్రత్యేకంగా వేటాడువారు అంటారు. గిరిజనుల తెగలలో 33 కులములు మాత్రమే చేర్చబడ్డాయి. అందులో ఈ పార్ధి తెగ చేర్చబడలేదని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ జి.సాయన్న: అధ్యక్షా, వీరు సామాజికంగా చాలా వెనుకబడిన వారు. గత నాలుగు సంవత్సరాల నుండి ఎస్టీ సర్టిఫికెట్‌తో స్కూళ్లలోనూ, ఉద్యోగాల్లోనూ జాయిన్ అయిన వారి పరిస్థితి, వారి జీవనం ఏమి కావాలి?

శ్రీమతి ఎమ్.మణి కుమారి: అధ్యక్షా, ఎస్టీ జాబితాలో చేర్చి 33 తెగలు కాని కులములు కాని వాటిలో పార్జ అనే తెగ ఉంది కాని పార్ధి అనే తెగ లేదు. ఒక వేళ పార్ధి తెగను కూడా ఆ జాబితాలో చేర్చినట్లు గౌరవ సభ్యుల దగ్గర ఏదైనా ఆధారం కాని, సమాచారం కాని ఉన్నట్లయితే వాటిని నాకు అందజేసినట్లయితే పరిశీలించడం జరుగుతుంది.

మేడమ్ స్పీకర్: మీ దగ్గం ఏవైనా ఆధారాలుంటే మంత్రి గారికి సమర్పించండి.

## తిరుపతిలోని టి.టి.డి. భూమి దురాక్రమణ

ప్రశ్న నెం. 172(4429 )

SRI N. KIRAN KUMAR REDDY (Vayalpadu) : Will the Minister for Endowments be pleased to State :

a) The total extent of acreage of land encroached belonging to Tirumala Tirupathi Devasthanams at Tirupathi, Renigunta and Tiruchanur ?
b) The extent of open land under encroachers and also number of buildings constructed on the encroached lands ?
c) The action being taken by the authorities of Tirumala Tirupathi Devsthanams in this regard ; and
d) The steps being taken to protect Tirumala Tirupathi Devasthanams lands ?

MINISTER FOR ENDOWMENTS ( SRI DANDU SIVARAMA RAJU ) :

Madam Speaker, answer to
a) is Acs. 584.33
b) Vacant land ….. Ac.259.80
Built up area ….. Ac.324.53 (1451 buildings and 118 huts)
c) A Committee was constituted to suggest appropriate action.
d) A Special Cell was created to closely monitor and guard the properties.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డిః మేడమ్ స్పీకర్, ఈ భూములు శ్రీ వెంకటేశ్వర స్వామికి సంబంధించినవి. ఇదే సభలో 1995లో అప్పటి దేవాదాయ శాఖ మంత్రి గారైన శ్రీ ఎస్.సత్యనారాయణ గారు ల్యాండ్ గ్రాబింగ్ కోర్టులో 225 కేసులు రిజిష్టరైనట్లు, అందులో 30 కేసులు టి.టి.డి.కి అనుకూలంగా డిక్రీ అయినట్లు తెలుపుతూ మరొక వెయ్యి కేసులను కోర్టులో వేయడానికి పైప్‌లైన్‌లో ఉన్నాయని చెప్పడం జరిగింది. మరి ఆ వెయ్యి కేసులను ఎందుకు విత్‌డ్రా చేసుకున్నారో తెలపాలని మంత్రి గారిని కోరుతున్నాను. ఆ ఎన్‌క్రోచర్స్ ఎవరైతే ఉన్నారో టి.టి.డి. ఫిక్స్ చేసిన రేటును చెల్లిస్తామని రిటెన్‌గా ఇచ్చారా లేదా? మంత్రి గారు చెప్పిన 259.80 ఎకరాల ఖాళీ భూమి టి.టి.డి. పొసెషన్‌లోనే ఉందా లేదా? ఆక్రమణలకు గురైనట్లు చెబుతున్న 584.33 ఎకరాల భూమి విలువ ప్రస్తుత మార్కెట్ వాల్యూ ప్రకారం ఎంత ఉంది?
ఉ 9.50

శ్రీ డి. శివరామరాజుః మేడమ్ స్పీకర్, గౌరవ సభ్యులు కిరణ్‌కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ, 1995లో ఆనాటి మంత్రిగారు కొన్ని కేసులను విత్‌డ్రా చేశారని, మరి కొన్ని కేసుల్లో తీర్పు టిటిడి కు ఫేవర్‌గా వచ్చిందని, మరి కొన్ని కేసులను కూడా విత్‌డ్రా చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఈ ల్యాండ్ టిటిడి వారిది, దీనికి మేము డబ్బులు కడతామని ఎన్‌క్రోచర్స్ ఏమైనా రిటెన్ స్టేట్‌మెంట్స్ ఇచ్చారా? అని అడిగారు. మేడమ్, మీరు కొంత ఎక్కువ సమయం ఇస్తే మొత్తం చెప్పేస్తాను. 1956లో ఇనామ్ ఎబాలిషన్ యాక్ట్ వచ్చింది. నేను 'ఎ' ప్రశ్నకు చేసిన ఆన్సర్‌లో తెలుపబడిన మొత్తం ల్యాండుకు 1959లో ఎన్‌క్రోచ్ చేసిన వారందరికీ ప్రభుత్వం వాళ్లు ఇండివిడ్యువల్ పట్టాలు ఇచ్చారు. అది దేవస్థానం ల్యాండు, ఆ ల్యాండుకు సంబంధించి ఇండివిడ్యువల్ పట్టాలు ఇవ్వడం న్యాయం కాదని, దాన్ని తిరిగి దేవస్థానానికి ఇవ్వడానికి 1991 నుంచి ప్రయత్నించడం జరుగుతోంది. గౌరవ సభ్యులు అడిగినటువంటి 500 ఎకరాల చిల్లర ఎప్పుడూ కూడా మా స్వాధీనంలో లేదు. ఎన్‌క్రోచర్స్ స్వాధీనంలోనే వుంది. కాని అది మాకు చెందిన ఆస్తి అని వారితో పోరాటం జరిగింది. 225 మంది మీద కేసులు బనాయించి ప్రాసెస్‌ను స్టార్ట్ చేయుడం జరిగింది. అయితే ప్రభుత్వం ప్రస్తుతానికి దాన్ని ఆపుజేయండని ఒక మెమో ఇచ్చింది. ఎందుకంటే ఆల్‌రెడీ అక్కడ కన్‌స్ట్రక్షన్స్ వున్నాయి, డైరెక్ట్‌గా ఎన్‌క్రోచర్స్‌తో ఫైట్ చేస్తే అది బెడిసికొట్టే ప్రమాదం వుందని చెప్పి, ప్రభుత్వం ఒక ఎక్స్‌పర్ట్ కమిటీని ఏర్పాటు చేసి, దాని సలహా మేరకు సమస్యను పరిష్కారం చేయాలని నిర్ణయించింది. ఆ మేరకు వైస్‌ఛైర్మన్ – తుడా, జాయింట్ కలెక్టర్ – చిత్తూరు జిల్లా, డెప్యూటీ కమిషనర్, ఎండోమెంట్స్–కర్నూలు జిల్లా తో ఒక ఎక్స్‌పర్ట్ కమిటీని ప్రభుత్వం వేయడం జరిగింది. ఆ కమిటి రిపోర్టు కూడా ఇచ్చింది. అయితే ఆ రిపోర్టు సరైన పద్ధతిలో లేదు. నేను వచ్చిన తర్వాత కూడా దాన్ని పరిశీలించాను. అందులో ఏమని చెప్పారంటే 75 గజాలుంటే, దానికి ఫ్రీగా పట్టా ఇవ్వాలని, 75

నుంచి 200 గజాల మధ్యలో వున్న వారికి దానికున్న మార్కెట్ రేటులో 25శాతం కన్సెషన్ ఇవ్వాలని, 200 నంచి 300 గజాల మధ్య వున్న వారికి 50 శాతం, 300 నుంచి 500 గజాల మధ్య వున్న వారికి 75శాతం కన్సెషన్ ఇవ్వాలని చెప్పారు. 500 గజాల పైన వున్న వారికి ఫుల్‌గా మార్కెట్ రేటును వారి నుంచి వసూలు చేయాలని కమిటి ప్రభుత్వానికి ఇచ్చిన రిపోర్టులో సూచించడం జరిగింది. అది న్యాయసమ్మతం కాదు. ఎందుకంటే ఎంతో డిమాండ్ వున్న 200 గజాలకు 25 శాతం తగ్గింపు ఇస్తే, ఎక్కడో ఫీల్డ్‌లో వున్న 200 గజాలకు దీనికి మధ్య ఎంతో వ్యత్యాసం వుండి, కొన్ని కోట్ల రూపాయల తేడా వస్తుంది కాబట్టి సరైన పద్ధతి కాదని మేము, అధికారలందరూ ఒక నిర్ణయానికి వచ్చి ఆవిధంగా ఎన్‌క్రోచర్స్‌కి ఇవ్వడానికి వీలు లేదని చెప్పాం . ఇది దేవస్థానం ఆస్తి, ఎవరో మహానుభావులు దేవస్థానికి విరాళంగా ఇచ్చిన ఆస్తిని ఉచితంగా ఇచ్చే వ్యవహారం చేయడం కాదు. ధూప, దీప, నైవేద్యాల కోసం ఇచ్చిన ఆస్తి ఇది. ఎవరికైనా ఇవ్వదలుచుకుంటే దాన్ని ప్రభుత్వం పర్చేజ్ చేయాలి, ఇళ్ల స్థలాలకు, బస్టాండుకు, మార్కెట్ యార్డులకు ప్రభుత్వం కొనుగోలు చేసి దేవస్థానికి డబ్బులు చెల్లిస్తోంది. దేవస్థానం భూములను ఎవ్వరికీ ఉచితంగా ఇచ్చే సమస్యే లేదు. ఆ ఆస్తుల విలువ మార్కెట్ రేటు ప్రకారం కొన్ని వేల కోట్ల రూపాయలలో వుంటుంది. గతంలో ఎన్‌క్రోచ్ చేసిన వారికి కొంత నష్టపరిహారం ఇచ్చి దాన్ని సెటిల్ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం వుంది.

గౌరవ సభ్యులు మాట్లాడుతూ టిటిడి కి మొత్తం ఎంత ఆస్తి వుంది, ఎంత అన్యాక్రాంతం అయింది, ఎంత తిరిగి రాబట్టుకున్నారని అడిగారు, ఆ ఆస్తిని ఆఫీసర్స్ జాగ్రత్తగా కాపాడుతున్నారు, వివరాలన్నీ వున్నాయి, టైము ఇస్తే మొత్తం చెప్పేస్తాను. తిరుచానూరులో 9.27 ఎకరాలు వుంది, అందులో ఒక సెంటు కూడా అన్యాక్రాంతం కాలేదు. రేణిగుంటలో 550 గజాలుంది, ఒక గజం కూడా ఎన్‌క్రోచ్ కాలేదు. తిరుపతిలో 5040.05 ఎకరాలుంటే అందులో 584.33 ఎకరాలను మాత్రం ఎన్‌క్రోచ్ చేశారు. ఆదర్ దేన్ 23 డిస్ట్రిక్ట్స్, ఆరు రాష్ట్రాలలో టిటిడి కు వున్న ఆస్తి మొత్తం 12786 ఎకరాలు .

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డిః ల్యాండ్ టిటిడి కంట్రోల్‌లో లేదు, పోరాటం చేస్తామంటున్నారు. ఎలా చేస్తారు? ముఖ్యమంత్రిగారు ఒక పబ్లిక్ మీటింగులో మాట్లాడుతూ, అసెంబ్లీకి ఇచ్చిన ఎస్యూరెన్స్‌కు భిన్నంగా, కోర్టు కేసులన్నీ విత్‌డ్రా చేస్తున్నామని స్టేట్‌మెంట్ ఇస్తే, ఆమేరకు మీరు వాటిని విత్‌డ్రా చేశారు, విత్‌డ్రా చేసిన తర్వాత ఏవిధంగా పోరాటం చేస్తారు? ఇది టిటిడి ప్రాపర్టీ అని ఎన్‌క్రోచర్స్ ఒప్పుకున్నారా? దానికి డబ్బు కడతామని రిటెన్ స్టేట్‌మెంటు ఏదైనా ఇచ్చారా?

శ్రీ డి. శివరామరాజుః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది అవాస్తవం . ముఖ్యమంత్రిగారు కేసులను విత్‌డ్రా చేస్తామని చెప్పలేదు. ఒక ఎక్స్‌పర్ట్ కమిటీని వేసి, ఆ ల్యాండుకు ఒక రేటును ఫిక్స్ చేసి, వారికి కొంత నష్టపరిహారం ఇచ్చి సెటిల్ చేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం తప్ప వారికి ఉచితంగా ఇస్తామని చెప్పలేదు.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డిః ముఖ్యమంత్రిగారు పబ్లిక్ మీటింగ్‌లో చెప్పారు, this is the government answer. రూ. 200 కోట్లకు సంబంధించిన విషయం ఇది. ఈ ల్యాండ్ పరులపాలు అవుతోంది. The Minister is misleading the House. The Hon'ble Chief Minister of Andhra Pradesh during his visit to Tirumala and Tirupathi on 30-09-1995 made an announcement in the public meeting to withdraw all the land grabbing cases filed by the officials of T.T.D.

శ్రీ డి. శివరామరాజుః అధ్యక్షా, వారు పేపర్లలో వున్నది చదువుతున్నారు. నేను చిల్కూరు దేవస్థానానికి సంబంధించి ఒక స్టేట్‌మెంటు ఇస్తే, దాన్ని నాలుగు రకాలుగా పేపర్లు వ్రాశాయి. ఒక కమిటీ వేసి న్యాయం చేస్తామని, అంతవరకు కేసులను విత్‌డ్రా చేస్తున్నామని చెప్పామే తప్ప పర్మనెంట్‌గా కేసులను విత్‌డ్రా చేస్తామని చెప్పలేదు.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డిః నేను న్యూస్ పేపర్స్‌లో వున్నది చెప్పడం లేదు. మీ టిటిడి వాళ్లు ఇచ్చిన స్టేట్‌మెంటు ఇది. గవర్నమెంటు ఇచ్చిందే ఇది. I am not reading from Newspaper. I am very specific.

శ్రీ డి. శివరామరాజుః మేము ఉచితంగా ఇస్తామని చెప్పే హక్కు టిటిడి అధికారులకు ఉందా? ఆవిధంగా అధికారులు చెబుతారా? అది ప్రభుత్వం చెప్పాలి, మేము ఆవిధంగా చెప్పలేదు. గవర్నమెంటు కాకుండా అధికారులు ఆవిధంగా చెబితే అది ఎంతవరకు valid అని గౌరవ సభ్యులను అడుగుతున్నాను.

ఉ. 10.00

ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. విత్‌డ్రా చేస్తామన్నారు. కమిటీ వేస్తామన్నారు. ఆరున్నర సంవత్సరాలయింది. రు. 200 కోట్ల విలువ గల భూమి.

మేడమ్ స్పీకర్ః వెరిఫై చెయ్యండి ఒకసారి.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డిః వెరిఫై చెయ్యడం కాదు. హౌస్ కమిటీ వెయ్యమనండి. రు. 200 కోట్ల విలువ గల ల్యాండ్. ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారా, లేదా అనేది చెప్పమనండి. హౌస్‌ను వారు ఎందుకు మిస్‌లీడ్ చేస్తున్నారు?

శ్రీ డి. శివరామ రాజుః ఆ సమస్యే లేదు. మాయ మాటలు చెప్పనవసరం లేదు. ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్‌లో ఏమిచ్చారంటే, “ మా వాళ్లు డైరెక్ట్‌గా వెడుతున్నారు, వారు బాధ పడతారు, ఒక కమిటీ వేసి, రిపోర్టు రాగానే దానిని బేస్ చేసుకుని ప్రభుత్వం చర్య తీసుకుంటుంది” అని సదుద్దేశంతో చేశారు. దేవుడికి మనం ఇచ్చామా? ఏ మహానుభావుడో ఇచ్చాడు. దానిని ప్రొటెక్ట్ చేసుకోవాలి. ల్యాండ్‌లెస్ పూర్‌కి ఇచ్చేందుకు యాక్ట్‌లో ప్రొవిజన్ పెట్టాము. 2 ఎకరాల 50 సెంట్లు ఉంటే, ల్యాండ్‌లెస్ పూర్ అయితే వారికి అమ్మాలి, తప్పించడానికి వీలు లేదు, డ్రై ల్యాండ్ అయితే 5 ఎకరాలుంటే, ల్యాండ్ లెస్ పూర్ అయితే వారికి దక్కేట్లు చెయ్యాలని యాక్ట్‌లో ప్రొవిజన్ ఉంది. దాని ప్రకారం చేస్తాము. ముఖ్యమంత్రిగారు కాదని అనలేదు. అమెండ్‌మెంట్ ఆమోదిస్తే జరుగుతుంది తప్ప, మరొక రకంగా కాదు. ఈ సభ ప్రభుత్వానికి కొన్ని అధికారాలు ఇచ్చింది. ఆ రకంగా ఇచ్చిన అధికారాలతోనే అడ్మినిస్ట్రేషన్ జరుతుంది తప్ప, ఇష్టం వచ్చినట్లు మన డెమాక్రసీలో నడిపేందుకు అవకాశం లేదు.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః మెంబర్ చాలా స్పెసిఫిక్‌గా చెప్పారు. రు. 200 కోట్లకు సంబంధించిన భూమి 1000 కేసులు పైప్‌లైన్స్‌కు సంబంధించిన కేసులు విత్‌డ్రా చేశారని, 30 కేసులు అంతకు ముందు గవర్నమెంట్ గెలిచిందని, అయినా దానికి సంబంధించిన భూమిని టి.టి.డి ఆక్రమించుకోలేదని అన్నారు. అది ప్రెస్ స్టేట్‌మెంట్ కాదు. అఫిషియల్‌గా టి.టి.డి రికార్డ్ అని అంటున్నారు. సమస్యను లోతుగా పరిశీలించడానికి చిన్న హౌస్ కమిటీ ఒకటి వెయ్యండి. ప్లీజ్.

శ్రీ డి. శివరామ రాజుః కావాలంటే, కాన్ఫిడెన్స్ ఉంటే కిరణ్‌కుమార్ రెడ్డిగారు, నేనూ కలసి ఫైల్స్ వెరిఫై చేస్తాము. ఎప్పుడంటే అప్పుడు, ఏవంటే అవి ఇద్దరం కలసి ఫైల్స్ తెప్పించుకుని నా ఛేంబర్‌లో వెరిఫై చేసుకుందామని వారికి తెలియచేస్తున్నాను.

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డిః ఒక్క నిమిషం మేడమ్. మంత్రిగారు చెప్పిన దానికి ఒప్పుకుంటాను. ఎం.ఆర్.వోకు 6 జాబులు రాశారు. ఆయన రిప్లయ్ కూడా వీరికి ఇవ్వలేదు. కలెక్టర్‌కు, ఆర్.డి.వోకు రాశారు. రిప్లయ్ లేదు. వీరు వేసిన కమిటీ ముందుకు రిప్రజెంటేషన్స్ పంపారు. ఇంత వరకూ రిప్లయ్ లేదు. రెండు సంవత్సరాలయింది. ఏ పద్ధతిలోపోతోంది?

శ్రీ డి. శివరామ రాజుః నేను చెప్పింది వారు అర్థం చేసుకోవాలి. వారు రిప్లయ్ చెప్పలేదు అంటే కమిటీకి రెస్పాన్సిబిలిటీ లేదు ప్రభుత్వం అంటే లెక్క లేదు ...

(ఇంటరప్షన్స్)

ఎక్స్‌పర్ట్ కమిటీ వేశారు. సవ్యంగా లేదనే వేశారు. రెవెన్యూ ల్యాండ్స్‌కి రెవెన్యూ మంత్రిగారిని, మునిసిపల్ ల్యాండ్స్‌కు మునిసిపల్ శాఖ మంత్రిగారిని, టెంపుల్ ల్యాండ్స్‌కు సంబంధించి ఎండోమెంట్స్ మినిస్టర్‌ను కలిపి ఒక సబ్ కమిటీ వేశారు. ఏ స్థలాలు ఎంక్రోచ్ అయ్యాయి, ఖాళీగా ఉన్న స్థలాలు ఏవి, ఏ రకంగా డిస్‌పోజ్ చెయ్యాలి అనేది పరిశీలించాలనే ఉద్దేశంతో కమిటీ వేశారు. గౌరవ సభ్యుడూ, నేను కలసి అన్నిటినీ పరిశీలిస్తాము. ఎం.ఆర్.వోకి ఎన్ని సార్లు రాశారు, ఆర్.డి.వోకు ఎన్ని సార్లు రాశారు అనే విషయాలన్నీ కూర్చుని సంప్రదిస్తాము.

(ఇంటరప్షన్స్)

మేడమ్ స్పీకర్ః క్వశ్చన్‌నెం. 3812

## విజయనగరం జిల్లాలో త్రాగునీటి పథకాలు

ప్ర. నెం.173 (3812-ఐ) శ్రీమతి హైమవతీ దేవి, శోభా(ఎస్.కోట)

అ. విజయనగరం జిల్లాలోని వేపాడు, ఎస్. కోట, జామి మండలాలలో రు. 105 లక్షల అంచనా వ్యయంతో త్రాగునీటి పథకాన్ని మంజూరు చేసిన విషయం వాస్తవమేనా?
ఆ. అయితే, ప్రస్తుతం అవి ఏ దశలో ఉన్నాయి?
ఇ. వాటిని ఎప్పటి లోగా పూర్తి చేస్తారు?

**పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి)**

అ. ఈ పథకాలు విజయనగరం జిల్లా పరిషత్ వారిచే ఎం.ఎస్.పి నిధుల క్రింద మంజూరు చేయబడినవి.
అ. పని ప్రారంభించ లేదు. ఎం.ఎస్.పి క్రింద నిధుల కొంత వలన ఈ పనులను నిలిపి వేయడమయింది.
ఇ. ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీమతి హైమవతీ దేవి, శోభాః మంత్రిగారి సమాధానంలో జిల్లాపరిషత్ నుంచి ఎం.ఎన్.పి నుంచి మంజూరు చేయబడినాయి అన్నారు. విజయనగరం జిల్లాలో ఎన్ని రక్షిత మంచి నీటి పథకాలు ఉన్నాయి? రాష్ట్రంలో మిగతా జిల్లాల కంటే కూడా విజయనగరం జిల్లాలో తక్కువ పథకాలు ఉన్న మాట వాస్తవమేనా? రాబోయే రోజులలో ఈ జిల్లాకు ప్రత్యేకంగా ఫండ్స్

కేటాయించి, మరి కొన్ని మంచి నీటి స్కీములు ఇచ్చే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? సుమారు 12 స్కీములు ఎం.ఎన్.పి గ్రాంట్ క్రింద ఉన్నాయన్నారు. ఎస్. ఎఫ్.సి క్రింద 8 స్కీములు శాంక్షన్ కాబడి , సోర్స్ చూసి, ఫౌండేషన్ స్టోన్ వేసినా, ఈ రోజు వరకూ స్టార్ట్ కాలేదు. విజయనగరం జిల్లా వెనుకబడిన జిల్లా. ప్రతి సంవత్సరమూ కరవుతో బాధపడుతుంది. డ్రౌట్ ఫండ్స్‌తో కానీ ఇతర ఫండ్స్‌తో కానీ ఒక కోటి రూపాయలు కేటాయించాలి. మండలానికి రు. 2 లక్షలు, రు. 3 లక్షలు ఇస్తున్నారు. బోర్‌వెల్స్‌కి మాత్రమే సరిపోతుంది. చాలా స్కీములు మా జిల్లాలో సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్నాయి. కనుక ప్రత్యేకంగా నిధులు కేటాయించి, పూర్తి చేసే ఆలోచన ఉందా?

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డిః గౌరవ సభ్యులు చెప్పినట్లు విజయనగరం జిల్లాలో 2,806 గ్రామాలున్నాయి. హ్యాబిటేషన్స్. అందులో 291 స్కీములు ఇప్పటికే పూర్తి చేసి, 1828 గ్రామాలకు పూర్తి స్థాయిలో నీటి సౌకర్యం కలుగుతోంది. 565 గ్రామాలకు పార్షియల్‌గా కవర్ అయింది. అంటే 10 లీటర్స్ నుంచి 40 లీటర్స్ వరకూ నీరు ఇవ్వడం జరుగుతుంది. పూర్తి స్థాయిలో ఇవ్వడం అంటే 40 లీటర్లకు పైన ఇస్తారు. 418 గ్రామాలు నో సోర్స్ గ్రామాలు. ఫ్లోరైడ్, బ్రాకిష్ సమస్య ఉంది. ఎం.ఎన్. పి క్రింద 12 గ్రామాలకు మంజూరు చెయ్యడం జరిగింది. పని ప్రారంభం కాలేదన్నారు. మంచి నీటి సమస్య తీవ్రంగా ఉండి ఫ్లోరైడ్, బ్రాకిష్ కంటెంట్ ఎక్కువగా ఉండి, నో సోర్స్ అయితే చూసి, తప్పకుండా ఏదో ఒక దాని క్రింద నిధులు కేటాయించి, మంజూరు చేస్తాము.

శ్రీమతి హైమవతీ దేవి, శోభాః ఎస్.ఎఫ్.సి గ్రాంట్స్ క్రింద శాంక్షన్ అయి, ఫౌండేషన్ స్టోన్ వేసి, సోర్స్ చూసి ఉన్నాయి. ఆ స్కీములు త్వరలో పూర్తి చేయాలి. ప్రత్యేకంగా కొన్ని నిధులు కేటాయించాలి.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డిః వివరాలు తెప్పించుకుని చూసి, పూర్తి చెయ్యడానికి చర్య తీసుకుంటాము.

మేడమ్ స్పీకర్ః క్వశ్చన్ నెం. 174 (3812-ఆర్) సభ్యుని కోరిక మేరకు వాయిదా వేస్తున్నాను. క్వశ్చన్ నెం. 175.

## వివాహాలను రిజిష్టరు చేయుట

ప్రశ్న నెం.175 (4280)

శ్రీమతి పి. వరలక్ష్మి (విశాఖపట్నం-2)- గౌరవనీయులైన మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. రాష్ట్రంలోని వివాహాల రిజిస్ట్రేషన్ తప్పని సరి చెయ్యడానికి వీలుగా చట్టానికి సవరణ చేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్న విషయం వాస్తవమేనా?
ఆ. గ్రామ కార్యదర్శులకు వివాహాలను రిజిస్టర్ చేసే బాధ్యతను అప్పగించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్న విషయం వాస్తవమేనా?
ఇ. అయితే ఆ వివరాలు ఏమిటి?
ఈ. ఈ విషయాన్ని ఎప్పటి నుంచీ తప్పని సరి చేస్తారు?

**మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ( శ్రీమతి ఎస్. సరస్వతి)**

అ,ఆ,ఇ) స్థానిక అధికార వర్గాలు అంటే, సందర్భాన్ని బట్టి స్థానిక గ్రామ పంచాయతీలు లేదా స్థానిక మునిసిపాలిటీ లేదా స్థానిక మునిపల్ కార్పొరేషన్‌లలో వివాహాలను తప్పని సరిగా రిజిస్టర్ చేయడానికి ఒక కొత్త బిల్లును ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది.
ఈ) రాష్ట్ర ప్రభుత్వ వ్యవహార నియమావళి క్రింద కేంద్ర ప్రభుత్వ సమ్మతిని పొందడం అవసరమైనందున, కేంద్ర ప్రభుత్వం నుండి ఒకసారి సమ్మతి పొంది, బిల్లును ఆంధ్ర ప్రదేశ్ శాసన సభలో ఆమోదించినపుడు ఆ చట్టం తప్పనిసరి అవుతుంది.
ఉ.10.10

శ్రీమతి పి. వరలక్ష్మి:- అధ్యక్షా, వివాహాలు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయడం వల్ల ఎన్నో సమస్యలు మన సమాజంలో తల ఎత్తుతున్న వాటిని అన్నిటిని నివారించడానికి అవకాశం ఉంటుంది. ఉదాహరణకు ఒక అమ్మాయికి, అబ్బాయికి పెళ్లి కావాలంటే వయోపరిమితి ఆడపిల్లకు 18, మగపిల్లవాడికి 21 సంవత్సరాలు ఉండాలని ఉన్న నిబంధనలు ఇంప్లిమెంట్ కావడం లేదు. ఇంప్లిమెంట్ చేసినట్లయితే బాల్య వివాహాలను అరికట్టడానికి ఈ చట్టం ద్వారా నివారించవచ్చు. అంతే కాకుండా కొన్ని సందర్భాలలో ప్రేమించుకుని పెద్దలకు తెలియకుండా కొన్ని జంటలు గుట్టుగా పెళ్లి చేసుకుని తరువాత పెద్దలకు భయపడో లేక మరే కారణం చేతైనా ఇంకో పెళ్లి చేసుకోవడానికి ముందుకు వస్తారు. ఇటువంటి సందర్భాలలో తప్పనిసరిగా వివాహం రిజిస్ట్రేషన్ చేయాలనే చట్టం అమలుపరిస్తే ఇటువంటివి అన్నీ అరికట్టడానికి అవకాశం ఉంటుంది. అంతేకాకుండా వివాహం అయిన దంపతులు కొన్ని సందర్భాలలో చట్టపరంగా విడాకులు తీసుకుని ఇంకో పెళ్లి చేసుకుంటున్నారు. దానిని నివారించడానికి ఈ చట్టం ఎంతో ఉపయోగపడుతుంది. ఈ చట్టాన్ని అమలు చేయాలంటే కేంద్రప్రభుత్వం నుంచి అనుమతి తీసుకోవాలని మంత్రి గారు తెలియజేశారు. ఎప్పటిలోగా చేస్తారు? ఇప్పటికే ఈ ప్రపోజల్ వచ్చి చాలా రోజులయింది. అయినప్పటికీ కూడా ప్రభుత్వం తరఫున ఏమి చర్యలు తీసుకున్నారు సత్వరమే ఇంప్లిమెంట్ చేయడానికి అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. అంతేకాకుండా ఒకవేళ ఈ వివాహం రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసేటప్పుడు ఇకముందు జరగబోయే వివాహాలనే కాకుండా గత 10 సంవత్సరాల క్రింద జరిగిన వివాహాలను కూడా తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేయడానికి ప్రభుత్వం ఏమైనా నిబంధనలను ఇంప్లిమెంట్ చేస్తుందా? ఇవి కూడా మంత్రి గారు తెలియబరచాలి. అంతే కాకుండా ముస్లిమ్స్, క్రిస్టియన్స్ వివాహాలు చేసేప్పుడు రికార్డులో ఎంటర్ చేస్తారు. సాక్షుల సంతకాలు ఉంటాయి. ఏదైనా సమస్యలు వచ్చినప్పుడు ఆ సాక్ష్యాలను నిరూపించడం లేదు.

మేడమ్ స్పీకర్:- సింగిల్ సప్లమెంటరీకి ఎంత టైమ్ తీసుకుంటారు?

శ్రీమతి పి. వరలక్ష్మి:- అన్ని కులాల వారికి, అన్ని మతాల వారికి తప్పని సరిగా ఇంప్లిమెంట్ చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి ఎస్. సరస్వతి:- అధ్యక్షా, గౌరవసభ్యురాలు శ్రీమతి వరలక్ష్మి గారు చెప్పినట్లు ఈనాడు మహిళలు ఎదుర్కుంటున్న మోసాలు, అత్యాచారాలు, హత్యలు అరికట్టడానికి ఈ కాంప్రెహెన్సివ్ లెజిస్లేటివ్ యాక్ట్ తీసుకు రావాలని

రాష్ట్రప్రభుత్వం ఉద్దేశ్యం. ముఖ్యంగా మహిళా లోకానికి ఇది శుభపరిణామం అని తెలియజేస్తున్నాను. ముఖ్యంగా వారు అడిగిన ఈ యాక్ట్ కంపల్సరీ మ్యారేజ్ రిజిస్ట్రేషన్ క్రిందిస్థాయి నుంచి అమలు పరిస్తే కొంతవరకు బోగస్ మరియు ఒకవ్యక్తి రెండవ మ్యారేజ్ చేసుకోవడాన్ని నిరాకరించడానికి అవకాశం ఉంటుంది అని తెలియజేస్తున్నాను. ప్రస్తుతం మహిళలు చాలావరకు మోసపోతున్నారు. ప్రస్తుత కోర్టు కేసుల అనుభవం ప్రకారం ఒక వ్యక్తి రెండవ భార్యను కలిగి ఉన్నా, బాల్య వివాహాలు జరిగినా కోర్టులో రుజువు పరచడం చాలా కష్టతరం అవుతోంది. మోసపూరితమైన భర్తలు అమాయక భార్యల నుంచి విడాకులు తీసుకోకుండా రెండవ వివాహం చేసుకుంటున్నారు. దాదాపు 90 శాతం మహిళలు మ్యారేజ్ డాక్యుమెంట్స్ లేకపోవడం వల్ల అన్యాయానికి గురవుతున్నారు. అందుచేత ప్రభుత్వమే దీనిని సీరియస్‌గా తీసుకుని కంపల్సరీ మ్యారేజ్ రిజిస్ట్రేషన్ క్రింది స్థాయి నుంచి తీసుకురావాలని భావిస్తున్నాము. జనన, మరణ రేట్లు ఏ విధంగా రిజిస్టర్ చేస్తున్నారో అదే విధంగా క్రింది స్థాయి నుంచి మ్యారేజ్ రిజిస్ట్రేషన్ కంపల్సరీ చేయాలని ప్రభుత్వం యొక్క ఉద్దేశం అని తెలియజేస్తున్నాను. ఈ చట్టం మూలంగా ముస్లిమ్, హిందూ వివాహ పద్ధతులలో ఎటువంటి మార్పు ఉండదు. దీని కోసం ప్రభుత్వం 12.2.2002 న ముఖ్యంగా దీనికి సంబంధించి ఒక బిల్ క్యాబినెట్ అప్రూవ్ చేసింది. కేంద్రప్రభుత్వం యొక్క అనుమతి కోసం దీనిని పంపించడం జరిగింది. కేంద్రప్రభుత్వం నుంచి అనుమతి వస్తూనే ప్రభుత్వం దాని పైన చర్యలు తీసుకుంటుంది.

మేడమ్ స్పీకర్:- క్వశ్చన్ నెంబర్ 176(3928) పోస్ట్‌పోన్డ్ ఎట్ ది రిక్వెస్ట్ ఆఫ్ ది మెంబర్.

## మెదక్ జిల్లా, నర్సపూర్‌లో పనిచేస్తున్న ఉర్దూ మాధ్యమ అధ్యాపకులకు జీతాల చెల్లింపు

స్వ ల్పవ్యవధి ప్రశ్న నెం.176 - ఎ( 4550-V)

Sri Asaduddin Owaisi Will the Minister for Higher Education be pleased to State

a. whether it is a fact that the Director of Intemediate Education, Hyderabad has given permission to open Intermediate classes for BPC & HEC groups in Urdu medium for 2000-2001 at Narsapur in Medak District;
b. whether it is also a fact that the salaries to Lecturers were paid by the residents of Narsapur by collecting donations; and
c. whether the Government will consider to continue these classes since there is good number of minority students?

MINISTER FOR HIGHER EDUATION (SRI KARNAM RAMACHANDRA RAO):

a. Yes Sir. Necessary permission was given to the Government Junior College, Narsapur, Medak district in the matter subject to the condition that there should not be any financial commitment to the Government and the College Development Committee shall bear the expenditure from its own resourcs.
b. No. Sir.
c. Yes Sir.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, This particular question relates to Narsapur in Medak district. A Junior College was opened in Narsapur on the representation made by the local people. Urdu is made as second official language in 16 districts of Andhra Pradesh. Why does he not provide one Urdu Leturer in Junior College which lies in a backward district? He can provide at least two lecturers. A lot of good response is there. It is a known fact that the students who come for Urdu

Medium belong to poorer sections of the society. It is the responsibility of the Minister to fulfil his commitment. At least from the next academic year, he can provide two Lecturers. He can also think of introducing Arts and Science courses especially when the Government is committed to eradicate illiteracy.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి (నర్సాపూర్):- అధ్యక్షా, ఈ ఉర్దూమీడియడం జూనియర్ కాలేజెస్ 1999 లో స్టార్ట్ చేసినప్పటికీ లెక్చరర్లను అపాయించ్ చేయకపోవడం వల్ల 2001 -2002 నుంచి అక్కడున్న మైనారిటీలు డొనేషన్ రూపంలో కలక్టు చేసుకుని ఉర్దూ లెక్చరర్లను అపాయింట్‌మెంట్ చేసుకుంటున్నారు. మొన్న జీరో అవర్‌లో నేను ఈ ఇష్యూ రెయిజ్ చేశాను. అప్పుడు మినిస్టర్ గారు హౌస్‌లో లేరు. రిప్రజెంటేషన్ కూడా ఇవ్వడం జరిగింది. ఉర్దూ మీడియమ్‌ను ఎంకరేజ్ చేసే విధంగా, స్టూడెంట్స్‌కు ఎంకరేజ్‌మెంట్ ఉండే విధంగా లెక్చరర్లను అపాయింట్ చేసి గవర్నమెంట్ తరఫున శాలరీస్ ఇస్తే అక్కడ ఎంకరేజ్‌మెంట్ ఉంటుంది. ఇది ఎక్జామినేషన్స్ టైమ్. డొనేషన్స్ అయిపోయాయి. స్టూడెంట్స్ చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. కాబట్టి వెంటనే లెక్చరర్లను అపాయింట్ చేసి వారిని ఎంకరేజ్ చేయవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కరణం రామచంద్రరావు:- అధ్యక్షా, ప్రభుత్వ విధాన నిర్ణయం ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా ఏ కళాశాలలో అడిషనల్ సెక్షన్స్ కావలసి ఉంటుందో దానికి కావలసిన అధ్యాపకుల జీతభత్యాలు వారి ఖర్చులు కాని కాలేజ్ డెవలప్‌మెంట్ కమిటీ వారు భరించాలి అన్న నిబంధన ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా ఇదే పద్ధతి కొనసాగుతోంది. కాబట్టి జీతభత్యాలు కాలేజ్ డెవలప్‌మెంట్ కమిటీ పక్షాన ఇంప్లిమెంట్ చేయడం జరుగుతోంది. ఒక్క నర్సాపురం కాలేజ్‌కు ఇచ్చి మిగతా కాలేజీలకు ఇవ్వవద్దు అనడానికి వీలు లేదు. అడిషనల్ సెక్షన్స్ 19 ఉన్నాయి. వాటి పైన విధాన నిర్ణయం తీసుకోవడానికి ప్రయత్నం చేస్తాము.

## విశాఖపట్టణంలోని శారదా నదిపై గ్రోయిన్లను పునరుద్ధరించుట

స్వల్పవ్యవధి ప్రశ్న నెం. 176-బి (4552-పి)

సర్వశ్రీ దాడి వీరభద్ర రావు(అనకాపల్లి), బి. సత్యనారాయణ మూర్తి (పరవాడ)- గౌరవనీయులైన చిన్న తరహా సాగునీటి శాఖామంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. విశాఖపట్నం జిల్లాలోని శారదా నదిలో గ్రాయెన్లు 1991లో వరదల వల్ల దెబ్బతిన్నప్పటి నుంచి 20,000 ఎకరాలకు సాగునీరు సక్రమంగా అందక పోవడం వాస్తవమేనా?
ఆ. అయినచో, గ్రాయెన్లను సరి చేయడానికి తీసుకున్న చర్య ఏమిటి?

**శ్రీ కె.ఇ. ప్రభాకర్:- (చిన్న తరహా సాగునీటి శాఖ మంత్రి)**

అ. అవునండీ.
ఆ. ప్రభుత్వం శారదానదిపైన 16 గ్రాయెన్లను పునరుద్ధరించడానికి 8822.81 హెక్టారులకు (21,800 ఎకరాలకు) సాగునీటిని అందించుటకు రు.282.34 లక్షల విలువమేరకు పనులను చేపట్టడం జరిగింది.

శ్రీ దాడి వీరభద్రరావు:- అధ్యక్షా, ఈ 21 వేల ఎకరాలకు 1991 నుంచి కూడా సాగునీరు అందడం లేదు. 11 సంవత్సరాల క్రింద గ్రాయెన్లు ఫ్లడ్ ఫ్లోలో కొట్టుకుపోయిన పరిస్థితిలో ముఖ్యమంత్రి గారు సుమారు రు.3.00 కోట్లు మంజూరు చేసినప్పటికీ కూడా ఇంతవరకు వాటిని రెస్టోర్ చేయడంలో సఫలీకృతం కాలేదు. క్రిందటి సారి మంత్రి గారికి తెలియజేయడం జరిగింది. ఈనాటి వరకు రాస్తా రోకో చేస్తున్నారు. రైతులు ధర్నా చేస్తున్నారు. 11 సంవత్సరాల నుంచి ఆయకట్ లేదు. డబ్బు శాంక్షన్ అయినా కూడా ఈనాటి వరకు అందించలేకపోయిన పరిస్థితులున్నాయి. మే నెలాఖరు లోపల వీటిని రెస్టోర్ చేయకపోతే మరో వనియర్ వరకు పోస్ట్‌పోన్ అయ్యే పిరిస్థితి ఉంటుంది. ఇంతవరకు ఖర్చు పెట్టింది కొట్టుకుపోయే పరిస్థితి ఉంటుంది. మొత్తం దుర్వినియోగం అయ్యే పరిస్థితి ఉంటుంది. కనుక ఇప్పటికైనా మే నెలాఖరు లోపల గ్రాయెన్సును పూర్తి చేసి వీటిని రైతుకు అందించడానికి చర్యలు తీసుకుంటారా?

ఉ. 10-20

శ్రీ బండారు సత్యనారాయణ మూర్తి:- మేడమ్ స్పీకర్, 1991వ సంవత్సరములో ఫ్లడ్స్ వచ్చినప్పుడు శారదా నది మీద వున్న సుమారు 16 గ్రాయెన్లు దెబ్బతిన్నాయి. మరల 1998వ సంవత్సరములో వచ్చిన ఫ్లడ్స్ వలన మొత్తం గ్రాయెన్సు పూర్తిగా స్పాయిల్ అయిపోయాయి. ఆ సమయంలో విశాఖ జిల్లాలో తుఫాను వలన దెబ్బతిన్న ప్రాంతాలలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు పర్యటించి ఇమీడియట్‌గా వాటిని రెస్టోర్ చేయమని చెప్పారు. 1998వ సంవత్సరం నుంచి ఇవాళ 2002 సంవత్సరానికి వచ్చాము. నాలుగు సంవతరాలైనా పని మొదలు పెట్టి ఇప్పటి వరకు కూడా పూర్తి చేయలేదు. దీనికి కారణం నిధులు రిలీజ్ కోసం ప్రతి క్షణం హైదరాబాద్‌కు రావలసిన పరిస్థితి, పని పూర్తి చేసే అవకాశం లేకుండా అడ్డం కల్పిస్తున్న పరిస్థితి వున్నది. మరల ఏప్రిల్, మే నెలలు దాటితే వర్షాకాలం వస్తుంది. ఇంత వరకు చేసిన గ్రాయెన్స్ కూడా మరల దెబ్బతిని, చేసిన పనంతా స్పాయిల్ అయ్యే ప్రమాదం వున్నది. ఇదే హౌస్‌లో ఈ విషయం రెండవసారి ప్రస్తావించడం జరిగింది. గత సంవత్సరమే పూర్తి చేస్తామని మంత్రిగారు చెప్పారు. మరల ఈ సంవత్సరం పూర్తి చేస్తామని మంత్రిగారు చెబుతున్నారు. దయవుంచి ఎప్పటిలోగా అనేది ఒక టైమ్‌బౌండ్ ప్రోగ్రామ్ ఫిక్స్ చేసి మంత్రిగారి లెవల్‌లోనే ఎప్పటికప్పుడు వీక్లీ రిపోర్టు తెప్పించుకుని ఈ సీజన్ లోపలే పూర్తి చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.ఇ. ప్రభాకర్:- అధ్యక్షా, 1991వ సంవత్సరములో గండ్లు పడిన మాట వాస్తవం. అయితే పరిపాలా ఆమోదం 1999వ సంవత్సరం మార్చి నెలలో ఇవ్వడం జరిగింది. శారదా నదిపైన మొత్తం 16 గ్రాయెన్స్ వుంటే ఇప్పటికి 12 గ్రాయెన్స్‌ను పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేయడం జరిగింది. కేవలం 4 గ్రాయెన్స్ పనులు చేయవలసిన అవసరం వున్నది. ఈ గ్రాయెన్స్ క్రింద దాదాపుగా 21,800 ఎకరాల ఆయకట్టు సాగయ్యే పరిస్థితి వున్నది. అయితే మేము చేసిన ఈ పునరుద్ధరణ పనుల వలన 19 వేల ఎకరాలకు ఇప్పటికే నీరు అందించగలుగుతున్నాము. అయితే ఈ పనులు లోపభూయిష్టంగా వున్నాయని క్వాలిటీ కంట్రోల్ విభాగం నివేదిక సమర్పించడం వలన బిల్లులు నిలిపి వేయడం జరిగింది. గౌరవనీయ శాసన సభ్యులు గత ఒశాసన సభలో అడిగిన మేరకు రూ. 15,00,000 శాంక్షన్ చేయడం జరిగింది. వాటిని నీటి వినియోగా సంఘాల ద్వారా ఖర్చు పెట్టడం జరిగింది. వారు అడిగిన మేరకు ఈ సీజన్‌లోనే పూర్తి చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు:- వర్క్సు సరిగ్గా లేక క్వాలిటీ కంట్రోల్ విభాగం వాళ్లు అబ్జక్ట్ చేశారని మంత్రిగారు చెప్పారు. వర్క్సు సరిగ్గా నిర్వహించలేని అధికారులపై ఏ విధమైన చర్యలు తీసుకున్నారు? క్వాలిటీ కంట్రోల్ వాళ్లు ఈ వర్క్సు బాగున్నాయని సర్టిఫికేట్ ఇచ్చారు. సర్టిఫికేట్ ఇచ్చిన తరువాత సి.బి .సి.ఐ.డి. వారు అక్కడకు వచ్చి పనులలో క్వాలిటీ లేదని అనడం జరిగింది. ఎవ్వరైతే సర్టిఫికేట్ ఇచ్చారో మరి వారి మీద ఏ విధమైన చర్యలు తీసుకున్నారు? ఏ విధమైన చర్యలు తీసుకోకుండా 8 నెలలు నుంచి తాత్సారం చేసి ఇవాళ రైతులను వాళ్ల దురదృష్టానికి వదిలి వేసి వారికి ఎవ్వరు కూడా ఏమీ చేయలేదు. ఎస్.ఇ.కానీ, సి.ఇ.

కానీ స్పాట్‌కు ఈ నాటి వరకు కూడా వెళ్లి చూసిన పాపాన పోలేదు. అసెంబ్లీలో చర్చ వచ్చింది. మంత్రిగారు హామీ ఇచ్చారు. అక్కడకు వెళ్లి చూడాలనె ఇంగిత జ్ఞానం ఒక్క అధికారికి కూడా లేకుండా పోయింది. కనీసం వాళ్లలో సరైన జ్ఞానం వచ్చేలాగా వాళ్లలో రెస్పాన్సిబులిటీని టెకప్ చేసే దానికి ఎవరు బాధ్యత తీసుకుంటారు? దయచేసి మంత్రిగారు స్వయంగా బాధ్యత తీసుకుని ఉన్నతమైన అధికారిని దానికి ఇన్‌ఛార్జ్‌గా వేసి వాటిని అమలుజరిపేలా చేయాలి. అక్కడ ఒక మెకానికల్ ఇంజనీర్‌ను ఎస్.ఇ.గా వేస్తే బాగుంటుంది. అక్కడ వాళ్లకు అసలు గ్రాయెన్స్ అంటే తెలియదు. రివర్ అంటే తెలియదు. ఆఫీసు నుంచి బైటకు రాని పరిస్థితులలో వున్నారు. వాటన్నిటిని చెక్ చేసి మే నెలలో పూర్తి చేసి మొత్తం అందరికి వాటర్ సప్లయ్ చేయడానికి చర్య తీసుకుంటారా?

శ్రీ కె.ఇ. ప్రభాకర్:- అధ్యక్షా, నేను ఇప్పుడే చెప్పడం జరిగింది. దాదాపుగా ఆయకట్టు క్రింద 21,800 ఎకరాలు సాగయ్యే పరిస్థితి వుంటే ఈ పనులు చేపట్టడం వలన ఇప్పటికి 19,000 ఎకరాలకు నీరు అందించగలుగుతున్నాము. గత శాసన సభలో సభ్యుల కోరిక మేరకు రూ. 17.63 లక్షలు శాంక్షన్ చేయడం జరిగింది. కేవలం 4 గ్రాయెన్స్ మనం పునరుద్ధరించవలసిన అవసరం వున్నది. అవి కూడా 85 శాతం, లేదా 90 శాతం వర్క్స్ పూర్తి కావస్తున్నాయి. ఈ సీజన్ లోపల పూర్తి చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## జీరో అవర్

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి(మడకసిర):- అధ్యక్షా, ఇది హెల్త్ మినిష్టర్‌గారికి సంబంధించినది. గత 5, 6 సంవత్సరాలుగా అనంతపురం జిల్లాలో ఈ సీజన్‌లో విషజ్వరాలు వస్తూ వుంటాయి. ముఖ్యంగా మడకసిర, రోళ్లగలి మండలాల్లో ప్రతి సంవత్సరం చాలా మంది బీద వాళ్లు ఈ విష జ్వరాలతో చనిపోతూ వున్నారు. ఈ సంవత్సరం కూడా మనూయ గ్రామానికి సంబంధించిన సంజీవప్ప, ఉప్పార్లపల్లి గ్రామానికి చెందిన శివమ్మ, బత్తనహళ్లి గ్రామానికి సంబంధించిన బోయ లక్ష్మప్ప ఇలా ఇంకా కొంత మంది చనిపోయారు. గత సంవత్సరం కూడా ఈ విష జ్వరాలతో 8 మంది చనిపోవడం జరిగింది. అక్కడ ప్రివెంట్వి మెజర్స్ తీసుకోడంలో డిపార్ట్‌మెంట్ టోటల్‌గా ఫెయిల్ అయింది. అధికారులు ఆ వ్యాధి సోకిన తరువాత అక్కడకు వెళ్లడం మినహాయిస్తే ఈ సీజన్‌లోవస్తుందని ముందుగా జాగ్రత్తలు తీసుకోవడం లేదు. ఈ సీజన్‌లో వస్తుందనేది రికార్డెడ్. గత 5, 6 సంవత్సరాలు ఈ సీజన్‌లో జ్వరాలు వస్తున్నా ఏ విధమైన మెజర్స్ తీసుకోవడం లేదు. చివరకు ఫ్యూమికేషన్ కూడా చేయడం లేదు. అక్కడ దోమలు రాకుండా చూడడం అనే చిన్న పని కూడా చేయలేని పరిస్థితి వున్నది. అంతేగాకుండా గత సంవత్సరం అక్కడ డిస్పోజబుల్ సిరెంజ్ లేదు. టెస్ట్‌లకు కావలసిన సౌకర్యాలు లేవని అంటే నేను ఒక లక్ష రూపాయలు వాలంటీర్ ఆర్గనైజేషన్ ద్వారా ఆ డిపార్ట్‌మెంట్‌కు ఇప్పించడం జరిగింది. బీదవాళ్లు, అట్టడుగు స్థాయికి సంబంధించిన చాలా మందికి వ్యాధి సోకుతూ వుంటే బెంగుళూరు, తుంకూరులలోని ప్రైవేట్ హాస్పిటల్స్‌కు వెడుతున్నారు. అందుచేత మడకసిరలో దాదాపు ఒకటిన్నర కోటి రూపాయలు ఖర్చు పెట్టిన వైద్య విధాన పరిషత్‌కు సంబంధించిన హాస్పటల్ వున్నది. అక్కడ ఏడుగురు డాక్టర్స్ వుండవలసి వుంటే ఒక్క డాక్టర్ కూడా లేరు. అక్కడ ఆ లాట్‌లో చివరకు రక్త పరీక్ష చేయడానికి కావలసిన సౌకర్యాలు కూడా లేవు. అంత భయంకరంగా వున్నది. అక్కడకు వచ్చిన అధికారులు దోమతెరలు కట్టుకొమ్మి చెబుతున్నారు. దోమతెరలు అందరు కట్టుకోగలరా? అక్కడ పగటి పూట కరెంటు వుండదు కాబట్టి రాత్రిపూట మోటార్లు వేసుకోడానికి పొలాలకు వెళ్లాలి. వాళ్లు ఏ విధంగా దోమతెరలు వాడగలరు? ఇది చాలా భయంకరంగా వున్నది. ఇప్పటికే దాదాపు అయిదుగురు చనిపోయారు. నేను అడిగేది ఏమిటంటే ఇది నోట్ చేసుకుంటామనేది గాకుండా దయచేసి రెండు విషయాలు మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. ప్రివెంట్వి మెజర్స్ తీసుకోవడంలో ఫెయిల్ అయ్యారు. ఇలాంటి వారి మీద చర్య తీసుకుంటారా? అక్కడ భవిష్యత్తులో ఏ మరణాలు జరగకుండా చర్యలు తీసుకుంటారా? అక్కడ కేవలం హాస్పిటల్ భవనం మాత్రమే వున్నది. కానీ డాక్టర్స్ లేరు. క్వాలిఫైడ్ డాక్టరుని వేయాలి.

డా. ఎన్. జనార్థనరెడ్డి:- రఘువీరారెడ్డిగారు చెప్పినది నోట్ చేసుకున్నాను. వారు చెప్పిన విషయాలన్నిటిని కూడా పరిశీలించి అందరికి ఆరోగ్యం కల్పించడానికి అన్ని చర్యలు సత్వరమే చేపడతాము.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- అక్కడ జనం చచ్చిపోతున్నారు. నోట్ చేసుకోవడమనేది గాకుండా సమధానం చెప్పండి.

మేడమ్ స్పీకర్:- జీరో అవర్‌లో సమధానం ఎలా వస్తుంది?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- నిన్న సమాధానం చెప్పారు మేడమ్. ముగ్గురు మంత్రులు సమాధానం చెప్పారు. ప్రభుత్వానికి ఇంత ఉదాసీన వైఖరి పనికి రాదు. హైదరాబాద్ నుంచి ఒక టీమును పంపిస్తామని చెప్పండి.

మేడమ్ స్పీకర్:- చర్యలు తీసుకుంటామని చెప్పారు గదా. కూర్చోండి.

ఉ.10.30

శ్రీ కె. సత్యనారాయణ(సంగారెడ్డి): మన రాష్ట్ర రాజధానికి రెండు వైపులా నేషనల్ హైవే 9 ఉంది. బాంబే నుండి వస్తుంది. విశాఖపట్టణం వరకూ వెళుతుంది. ఒకవైపు అన్ని రకాల డెవలప్‌మెంట్ అభివృద్ధి జరుగుతోంది. హైదరాబాద్‌కి పూనా వైపునుండి వస్తున్న రోడ్డుపై చాలా ట్రాఫిక్ ఉంటుంది. యాక్సిడెంట్లు కూడా జరుగుతూ ఉన్నాయి. గతంలో ఉన్న మంత్రిగారికి సభద్వారా తెలియచేయడం జరిగింది. వెంటనే దీనికి చర్య తీసుకోవాలి, డెవలప్ చేయాలని ఎన్నోసార్లు చెప్పినా ఆ రోడ్డు మీద ఏ రకమయిన చర్యా లేదు. రోడ్డును వైడనింగ్ చేయాలి. దాని మీద చర్య లేదు. ముఖ్యం కాని రోడ్లను చాలా డెవలప్‌చేస్తూ వెడల్పుచేస్తూ అభివృద్ధి చేస్తున్నారు. ఎన్.హెచ్.9 బాంబే జాతీయ రహదారి దాని మీద ఏ చర్య తీసుకోవడం లేదు. దీనివల్ల పబ్లిక్‌కు చాలా ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. చాలా మంది మంత్రులు ఆ ప్రాంతానికి వచ్చినప్పుడు అంటే సంగారెడ్డి, మెదక్‌కువచ్చినప్పుడు వారు చూస్తూనే ఉన్నారు. వారందరికి తెలుసు. ఎన్నో గుంటలున్న ఆ రోడ్డును డెవలప్ చేయవలసిన అవసరం ఉంది. తద్వారా ఈనాడు అక్కడ యాక్సిడెంట్స్‌ద్వారా చనిపోకుండా చాలా మందిని కాపాడినవారమువుతాము. నేను తమ ద్వారా మంత్రిగారిని కోరేదేమంటే, ఈ రోడ్డును వైడెనింగ్, ఫోర్‌వేస్ రోడ్డు చేయడానికిగాను వెంటనే చర్యలు చేపట్టాలని తద్వారా ట్రాఫిక్‌ను నిరోధించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. చంద్రశేఖరరెడ్డి: గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. రోడ్లు, భవనాలశాఖామాత్యులకు పాసాన్ చేస్తాను. వారు చర్య తీసుకుంటారు.

جناب اکبرالدین اویسی - محترمہ اسپیکر صاحبہ میں یہ کہنا چاہتا ہوں کہ میرے حلقہ چندرائن گٹہ کے اندر بارکس میں ایک گورنمنٹ ہاسپٹل ہے اس ہاسپٹل کے اندر نہ دوائیاں ہیں اور نہ ہی ڈاکٹرس ہیں- اس کے علاوہ وہاں پر نہ میڈیکل آلات ہیں اور نہ ہی کوئی kids دیئے جارہے ہیں- یہ 24 beds کا ہاسپٹل ہے- یہاں پر کئی out patients and in patients مریض رہتے ہیں- ڈاکٹرس کی کمی کی وجہ سے یہ ہاسپٹل صحیح طریقہ سے کام نہیں کررہا ہے- اس ہاسپٹل میں دوائیاں نہیں ہیں، ڈاکٹرس نہیں ہیں ایکسرے مشین نہیں ہیں اسی طریقہ سے میڈیکل instruments نہیں ہیں- میں وزیر صحت وطبابت سے مطالبہ کرتا ہوں کہ فوری اس ہاسپٹل میں ڈاکٹرس اور دوائیاں فراہم کی جائیں اور دوسری میڈیکل facilities فراہم کی جائے اور میں خواہش کرتا ہوں کہ وزیر صحت وطبابت میرے ساتھ چلیں اور اس ہاسپٹل کا معائنہ کریں -

SRI N. JANARDHAN REDDY: I have noted down whatever the Hon'ble Members has said and I will take necessary action.

శ్రీ నోముల నర్సింహయ్యః ఇది నా నక్రేకల్ నియోజకవర్గానికి సంబంధించింది. చదువులతల్లి సరస్వతికి వివక్షత చూపుతున్న విషయం. ఎన్ని సార్లు చెప్పినా వినడం లేదు. అందుకు తమరే నా రెస్క్యూకి రావాలి. నేను ఏ రకమయిన ఆందోళన చేయాలి. మొత్తం రాష్ట్రంలోఏ నియోజకవర్గంలో అసలు ప్రభుత్వ కళాశాలలు ఉండవో అక్కడ జూనియర్ కళాశాలలు ఇవ్వాలని చెప్పాము. అలా చూసినట్లయితే మా నియోజకవర్గానికి టాప్ ప్రియారిటి వస్తుంది. దీనిని నేను ఎన్నోసార్లు హైయ్యర్ ఎడ్యుకేషన్ మినిస్టర్, తరువాత ముఖ్యమంత్రిగారికి చెప్పాము. ఎవరూ కరుణించడం లేదు. వెనకబడిన ప్రాంతాలలో విద్యకు అనేక రకాల ప్రాధాన్యతలు ఇస్తామన్నారు. మాది వెనకబడిన ప్రాంతము. ఏ రకమయిన అభివృద్ధిలేని ప్రాంతము. పాలకుల పుణ్యం, మా పుణ్యం కాదు. అనేక రకాల ఉద్యమాలు చేసినా వారికి చెవికి ఎక్కలేదు. దయచేసి ఈ విషయాన్ని గమనించాలని కోరుతున్నాను.

శ్రీ కరణం రామచంద్రారావుః సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. ఈ సారి ఇచ్చేకళాశాలల్లో తప్పకుండా పరిశీలిస్తాము.

శ్రీ కె. మోహనరావు(పాతపట్నం): ఇది పంచాయితీశాఖామాత్యులకు సంబంధించింది. శ్రీకాకుళం జిల్లా పాతపట్టణం నియోజకవర్గం సున్నాపురం గ్రామం, మిలియకుట్టి మండలం, గిరిభద్ర గ్రామంలో వాటర్‌షెడ్ పనులు జరుగుతున్నా ఇక్కడ ఉన్న అధికారులు అక్కడున్న ప్రజాప్రతినిధులకు తెలియకుండా కొంత మంది వ్యక్తులతో కలిసి నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు నా దృష్టికి వచ్చింది. దయచేసి మంత్రిగారు దీని మీద స్పెసిఫిక్ ఎంక్వయిరీ చేసి, దోషుల మీద తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డిః గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ బి. రాజయ్య(పరకాల): నా నియోజకవర్గంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉంది. రెండు సంవత్సరాల నుండి వర్షాలు లేక చెఱువులు ఎండిపోవడం జరిగింది. ఈ సంవత్సరం పూర్తిగా వర్షాకాలంలో ఏ మాత్రం చెఱువులు నిండక నీటి ఎద్దడితో ప్రజలందరూ తల్లడిల్లడం జరుగుతోంది. నాయిన్‌పాక, నవాబ్‌పేట, గరిమెళ్లపల్లి, వెల్లాల, రూపిరెడ్డిపల్లి, చెల్లాపురం, రేగొండ, కొంపల్లి, పుల్లురామాయపల్లి, టేకుమట్ల, మొగులపల్లి ఈ గ్రామాలలో మంచినీటి పథకాలు చేపట్టక 1996.97 లో వరంగల్ జిల్లాకు ముఖ్యమంత్రిగారు విచ్చేసిన సంధర్భంగా రు.100 కోట్లు ఇచ్చిన దానిలో కొని కార్యక్రమాలు మాత్రం పరకాల నియోజకవర్గంలో చేపట్టడం జరిగింది. చాలా గ్రామాలలో పథకాలు లేక నీరు భూమిలోపల ఇంకిపోవడంవల్ల, బావులు ఎండిపోయి గడ్డి మొలచిన పరిస్థితి ఏర్పడింది. ఈనాడు నీరు గురించి ప్రజలు విలవిలలాడుతున్నారు. వేరే బావుల వద్దకువెళ్లి బళ్లద్వారా నీరు తెస్తున్నారు. పంచాయితీరాజ్, భారీ నీటిపారుదల శాఖామంత్రులను తమ ద్వారా కోరేదేమంటే డిబియం 15, 16, 31, 38 ద్వారా చలివాగులో నీటిని వదిలితే ఆ గ్రామాలకు నీరు వస్తుంది. చలివాగు ప్రాజెక్ట్ ఉంది. కాలువల ద్వారా వదిలితే అన్ని గ్రామాలకు నీరువచ్చి మంచి నీటి ఇబ్బంది లేకుండా ఉంటుంది.

శ్రీ కడియం శ్రీహరిః గౌరవసభ్యులు చేసిన సూచనలను నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా పరిశీలిస్తాము.

ఉ.10.40

శ్రీమతి పి.జె. అమృతకుమారి(పాలకొండ)ః అధ్యక్షా, ఇది ఆర్ అండ్ బి శాఖకు సంబంధించింది. శ్రీకాకుళం జిల్లాలో నా నియోజకవర్గానికి సంబంధించి షుమారు 40,000 జనాభా కలిగిన పాలకొండ చాలా పురాతన మయినది. ఇది డివిజినల్ హెడ్‌క్వార్టర్స్. ఇక్కడ బస్‌డిపో కూడా ఉంది. అనేకమయిన గ్రామాలకు కేంద్రస్థానం. వచ్చేపోయే ప్రజలతో ఆర్ అండ్ బి రోడ్డు రద్దీగా ఉంటుంది. ఈ పాలకొండ పట్టణం పార్వతీపురం నుండి శ్రీకాకుళం వెళ్లే రహదారిగా ఉండి ఇది పురాతన పట్టణంగా ఉంది. రోడ్డు వెడల్పు చాలా తక్కువగా ఉండడంవల్ల నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతూ ఉంటుంది. ప్రమాదాలు జరుగుతూ ఉన్నాయి. ఈ ట్రాఫిక్ జామ్‌ను తొలగించడానికి, ప్రమాదాలు నిరోధించడానికి అక్కడ బైపాస్ రోడ్డు అవసరం. ఇంతవరకూ ప్రభుత్వం ఆ విషయాలు పట్టించుకోలేదు. ఇప్పుడయినా ప్రభుత్వం స్పందించి అక్కడ త్వరితగతిన బైపాస్ రోడ్డు ఏర్పాటు చేసి ఈ ప్రమాదాలు, ట్రాఫిక్ జామ్‌లను నివారించాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావుః అమృతకుమారిగారు అడిగింది క్వశ్చన్ రూపంలో రేపు శాసనసభలో వస్తుంది. అప్పుడు వివరంగా చెబుతాను.

## అర్జీల సమర్పణ

శ్రీమతి వి. సునితాలక్ష్మారెడ్డిః ఆక్నూర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ వారి తల్లిగారికి రక్తం అవసరమయితే ఆ స్కూల్ విద్యార్థులతో రక్తం తీసుకున్న పిటీషన్ తమకు పంపిస్తున్నాను.

(గౌరవ సభాపతికి అర్జీని సమర్పించారు)

డా. కె. లక్ష్మణ్(ముషీరాబాద్)ః రాష్ట్ర వ్యాప్తంగా క్షవర వృత్తిని చేస్తున్న నాయి బ్రాహ్మలు దేవాలయాల్లో కళ్యాణకట్టల మీద పని చేస్తున్నవారు చాలా మంది ఉన్నారు. వారిని పూర్తి స్థాయి ఉద్యోగులుగా పరిగణించాలని కోరుతూ పిటీషన్‌ను పంపుతున్నాను.

(గౌరవ సభాపతికి అర్జీని సమర్పించారు)

శ్రీ సున్నం రాజయ్యః సదానంద మాదిగఅనే యువకుడిని హైదరాబాద్ నగరంలో బాలానగర్ పరిధిలో కుత్బుల్లాపూర్ ప్రాంతంలో మున్సిపల్ పరిధిలో కిడ్నాప్ చేశారు. సంవత్సరం అయినా ఇంతవరకూ కేసు దర్యాప్తు కాలేదు. సిబిఐకి అప్పచెప్పాలని కోరుతూ పిటీషన్‌ను తమకు పంపుతున్నాను.

(గౌరవ సభాపతికి అర్జీని సమర్పించారు)

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి(వెంకటగిరి)ః వెంకటాపురం నియోజకవర్గంలో సైదాపూర్ మండలంలో గిద్దలూరు గ్రామంలో పెద్దచెరువుగండ్ల పనిలో అవకతవకల గురించి చెబుతున్నాను. ఈ పిటీషన్‌ను తమకు పంపుతున్నాను.

(గౌరవ సభాపతికి అర్జీని సమర్పించారు)

## సంతాప ప్రతిపాదన

## ఆంధ్రప్రదేశ్‌శాసనసభ  మాజీ సభ్యులు శ్రీ కొత్త రామచంద్రరావుగారి మృతిపట్ల

మేడమ్ స్పీకర్ః

> ''ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభా సభ్యులు శ్రీ కొత్త రామచంద్రరావుగారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తపరుస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నది.''

శ్రీ కొత్త రామచంద్రరావుగారు 1989.94 సంవత్సరాలలో మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంకు శాసనసభా సభ్యునగా ప్రాతినిధ్యం వహించారు.  వీరు సింగాయపల్లి సర్పంచ్‌గా, కొల్లాపూర్ సమితి అధ్యక్షునిగా, రాష్ట్ర పంచాయితీరాజ్ ఛాంబర్ ఛైర్మన్‌గా పని చేశారు.  వీరు శాసనసభా సభ్యునిగా మరియు శాసనసభ అంచనాల సమితి ఛైర్మన్‌గా సమావేశాలలో చాలా చురుకుగా పాల్గొనేవారు.  వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.

వీరు 2002, మార్చి 13వ తేదీన మరణించారు.  వీరి వయస్సు 65 సంవత్సరాలు.

వీరి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, రెండు నిమిషాలపాటు మౌనం పాటిద్దాము.

( సభ రెండు నిమిషాల పాటు మౌనం పాటించింది )

MADAM SPEAKER:  Now tea break for ten minues.

(The House then adjourned at 10.44 a.m. for ten minutes for tea break)

(తేనీటి విరామం తరువాత సభ తిరిగి గం. 11.04 ని.లకు సమావేశమైంది.)

( గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

MR. DEPUTY SPEAKER: All Papers are deemed to have been laid on the Table of the House.

## సభాసమక్షములో ఉంచిన పత్రములు

1.41st & 42nd Annual Report and Accounts of A.P. State Warehousing Corpn., for 98-99 & 99-00:

"A copy in each of the 41st and 42nd Annual Report and Accounts of Andhra Pradesh State Warehousing Corporation for the years 1998-99 and 1999-2000 respectively, in compliance with Section 31 (11) of the Warehousing Corporation Act, 1962."

2. Amendments to the A.P. Co-operative Societies Rules, 1964:

" A copy in each of G.O.Ms.No.15, Agricuslture and Cooperation (Coop.IV) Department, dt.15.1.2002 and G.O. Ms.No.37, Agricuslture and Cooperation (Coop.IV) Department, dt.28.1.2002 with which certain amendments to the Andhra Pradesh Cooperative Societies Rules, 1964 were issued, as required under Section 130 (2) of Andhra Pradesh Cooperative Societies Act, 1964."

**2002 – 2003 సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన**

**అభ్యర్థన నెం . LI (51) – శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానములు, పర్యావరణం**

**అభ్యర్థన నెం . XLVIII(48) – చిన్నతరహా నీటిపారుదల**

**అభ్యర్థన నెం . XLVI (46) – పెద్దతరహా నీటిపారుదల, మురుగునీటి పారుదల వరద నియంత్రణ**

**అభ్యర్థన నెం . XLVII (47) – మధ్యతరహా నీటి పారుదల**

**అభ్యర్థన నెం . XLIX (49) – విద్యుచ్ఛక్తి అభివృద్ధి**

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి :- అధ్యక్షా, పవర్ డిమాండు పైన మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, తిండి, నీరు, గృహం తర్వాత అతి ముఖ్యమైన అంశం విద్యుచ్ఛక్తి. ఏప్రిల్ మాసం వస్తోందంటే "ఏప్రిల్ ఫూల్స్ డే " వస్తుంది. మరి మీరు విద్యుత్తు ఛార్జీలు పెంచడానికి మీరు పూర్తిగా సిద్ధం చేశారు.

అధ్యక్షా, గత 3 సంవత్సరాల నుంచి డ్రౌట్ తీవ్రంగా ఉంది. ఈ సంవత్సరం అయితే 911 మండలాల్లో డ్రౌట్ సివియర్‌గా ఉందని ప్రభుత్వమే నివేదిక ఇచ్చింది. దీని వల్ల రైతులు విపరీతమైన ఇబ్బందుల పాలై, పండించిన దానికి సరైన రేటు రాని పరిస్థితిలో విపరీతమైన నష్టాలకు గురై ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులలో ఉండగా మరి ప్రభుత్వం పవర్ టారిఫ్ హైక్‌ను ప్రతిపాదిస్తోంది. ట్రన్స్‌కో ప్రతిపాదిస్తోంది. ఇది చాలా శోచనీయం.

అధ్యక్షా, ఒక మారు గమనిస్తే, 1999 ఎలక్షన్సులో వ్యవసాయ పంపుసెట్టుకు మొత్తం రూ. 450 సంవత్సరానికి కడుతూ వుంటే, ఇప్పుడది రూ.825 అయింది. మరొక రూ.75 పెంచడానికి ఇప్పుడు ప్రపోజల్సు పెడుతున్నారు. అంటే 1999 నుంచి ఎలక్షన్సు అయ్యాక, ఎమ్మెల్యేలం అయినాక, ఇప్పటికి ఎన్‌హేన్సుమెంటుతో కలిపి 3 హెచ్‌పి కి 82.6 శాతం హైక్ చేయడం జరిగింది. 5 హెచ్‌పి కి వస్తే, దగ్గర దగ్గరగా 1989 నుంచి ఎన్‌హేన్సుమెంటుతో కలిపి ఇప్పటికి 70 శాతం హైక్ అవుతోంది. కేవలం ఒక రూ.1,250 నుంచి ప్రపోజల్సు రూ.2,125కి పెంచారు. ఎల్‌టి కనెక్షన్సు కమర్షియల్ 1994లో గమనిస్తే, 0 నుంచి 50 యూనిట్సుకు 70 పైసలు, 500 యూనిట్సు పైన రూ.1.45 కడుతున్నాం. ఇప్పుడు ప్రతిపాదించింది 0 నుంచి 50 యూనిట్సుకు రూ.1.45 అయింది. అప్పటి హయ్యస్టు శ్లాబ్ ఇప్పుడు లోయస్టు అయింది. 400 యూనిట్సుకి రూ.5.95 ప్రపోజల్సు పంపించారు. ఎల్‌టి నాన్ డొమెస్టిక్‌కి చేశారు. ఇది చాలా దారుణమైన విషయం. 0 నుంచి 100 యూనిట్సుకు రూ.3.40 ఉండేది రూ.3.90 చేస్తున్నారు. 101 నుంచి 200 యూనిట్సుకు ఆల్‌రెడీ రూ.6.65 ఉంది. దీనిని రూ.7.55కు పెంచుతున్నారు. ఇది చాలా దారుణం. మంత్రిగారు, ముఖ్యమంత్రి గార్ల స్టేట్‌మెంట్సు చూస్తే అది నిజమో, సత్యదూరమో వారే చెప్పాలి. ఈ సంవత్సరాంతానికి ఈ రాష్ట్రంలో ఎక్సెస్ పవర్ ఉంటుందని చెప్పడం జరిగింది. మీరొక పక్క గ్రామాలకు 24 గంటలూ పవర్ ఇస్తామని అంటున్నారు. అగ్రికల్చర్‌కు మాత్రం 9 గంటల పైన ఒక్క నిముషం కూడా ఇవ్వరని చెబుతున్నారు. ఇది దారుణమైన విషయం. ఎందుకంటే ఎక్కువ డబ్బు డొమెస్టిక్, నాన్ డొమెస్టిక్ ఇండస్ట్రీస్ నుంచి వస్తున్నాయి కాబట్టి 24 గంటలు గ్రామాలకు ఇస్తామని ప్రొడక్టివ్ యాక్టివిటీ ఏదయితే అగ్రికల్చర్‌కు వాడుతున్నారో వాటికి కేవలం 9 గంటలు ఇస్తామని అంటే అగ్రికల్చరిస్టు ఈ రాష్ట్రంలో ఏం పాపం చేసుకున్నాడు? ఒకమారు ఎకనామిక్ సర్వేలో క్లియర్‌గా ఉంది. 1983-84లో టోటల్ ఇరిగేషను 39 లక్షల 6 వేల హెక్టార్లు ఉండేది. దానిలో మేజర్, మీడియం కెనాల్సు కింద 18.39 లక్షల హెక్టార్సు ఉండేది. ట్యూబ్‌వెల్సు కింద 8 లక్షల, 37 వేల హెక్టార్లుండేది.
ఉ.11.10

అధ్యక్షా, 2000-01 సంవత్సరం తీసుకొంటే, 45 లక్షల 28 వేల హెకార్లు ఇరిగేషన్‌లో ఉంటే, అందులో మేజర్ అండ్ మైనర్ ఇరిగేష్ కెనాల్స్ క్రింద కేవలం 16.49 లక్షల హెక్టార్లు ఉంది. అంటే, ఈ 17,18 సంవత్సరాల్లో 8 వేల కోట్ల రూ.లు ఖర్చు పెట్టిన తరువాత 1.9 లక్షల హెక్టార్ల ఇరిగేషన్ తగ్గింది. రెండవది, నీరు-మీరు క్రింద ఆరేడు వందల కోట్ల రూ.లు పెట్టామని, నాబార్డు నుండి డబ్బులు తీసుకొని వచ్చామని, ఆర్ఐడిఎఫ్ క్రింద డబ్బులు పెట్టామని మీరు చాల ఘనంగా చెప్పుకుంటున్నారు. 1983-84 లో 10.87 లక్షల హెక్టార్లు ఇరిగేషన్ క్రింద ఉంటే, గత సంవత్సరానికి అది 7.27 లక్షల హెక్టార్లు అంటే, 3 లక్షల 60 వేల హెక్టార్లు తగ్గింది ట్యాంక్స్ క్రింద . అదే విధంగా వెల్స్ చూసుకొంటే, వెల్స్ క్రింద 8 లక్షల 37 వేల హెకార్లు ఉంటే, ఇప్పుడు 19.54 లక్షల హెక్టార్లు అయింది. అంటే 11.17 లక్షల హెక్టార్లు పెరిగింది. ఇందులో మనం ఏమి రైతులకు సబ్సిడీ ఇవ్వడం లేదు. రైతే తన స్వంతంగా బావి త్రవ్వుకొనో , బోరు వేసుకొనో చేస్తున్నాడు. దాదాపు లక్ష రూపాయాల వరకు ఖర్చు పెట్టి చేస్తుంటే ప్రభుత్వం వాటిని చూసుకోవలసిన అవసరం ఉంది. Thirty per cent of our G.D.P. is from our agricultue. ముందర

18.21 లక్షల మోటార్లు ఉంటే, రెగ్యులరైజేషన్ క్రింద 2.57 లక్షల మోటార్లు ఇచ్చారు. అధ్యక్షా, ఇది ఎంత దారుణం అంటే ఒక హార్స్ పవర్‌కు 1200 రూ.లు . మెటీరియల్‌ను రైతులనే కొనుక్కోమన్నారు. ఒక్కొక్క పోల్‌కు 6500 రూ.లు అవుతుంది. అంటే మొత్తం 2.57 లక్షల మోటార్లకు విద్యుత్ కనెక్షన్ పొందాలంటే అంత పెట్టుబడి పెట్టే పరిస్థితిలో రైతు లేడు . నేను ఒక్క ప్రశ్న అడుగుతున్నాను. రైతు ఆరు, ఆరున్నర వేల రూ.ల ఖర్చు పెట్టి మెటీరియల్ కొనుక్కొని కనెక్షన్ తీసుకొంటే, ఆ మెటీరియల్ అతనికి చెందుతుందా లేక ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్‌కు చెందుతుందా అనేది మంత్రిగారు చెప్పవలసిన అవసరం ఉంది.

అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి స్టేట్‌మెంట్‌ను ఈ మధ్యనే చూడటం జరిగింది. C.M. to give more powers to Ministers అని అందులో చెప్పబడింది. మీరు మినిస్టర్స్‌కు ఎక్కువ పవర్స్ ఇచ్చినా, ఇవ్వకపోయినా మా కొంపలేవీ మునిగిపోవు కాని, దయచేసి రైతులకు మీరు ఎక్కువ పవర్ ఇవ్వవలసిన అవసరం ఉంది. రైతుల్ని కాపాడవలసిన అవసరం ఉంది. దయచేసి దీని గురించి ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరుతున్నాను.

అధ్యక్షా, రైతులకు కనీసం 18 గంటలపాటు అయినా కరెంట్ సప్లయ్ చేయాలి. ఈ సంవత్సరం చివరికల్లా ఎక్సెసెస్ పవర్ వస్తుందంటున్నారు. కాని గ్రామాల్లో లో-ఓల్టేజ్ ప్రాబ్లమ్ విపరీతంగా ఉంది. దానికి కారణం కూడ ఈ ప్రభుత్వమే. మీరు రోజుకి 9 గంటలపాటే కరెంట్ ఇస్తుండటం వల్ల ఒక ట్రాన్స్‌ఫార్మర్ క్రింద ఉండే మోటార్లు అన్నింటిని ఒకేసారి ఆన్ చేయడం వల్ల లోడ్ ఎక్కువ అయి, లో-ఓల్టేజ్ ప్రాబ్లమ్ వచ్చి, మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయి. కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను రీప్లేస్ చేసుకోవడానికి గాను ఆ ట్రాన్స్‌ఫార్మర్ క్రింద మోటార్లు పెట్టుకున్న రైతులు కనీసం ఒక్కొక్కరు రెండు నుండి మూడు వేల రూ.లు ఖర్చు పెట్టుకోవలసి వస్తున్నది. నేను లాస్ట్‌టైమ్ కూడ ట్రాన్స్‌ఫార్మర్, మోటార్లు కాలిపోయినపుడు చెప్పాను ఇన్స్యూరెన్స్ గురించి. మీరు ఎందుకు దాని గురించి ఆలోచించరు? ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయినపుడు సంబంధిత రైతులు కొంత అమౌంట్, ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్ కొంత అమౌంట్ ఖర్చు పెట్టుకొనే విధంగా ఒక ఇన్స్యూరెన్స్ స్కీమ్‌ను పెడితే బాగుంటుంది.

కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను 48 గంటల్లోనే మేము రీప్లేస్ చేస్తామని మీరు గట్టిగా అంటున్నారు. అటువంటప్పుడు మీరు రిటన్‌గా కంప్లీయంట్ తీసుకోండి. మీరు 48 గంటల్లో ట్రాన్స్‌ఫార్మర్ రీప్లేస్ చేయకపోతే రైతుకు మీరు కాంపన్‌సేషన్ ఇచ్చే దానికి రెడీగా ఉన్నారా? కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ క్రింద ఎవరెవరి భూములున్నాయో, ఆ రైతులందరికీ మీరు 48 గంటల్లో ట్రాన్స్‌ఫార్మర్స్ రీప్లేస్ చేయకపోతే రోజుకు 500 రూ.ల చొప్పున జరిమానా మాదిరిగా కడతామని మీరు ఒక జి.ఓ. జారీ చేయండి.

అధ్యక్షా, ఇక రూరల్ ఎలక్ట్రిఫికేషన్ విషయానికి వస్తే, 2001-02 లో 1000 హ్యామ్‌లెట్స్, హ్యాబిటేషన్స్ ఎలక్ట్రిఫై చేయాలని మీరు టార్గెట్‌గా పెట్టుకొంటే, అందులో జనవరి వరకు కేవలం 214 హ్యామ్‌లెట్స్ మాత్రమే ఎలక్ట్రిఫై అయ్యాయి. అంటే కేవలం 21 పర్సెంట్ మాత్రమే మీరు కవర్ చేశారు. ఇప్పుడు మార్చి చివరకు వచ్చాం . కాబట్టి ఇప్పటి వరకు ఎన్ని చేశారు ఇంకా? రెండు వేల దళిత వాడలు, రెండు వేల వీకర్ సెక్షన్స్ కాలనీలను ఎలక్ట్రిఫై చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లుగా మీరు బడ్జెట్‌లో చెప్పారు. అందులో 422 దళిత వాడల్ని, 529 వీకర్ సెక్షన్స్ కాలనీలను మాత్రమే ఇప్పటి వరకు ఎలక్ట్రిఫై చేశారు . అంటే కేవలం 25, 26 శాతం మాత్రమే జనవరి కల్లా ఎలక్ట్రిఫై చేశారు. ఇప్పటి వరకు ఎంత చేశారు? నిన్ననే మినిస్టర్‌గారి స్టేట్‌మెంట్‌లో ఇచ్చినట్లుగా ఉంది. 5100 దళిత వాడలకు 500 కోట్ల రూ.లను ఖర్చు పెట్టి, మేము పవర్ ఇస్తామని చెప్పారు. దాని గురించి బడ్జెట్‌లో ఎక్కడా కనిపించడం లేదు. ఎస్.సి. యాక్షన్ ప్లాన్‌లో కేవలం 40 కోట్ల రూ.లు మాత్రమే కనిపిస్తున్నది. మరి వారు ఏమైనా సెపరేట్‌గా ఫండ్స్ తెస్తారో ఏమో నాకు తెలియదు. మరొకటి, ప్రతి 100 యూనిట్లకుగాను 41 యూనిట్లకు మాత్రమే బిల్లింగ్ చేస్తున్నారు. దాంట్లో 25 పర్సెంట్ అగ్రికల్చర్ అని, మిగతా 34 పర్సెంట్ లైన్ లాసెస్ అని, తెఫ్ట్ అని, కమర్షియల్ లాసెస్ అని చెపుతున్నారు. వీటిలో 1 పర్సెంట్ అయినా సేవ్ చేయగల్గితే 80 కోట్ల రూ.ల వరకు సేవ్

చేసుకోవచ్చు . క్యాగ్ రిపోర్టులోనే ఉంది. దగ్గర దగ్గర 3040 కోట్ల రూ.ల దాకా సి. ఎ. కంటే ఎక్కువ లైన్ లాసెస్ అయిందని మనకు నష్టం వచ్చిందని చెప్పారు. పోయినసారి మంత్రిగారు మాట్లాడుతూ, లైన్ లాసెస్‌ను, ట్రాన్స్‌మిషన్ లాసెస్‌ను తగ్గించేందుకు గాను 9602 కోట్ల రూ.లు ఖర్చు పెడుతున్నామని చెప్పారు. లాస్ట్ టైమ్ ప్రొసీడింగ్‌లోనే ఉంది. తరువాత ఎనర్జీ ఆడిట్ అన్నారు. అగ్రికల్చర్‌తోబాటు లైన్ లాసెస్ కలిపి తక్కువ చూపిస్తున్నారని చెప్పి ఎనర్జీ ఆడిట్ సెల్‌ను పెట్టరు. ఇక్కడ కూడ నేను క్యాగ్ రిపోర్టు నుండే కోట్ చేస్తున్నాను. దీంట్లో కొన్ని మండలాల్లో మోటార్లు పెట్టి ఎంత ఎనర్జీ కంజంప్షన్ అవుతున్నది తెలుసుకోవడం జరిగింది. ఈ సాంపుల్ సర్వేలో కూడ ట్రాన్స్‌కో, జెన్‌కో ఎంత దారుణంగా విఫలమయిందో కూడ రిపోర్టులో చెప్పడం జరిగింది. సాంపుల్ సర్వే కూడ సక్రమంగా చేయలేని ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్‌ను మీరు నమ్ముకొని ఏ విధంగా పనిచేస్తారో మీకే తెలియాలి.

ఇంకొకటి అధ్యక్షా , 1994 సంవత్సరపు క్యాగ్ రిపోర్టు నుండి కోట్ చేస్తున్నాను. యారియర్స్ ఇన్ రెవెన్యూ రూ. 568.36 కోట్లు ఉంటే, 1999-2000 సంవత్సరం నాటికి అది 1366.75 కోట్ల రూ.లు అయింది. అంటే 140 టైమ్స్ ఎక్కువ యారియర్స్ మీరు కలెక్టు చేయాలి. మనం కట్టవలసిన డబ్బులు 1994 లో రూ. 1091.01 కోట్లు ఉంటే, 1998-99 సంవత్సరానికి రూ.4466.13 కోట్లు మీరు కట్టాలి. ట్రాన్స్‌కోకు, జెన్‌కోకు అప్పులు తెచ్చి ఇచ్చే దాంట్లో మాత్రం ప్రభుత్వం వెనుకాడటం లేదు.

ఉ.11.20

1994 నుంచి 1999 వరకు బోర్డ్ రు.10,121.65 కోట్ల అప్పులు తీసుకుంటే, జెన్కో, ట్రాన్స్కో ఫార్మ్ అయిన తరువాత కేవలం 14 మాసాలలో రు.6,223.38 కోట్ల అప్పులు తీసుకున్నాయట. దయచేసి ఈ విషయన్ని ఆలోచన చేసుకోవలసిన అవసరం వుంది. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ గురించి కూడా ఇందులో ఇచ్చారు. రు.418.00 అయ్యే ప్రాజక్ట్ ఇప్పుడు దగ్గర దగ్గరగా రు.2,482 కోట్లు అయింది. ఇది ఎంత దారుణమంటే, మెషినరీ కాని, ఇంకా దానికి అవసరమైనవి ముందరే కొంటే, దీని ఇంటరెస్టే రు.698.80 కోట్లు నష్టం వచ్చింది ప్రభుత్వానికి. రు.1032.21 కోట్ల మెటీరియల్ ముందరే కొనగా, ఇంటరెస్ట్ మాత్రం అంత నష్టం వచ్చింది అంటే, ఎలక్ట్రిసిటీ బోర్డ్ ఏ విధంగా పనిచేస్తున్నదో ఆలోచించుకోవలసిన అవసరం వుంది.

లాస్ట్ టైమ్ మంత్రిగారి ప్రొసీడింగ్స్‌లో వుంది. రైతులకు మేము రు.13,653 కోట్లను పోయిన 5 సంవత్సరాలలో సబ్సిడీగా ఇచ్చామని చెప్పారు. ఇది వాస్తవమా? ఎందుకంటే, కేవలం రైతులకే ఇచ్చారా? లేకపోతే ఇళ్లకు ఏదైతే సబ్సిడీ ఇస్తున్నారో, వీకర్ సెక్షన్స్ కాలనీస్‌కు ఇచ్చేది కూడా కలిపారా? అలాగే 9 'రెస్కో' లకు మనం తక్కువ రేట్లకు ఇస్తున్నాము. అది కూడా కలిపి సబ్సిడీ ఇచ్చారా, లేక రైతులకు సెపరేట్‌గా ఇచ్చారా? ఏ సంవత్సరంలో ఎంత ఇచ్చారో చెప్పవలసిన అవసరం వుంది.

పి.పి.ఎ. ల గురించి చాలా సార్లు డిస్కషన్ అయింది, ఆ డిటెయిల్స్‌లోకి పోవలసిన అవసరం లేదు. కాంగ్రెస్ పార్టీ తరపున మేము కేవలం రెవ్యూ అడిగాము. ముఖ్యమంత్రిగారు ప్రతి రోజూ పవర్‌ను రెవ్యూ చేస్తున్నామని అంటున్నారు. పవర్‌ను ప్రతి రోజూ రెవ్యూ చేస్తూ వుంటేనే ఇంత నష్టం వస్తోందంటే ఏ విధంగా ఇలా వస్తోందనేది మనం ఆలోచించుకోవచ్చు. ముఖ్యమంత్రిగారు 2 సంవత్సరాలలోనే క్యాబినెట్ పెర్‌ఫార్మెన్స్‌ను రెవ్యూ చేసి క్యాబినెట్‌ను మార్చారు. ఎం.ఎల్.ఎ.ల పెర్‌ఫార్మెన్స్‌ను రెవ్యూ చేస్తున్నారు, ప్రతి డిపార్ట్‌మెంట్‌నూ రెవ్యూ చేస్తున్నారు, వీడియో కాన్‌ఫరెన్స్‌లు చేస్తున్నారు. పి.పి.ఎ. లను రెవ్యూ చేయమని మేము చెబుతూ వుంటే మీరు ఉలిక్కి పడవలసిన అవసరం ఏముంది? మేము స్క్రాప్ చేయమని చెప్పడం లేదు, తీసివేయమని చెప్పడం లేదు. 'కాగ్' రిపోర్ట్‌లోను, మిగతా ఎక్స్‌పర్ట్స్ కూడా ఎక్కువ డబ్బు ఇస్తున్నారని తీవ్రంగా చెబుతున్నారు. మీరు రెవ్యూ చేయడానికి భయపడవలసిన అవసరం ఏముంది? కేవలం రెవ్యూ చేయమనే చెబుతున్నాము.

మీరు ఒక ఎక్స్‌పర్ట్స్ కమిటీని ఆల్ పార్టీ మీటింగ్ పెట్టి వేయండి. ఒక నెలో, రెండు నెలలో టైమ్ ఇచ్చి రెవ్యూ చేయండి. It is simple procedure. మనం పరుగెత్తుతూ వుంటే సస్పిషన్ ఖచ్చితంగా వస్తుంది. అందుచేత ఈ విషయాన్ని ఖచ్చితంగా ఆలోచించవలసిన అవసరం వుంది. ఇన్ని తప్పులు ప్రభుత్వం చేస్తూ వుంటే -- సారీ, ప్రభుత్వం కాదు, I apologise.ట్రాన్స్‌కో, జెన్‌కో చేస్తూ వుంటే మరోసారి మీరు పవర్ రేట్లను ఇన్‌క్రీజ్ చేస్తామని చెప్పే అర్హత వుందా అని అడుగుతున్నాను.

(బెల్)

అధ్యక్షా, ఒక్క నిమిషంలో ముగిస్తాను. నాకు ఈ సందర్భంలో ఒక సామెత గుర్తుకు వస్తోంది. 'కుడుములు మింగే వాడికి అప్పడాలు ఒక లెక్కా' అని, ట్రాన్స్‌కో, జెన్‌కో లలో కోట్లకు కోట్లు వెళ్లిపోతూ వుంటే, చిన్న రైతులను పట్టుకుని పవర్ రేట్లను ఇన్‌క్రీజ్ చేసి వారిని ఇబ్బంది పెట్టడం న్యాయమా అని అడుగుతున్నాను. ఎలక్ట్రిసిటీ బోర్డ్ సక్రమంగా పని చేయాలి అంటే, మీరు ముందర ఈ మిస్టేక్స్‌ను రెక్టిఫై చేయాలి. ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ లాసెస్‌ను తగ్గించండి. తెఫ్ట్‌ను కంట్రోల్ చేయండి. ఇవన్నీ చేసిన తరువాత మీరు రైతులకు, ప్రజలకూ ఒక నమ్మకం కలుగజేసి, ఆ తరువాత రేట్ల ఇన్‌క్రీజ్ గురించి మాట్లాడవచ్చునేమో కాని, ఈ తరుణంలో టోటల్‌గా మీరు ప్రతిపాదించిన రేట్లను కాంగ్రెస్ పార్టీ తరపున వ్యతిరేకిస్తున్నాము.

ఇంకా రైతులు సంక్షోభంలోకి కూరుకుపోయే పరిస్థితి వ స్తుంది, రైతులను మీరు ఆదుకోవలసిన అవసరం వుంది. సుమారు 20 లక్షల మంది రైతులకు 20 లక్షల మోటార్లు వున్నాయి. 30 శాతం జి.డి.పి. ఎలక్ట్రిసిటీతో జనరేట్ అయ్యే మోటార్లతోనే వస్తోంది. అందుకని దయచేసి ఈ ప్రభుత్వం మరోసారి ఆలోచన చేసుకుని, రైతుల రక్షణకు రావాలని కోరుకుంటూ, ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం.నర్సింహులు (ఆలేరు): అధ్యక్షా, ఇరిగేషన్‌కు సంబంధించి తెలంగాణా జిల్లాలలో వెనుకబాటు తనానికి కారణం, ఇరిగేషన్ ఫెసిలిటీస్ లేకపోవడమే. ఇరిగేషన్ ఫెసిలిటీస్ లేక రైతులు, ప్రజలు చాలా సమస్యలతో సతమతమవుతున్నారు. ముఖ్యంగా తెలంగాణా జిల్లాలలో అత్యంత వెనుకబడిన జిల్లా నల్గొండ జిల్లా. సాగునీరే కాదు, త్రాగు నీరు కూడా లేని పరిస్థితులలో నల్గొండ జిల్లా వుంది. స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు దాటిపోయినా, నేటి వరకూ కూడా కనీసం మంచి నీటికి నోచుకోని పరిస్థితులలో నల్గొండ జల్లా ప్రజలు బ్రతుకుతున్నారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఏది ఏమైనా, రాష్ట్ర వ్యాప్తంగా వున్న అన్ని జిల్లాల కంటే కూడా వెనుకబడ్డ జిల్లా నల్గొండ జిల్లా అనే విషయం ప్రభుత్వానికి కూడా తెలియంది కాదు. ఏది ఏమైనా నల్గొండ జిల్లాలో ఒక నూతన అధ్యాయం మొదలు పెట్టబడింది 1984లో. ఎన్.టి. రామారావు గారు ఎస్.ఎల్.బి.సి.కి ఫౌండేషన్ వేసి, తెలుగు గంగ ప్రాజక్ట్‌కు శంకుస్థాపన చేసి, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం ఆనాడు పునాది వేసారు. చాలా మంది నాయకులు, అన్ని పార్టీల వారూ ఎస్.ఎల్.బి.సి. జరిగే ప్రాజక్ట్ కాదు, దానికి ఫీజిబిలిటీ లేదు, దాని వల్ల ఉపయోగం లేదని చెప్పారు. అనేక సార్లు అనేక రకాల సమస్యలతో ఆ ప్రాజక్ట్ ముందుకు సాగని పరిస్థితులలో, ఈ రోజు దానికి ఒక రూపం వచ్చి, నల్గొండ జిల్లాలో 2.70 లక్షల ఎకరాలకు నీరు అందించడానికి, మొదటి పంపింగ్ మొదలైంది. మొత్తం 5 పంప్‌లకు గాను మొదటి పంపింగ్ తోనే అనేక చెరువులు ఈ నాడు నిండాయి. దేవరకొండ, నల్గొండ, నకిరేకల్లు నియోజక వర్గాలలో చెరువులు నిండుతూ వుంటే, చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో రు.500.00 కోట్ల ఖర్చుతో ఈనాడు ప్రజలందరూ పండుగ చేసుకుంటున్నారు.

లిఫ్ట్ అనేటటువంటిది చాలా హైట్ వున్నపుడు, లిఫ్ట్ సాధ్యం కాదని చాలా మంది చెప్పినప్పటికీ, చిత్తశుద్ధి వుంది కాబట్టే నీరు పైకి వచ్చింది, ప్రజలు సంతోషంగా వున్నారు, ఈ ప్రభుత్వం మాకు చేస్తుందనే నమ్మకం నల్గొండ ప్రజలలో వచ్చింది. అంతే

కాదు, ఈవాళ 600 గ్రామాలకు మంచినీటిని అందించేందుకు ముఖ్యమంత్రిగారు మొన్ననే ఫౌండేషన్ వేసారు. అందువల్ల కూడా ప్రజలందరూ సంతోషంగా వున్నారు. నల్గొండ జిల్లాకు కరువు రాకుండా, కరెంట్‌తో పని లేకుండా చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి గారికి నేను ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఒక విషయం ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. నల్గొండ జిల్లాలో వున్న 12 నియోజక వర్గాలకూ ఈనాడు ఏదో ఒక రకంగా దేవుని దయ వల్ల కాని, ప్రభుత్వ ఆశీర్వాదం వల్ల కాని, సమస్యలు ఒకటొకటిగా పరిష్కారం జరుగుతున్నప్పటికీ కూడా నా నియోజక వర్గమైన ఆలేరు, భువనగిరి నియోజక వర్గం, తుంగతుర్తి నియోజక వర్గం, రామన్నపేట నియోజక వర్గాలు ఇంకా వెనుకబడి వున్నాయి. నల్గొండ జిల్లాలో నా నియోజక వర్గం వరంగల్, మెదక్ జిల్లా బోర్డర్‌లో వుంది. అక్కడ ఏ రకమైన అవకాశాలు ఈ రోజు లేకపోవడానికి నేను ఒక శాసన సభ్యునిగా బాధను వ్యక్తం చేస్తున్నాను. ఈ ప్రాంతవాసులందరూ హైదరాబాదుకు వలస వస్తున్నారు.

అక్కడ సాగునీరే కాదు, మంచినీరు కూడా లేదు. మంచినీరు పేరుతో బురద నీరు త్రాగుతున్నారు. పసి పిల్లలకు సైతం మోకాళ్ల నొప్పులు వచ్చి ముసలివారి లాగ వణుకుతున్నారు. ఆలేరు నియోజక వర్గానికి, భువన గిరి నియోజక వర్గానికి శాశ్వతంగా సాగునీరు, త్రాగునీరు ఇవ్వాలని ఎన్నోసార్లు ముఖ్యమంత్రిగారి దృష్టికి తేవడం జరిగింది. ముఖ్యమంత్రిగారు దేవాదుల ప్రాజక్ట్‌కు శంకుస్థాపన చేయడం జరిగింది. తద్వారా నా నియోజక వర్గానికి రు.1800 కోట్లతో నీరు వచ్చే అవకాశం కల్పించారు.

ఉ. 11.30

దాని ద్వారా రు. 1800 కోట్లతో నా నియోజక వర్గానికి నీరు తెచ్చే అవకాశం కల్పించారు. ప్లాన్‌లో పెట్టారు. ప్రత్యేకించి ఆలేరు ప్రజల తరఫున ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఒక విషయం మనవి చేస్తున్నాను. రకరకాలుగా ఈ నాడు ప్రాంతీయ అసమానతలను రెచ్చగొట్టే వాతావరణం వస్తోంది. అగ్నికి ఆజ్యం పోస్తున్నట్లుగా, ప్రాంతీయ అసమానతలు ముందుకు పోతున్న తరుణంలో, తెలంగాణా ప్రాంతంలో ఉన్న ఆలేరును ఆదుకోవాలి. రు. 1800 కోట్లతో ఖచ్చితంగా ఈ ప్రాజెక్ట్ ముందుకు సాగుతుందని భువనగిరి సభలో ముఖ్యమంత్రిగారు చెబితే అక్కడి ప్రజలు ఎంతో సంతోషించారు. ఒక శాసన సభ్యుడిగా నేను అయిదు సార్లు గెలిచి, ఆ ప్రాంత ప్రజలకు మంచినీరు కూడా ఇచ్చే అవకాశం లేకపోతే గెలిచినా ప్రయోజనం లేదని మనవి చేస్తున్నాను. నల్గొండ జిల్లాలో ఎస్.ఎల్.బి.సి ద్వారా నీరు అందించి ప్రజల గౌరవాన్ని పొందిన ఈ ప్రభుత్వం రాబోయే కాలంలో ఖచ్చితంగా మా డివిజన్‌లో కూడా నీరు ఇచ్చి, ఈ ప్రాంత ప్రజల అభిమానాన్ని కూడా చూరగొనాలని కోరుతున్నాను. ఎస్.ఎల్.బి.సి ద్వారా మంచి నీరు ఇవ్వడానికి 600 గ్రామాలకు మొన్న శంకుస్థాపన చేశారు. రు. 100 కోట్లు అదనంగా ఇస్తే మా ప్రాంతం ఆలేరు, భువనగిరిలకు కూడా మంచినీరు దొరికే అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి గారి దృష్టికి తెచ్చాను. ముఖ్యమంత్రిగారు మాధవరెడ్డిగారి వర్ధంతిరోజున ఆ ప్రాంతాన్ని కూడా కన్సిడర్ చేస్తామని చెప్పారు. వారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. దేవాదుల ప్రాజెక్టును ఎంత త్వరగా ప్రారంభిస్తే అంత త్వరగా కరీంనగర్, వరంగల్, నల్గొండ, మెదక్ జిల్లా వాసులకు, తెలంగాణా వాసులకు ఎంతో న్యాయం చేసినట్లు అవుతుంది. ముఖ్యమంత్రిగారు ఎక్కడ నుంచి ఏ అప్పులు తెచ్చినా, ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తే, అంత కంటే మరొకటి ఉండదు. ప్రజల అవసరాల కోసం ఏ పని చేసినా సరే, అవసరాలకు అప్పు చేసే తప్పేమీ లేదు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా ఈ మూడు సంవత్సరాల కాలంలో దానికి ఒక రూపం తెచ్చి, పని మొదలు పెట్టవలసిన అవసరం ఉంది. కొందరు అంటున్నారు. తెలంగాణా కోసమే పుట్టాము, మేము వస్తే కానీ కాదు అనే వాదనలు వస్తున్నాయి. అటువంటిది కాదు అని నిరూపించుకోవాలి. మేము తెలంగాణాలో ఉండి, ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో ఈ ప్రాజెక్టు తీసుకు వచ్చి తీరుతాం అని మనవి చేస్తున్నాను. మాటలు కాదు, చేతలు కావాలి. చేతలతో కావలసిన అంశాలను తీసుకునే పరిస్థితిలో ప్రజలు

కూడా ఉండాలి. నాయకులు కూడా ఉండాలి. ఏది ఏమయినా ఆలేరు నియోజక వర్గ ప్రజలు కొని సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నారు. ఈ ప్రాజెక్టును ఎంత త్వరగా ప్రారంభిస్తే అంత బాగుంటుందని మనవి చేస్తున్నాను. రాబోయే కాలంలో ఖచ్చితంగా తెలంగాణా సస్యశ్యామలం కావాలంటే తెలుగుదేశం ప్రభుత్వంలోనే మిగతా తెలంగాణా ప్రాజెక్టులు మొదలు పెట్టి ఎన్ని వేల కోట్ల రూపాయలయినా తెచ్చి, ఈ సమస్యలు పరిష్కరిస్తే, మంచి పేరు వస్తుంది. మంచి పేరు వస్తుందనడానికి ఎస్.ఎల్.బి.సినే ఒక ఉదాహరణ.

కరెంటు విషయంలోకొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ఎక్కువ లోతుకు పోను. గతంలో ఏ ప్రభుత్వాలు ఉన్నా, ఎవరున్నా కానీ నేషనల్ ప్రాజెక్టులు ఒక్కటి కూడా ఈ రాష్ట్రానికి తేలేదు. మెడ్రాస్ నుంచి తెస్తున్నాము. కరెంటుకు నేషనల్ ప్రాజెక్ట్ వైజాగ్‌లో ముఖ్యమంత్రిగారు తెచ్చారు. 1000 మెగావాట్లతో సెంట్రల్ ప్రాజెక్ట్‌కు గ్రాంట్ తెచ్చి, 1000 మెగావాట్లు ఈ రాష్ట్రంలోనే వాడుకునే విధంగా ముఖ్యమంత్రిగారు తెచ్చారు. 100 శాతం మనం ఉపయోగించుకునేలా కార్యక్రమం చేపట్టారు. దానిని ఉదాహరణగా ప్రభుత్వం పని చేస్తోంది. ఏది ఏమయినా ఈ రాష్ట్రంలో 9గంటల పాటు కరెంటును రైతులకు ఇస్తున్నారు. దీని విషయంలో ఒక సూచన ఇస్తున్నాను. 9 గంటల పాటు కరెంటును రెండు విడతలుగా ఇస్తున్నారు. ఆ రకంగా కాకుండా కంటిన్యుయెస్‌గా ఇవ్వాలని కోరుతున్నాను. 24 గంటల పాటు కరెంటును ఇవ్వడానికి కార్యక్రమం చేపట్టారు. విద్యార్థులు, గ్రామీణ ప్రాంతాల వారు సంతోషిస్తునారు. చాలా సంతోషించవలసిన విషయం. ఆగస్ట్ నుంచీ మొదలు పెడతారని అన్నారు. చాలా సంతోషం. అదనపు ట్రాన్స్‌ఫార్మర్స్ ఇచ్చి, లోవోల్టేజి లేకుండా చేసి, సబ్‌స్టేషన్స్ ఏర్పాటు చేసి, ఈ ప్రభుత్వం రైతుల ప్రభుత్వంగా ముందుగు సాగాలి. ఏది ఏమయినా తెలంగాణా ప్రాంత ప్రజలకు గాను ప్రభుత్వం ఈ ప్రాజెక్టులను పూర్తి చెయ్యవలసిన అవసరం ఉంది. నాకీ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ(శ్రీకాకుళం): అధ్యక్షా, ఈ రోజున మైనర్, ఇరిగేషన్, మేజర్ ఇరిగేషన్, డ్రైనేజ్, ఫ్లడ్ కంట్రోల్, మీడియం ఇరిగేషన్, పవర్ డెవలప్‌మెంట్, సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్విరాన్‌మెంట్ శాఖల డిమాండ్స్ మీద చర్చ జరుగుతోంది. అతి ముఖ్యమైన డిమాండ్స్. ఈ రోజు 304 అంశాలు కాల్‌అటెన్షన్ అంశాలు లేకుండా, ఈ డిమాండ్స్ మీద మాట్లాడాలని, అపోజిషన్ సహకారంతో అందరూ మాట్లాడాలనే ఉద్దేశంతో ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

ముందుగా బడ్జెటును ప్రజలు డిస్కస్ చెయ్యాలనేటటువంటి వినూత్న పథంలో మనం ప్రజల ముందుకు తీసుకుపోయినప్పుడు , ప్రజలు ముఖ్యంగా ఇరిగేషన్, వ్యవసాయం వంటివి ముఖ్యమైనవిగా పరిగణించిన తరువాత ఫైనాన్స్ మినిస్టర్‌గారు వంద కోట్ల రూపాయలను ఇరిగేషన్‌కు, రు. 75 కోట్లను అగ్రికల్చర్‌కు ఇచ్చారంటే ప్రభుత్వం కూడా ఇరిగేషన్‌కు, వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలనే అభిప్రాయంతో ఉందనే భావన కలుగుతోంది. రాష్ట్రంలో జన జీవన స్రవంతిలో భాగస్వామ్యం వహిస్తున్న ఈ ఇరిగేషన్, పవర్ అతి ముఖ్యమైన అంశాలుగా మనం తీసుకుంటున్నాము. రాష్ట్రంలో అగ్రికల్చర్ రెవల్యూషన్ రావాలంటే, పెర్ క్యాపిటా ఇన్‌కం పెరగాలంటే, డొమెస్టిక్ ప్రొడక్ట్ పెరగాలంటే, ఎంప్లాయిమెంట్ జనరేషన్ రావాలంటే, సోషియో ఎకనమిక్ ప్రాబ్లమ్ నుంచి అధిగమించాలంటే ఇరిగేషన్, పవర్‌ను అభివృద్ధి చేసుకునే అవసరం ఉంది. జల వనరులు మనకు పుష్కలంగా ఉన్నాయి. 2,746 టి.ఎం.సి ల నీరు ఉంటే గోదావరిలో 1495 టి.ఎం.సిలు, కృష్ణా నదిలో 811 టి.ఎం.సిలు, పెన్నార్‌లో 98 టి.ఎం.సిలు, మిగతా రివర్స్ నుంచి సుమారుగా 300టి.ఎం.సిలకు పై నీరు అవైలబిలిటీ ఉంది. ముఖ్యంగా ఇప్పటికే 1800 టి.ఎం.సిలు ఉపయోగించాము. 1000 టి.ఎం.సిలు ఉపయోగించుకునే అవసరం ఉంది. ఇరిగేషన్ గురించి బైరెడ్డి రాజశేఖర రెడ్డిగారు చెప్పారు. చిన్నారెడ్డిగారు చాలా మంది చాలా విషయాలు చెప్పారు. రాష్ట్రంలోని ప్రొఫైల్‌ను ఒకసారి అధ్యయనం చేస్తే, ప్రత్యేకంగా ఈ గోదావరి బేసిన్‌ని ఏ రకంగా ఉపయోగిస్తున్నారు అనేది చూస్తే, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, తెలంగాణాలోని అదిలాబాదు, నిజామాబాదు, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాలలో శ్రీరాంసాగర్‌ప్రాజెక్ట్ ద్వారా మనం

ఉపయోగించుకుంటున్నాము. కృష్ణా బేసిన్‌ను చూస్తే, కృష్ణా డెల్టా, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలు ఆంధ్రలో ఉపయోగిస్తున్నాము. రాయలసీమలో శ్రీశైలం మెయిన్ కెనాల్ క్రింద కడప, కర్నూలులలో ఉపయోగిస్తున్నారు. పెన్నార్ వాటర్‌ని చూస్తే, నెల్లూరులో కొంత, చిత్తూరులో ఉపయోగిస్తున్నారు. తుంగభద్ర వాటర్‌ను కె.సి కెనాల్ ద్వారా కడప, కర్నూలులో ఉపయోగిస్తున్నారు. ఈ విధంగా ఆయా బేసిన్స్‌లో నీరు ఉపయోగించుకోవడం జరుగుతోంది.అంటే ఒక్క రీజియన్ కాదు అన్ని రీజియన్స్ వారు నీరు వాడుకుంటున్నారు అనేది అధ్యయనం చేసుకునే అవసరం ఉంది. ఒకసారి ఆలోచిస్తే, వెనుకబడిన ప్రాంతాలు అనేవి ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణాలలో కూడా ఉన్నాయి.

ఉ.11.40

రాష్ట్రం తాలుకా మొత్తం ప్రొఫైల్ తెలియజేస్తాను. తూర్పు గోదావరి జిల్లాలో ఇరిగేటెడ్ ల్యాండ్ 9లక్షల83వేల పైచిలుకు ఉంటే, పశ్చిమ గోదావరిలో 7లక్షల4వేల44 ఎకరాలు, కృషా జిల్లాలో 12 లక్షల ఎకరాలు, గుంటూరులో 12 లక్షల ఎకరాలు, ప్రకాశంలో 12 లక్షల ఎకరాలు, నల్గొండలో 10 లక్షల ఎకరాలు, కడపలో 7 లక్షల ఎకరాలు, కర్నూలులో 8 లక్షల ఎకరాలు,కరీంనగర్‌లో 13 లక్షల ఎకరాలు, నల్గొండలో 13 లక్షల ఎకరాలు, వరంగల్‌లో 9 లక్షల ఎకరాలు, ఖమ్మంలో 7 లక్షల ఎకరాలగా రాష్ట్రం మొత్తం మీద ఉన్న కరెంట్ ప్రొఫైల్ అని తెలియజేస్తున్నాను. రాష్ట్ర మొత్తంలో వివిధ కోణాల్లో ఆలోచిస్తే నేడు కల్టివబుల్ ల్యాండ్ చూస్తే మహబూబ్‌నగర్‌లో ఎక్కువగా ఉంది. జిల్లాల వారిగా ఇరిగేషన్ గురించి ఆలోచించినప్పుడు గుంటూరు కృష్ణ, గోదావరి ఉంది. రెయిన్‌ఫాల్ చూస్తే అనంతపూరు తదితర కొన్ని ప్రాంతాల్లో తక్కువగా ఉంది. ముఖ్యమంత్రిగారు జిల్లా వైజ్‌గా ప్రొఫైల్ మెయింటేన్ చేస్తామని ముందుకు వస్తున్నారు. ఈ విషయాలని చూడాలని కోరుతున్నాను. అగ్రికల్చర్ పంపు సెట్లు 22 లక్షలు ఇస్తే అందులో రాయలసీమ, తెలంగాణా ప్రాంతానికి ఎక్కువగా ఇచ్చారు. తెలంగాణాకి 13 లక్షల పైచిలుకు, రాయలసీమకు 4 లక్షల పైచిలుకు , ఆంధ్రాకి మూడు లక్షల పైచిలుకు ఇచ్చాము. ఇవన్ని అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. Electricity is also one of the main factors అని ఎందుకు చెపుతున్నానంటే, గ్రౌండు వాటర్‌ని తెలంగాణా, రాయలసీమ ప్రాంతాల్లో ఎక్కువగా వినియోగించుకొంటున్నారు. 22 లక్షల పంపుసెట్లు అక్కడ ఉన్నాయి. పర్ క్యాపిటా ఇన్‌కం, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకోవాలి. గోదావరి, కరీంనగర్ జిల్లాలో ఎక్కువగా అభివృద్ధి శాతాన్ని పెంచుకొంటున్నాము. కోస్తా ప్రాంతమైన గోదావరి తాలూక అభివృద్ధి రేటు ఆరు శాతం ఉంటే, కరీంనగర్, వరంగల్ జిల్లాలో 9 శాతం కంటే ఎక్కువగా ఉందని తెలియజేస్తున్నాను.

విద్యుత్ రంగంలో 80 శాతం సబ్సిడీ ఇవ్వడం వల్ల, గ్రాస్ సబ్సిడీ ఇవ్వడం వల్ల కొన్ని నష్టాలు ఎలక్ట్రిసిటీలో ఉన్నాయి. రూ.2,6560 కోట్లు సబ్సిడి క్రింద రాష్ట్రములో ఇచ్చారు. రెగ్యులేటరీ కమీషన్ పెట్టాము. కాబట్టి, ఈ విద్యుత్‌ని రెగ్యులరైజ్ చేయాల్సిన అవసరం ఉంది. పి.ఎల్.ఎఫ్ ఎఛీవ్‌మెంట్స్ చెప్పాలంటే ఆంధ్రప్రదేశ్‌లో 8563 ఉంది.

(అంతరాయం )

I will give you full details.

మా జిల్లా విషయానికి వస్తే, వంశధార రైట్ మెయిన్ కెనాల్ ఉంది. దానిని అభివృద్ధి చేస్తామని ముఖ్య మంత్రి గారు చెప్పారు. వంశధార రైట్ మెయిన్ కెనాల్ గురించి చెప్పాలంటే, ఆక్సిలరేటెడ్ ఇరిగేషన్ బెనిఫిట్ స్కీమ్ క్రింద ఇస్తామని చెప్పడం జరిగింది. ఎన్విరాన్‌మెంట్, గ్రౌన్డ్ వాటర్ క్లియరెన్స్‌లు వచ్చాయి to initiate advance action for procurement and taking

up of the above works. రూ.5 కోట్లు మాకు ఇవ్వాలి. ఈ విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఈ స్టేట్ ప్రొఫైల్‌లో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం లలో ఇరిగేషన్ తక్కువగా ఉంది. కాబట్టి డిస్ట్రిక్ లెవల్లో ఇరిగేషన్, ఎలక్ట్రిసిటీ పంపు సెట్లు ఎక్కడైతే ఉపయోగించుకొంటున్నారో అక్కడ పర్ క్యాపిటా ఇన్‌కమ్ ఎక్కువగా ఉంది. గ్రోత్ లెవల్ ఎక్కువగా ఉంది.
ఇవి అధ్యయనం చేయాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు డిస్ట్రిక్ట్‌వైజ్ యాక్షన్ ప్లాన్, జిల్లా తాలూక ఉన్న ప్లానింగ్ బోర్డు ప్రొఫైల్‌ని తీసుకొని తెలుసుకొంటానని చెప్పడం జరిగింది. ఏదేమైనప్పటికీ, తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత అన్ని ప్రాంతాల్లో చక్కని కార్యక్రమాలు జరుగుతున్నాయి. బ్యాక్‌వర్డ్‌గా ఉన్న జిల్లాలకు సంబంధించి కచ్చితమైన ర్యలు తీసుకొని మా జిల్లాకి న్యాయం చేయాలని కోరుతున్నాను. మా ప్రాంతంలో ఉన్న రైట్ మెయిన్ కెనాల్, ఝుంజావతి తీసుకోవాలి. వంశదార ప్రాజక్టు విషయాంలో, మా ప్రక్కనే ఉన్న ఒరిస్సా రాష్ట్రం వారు 106 ఎకరాలను ఇవ్వమని అంటున్నారు. అసలు మూడు వందల ఎకరాలు కావాలి. వారి (ఒరిస్సా) అవసరం లేకుండా ఈ వాటర్‌ని మీరు ఇవ్వాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

SRI ASADUDDIN OWAISI: Mr. Deputy Speaker Sir, I will first speak on the power demands. Sir, the ruling party is now to face a rough weather in the coming weeks over the proposed power tariff hike. The opposition parties are planning a fresh agitation over the impending tariff hike which is likely to be notified by APERC before the month-end. Sir, once again people will be fooled on 1st April by this government. The proposed tariff hike is the second in two years since the previous tariff was effected in May, 2000 which led to a prolonged agitation. All over the State it is causing a heart-burn to the people as they are already over-burdened with the hike in prices of petrol, cooking gas and kerosene, announced with immediate effect by the Union Finance Minister on 28th February, 2002.

Sir, even on the issue of fresh power tariff hike the Hon'ble Chief Minister has been speaking in two voices. While campaigning for the municipal elections of Hyderabad, Tirupath, Rajahmundry and Hindupur during January this year the Hon'ble Chief Minister assured the people that there will not be power tariff hike since the State Government will earmark more funds for power subsidy. But even as the counting of votes began, the AP TRANSCO has proposed to the APERC seeking power tariff hike. What I would like to know from the Hon'ble Power Minister is that by 31st December, 2001 the AP TRANSCO should have submitted its annual revenue requirement for this financial year. This was not submitted by that date. Why was the annual revenue requirement not submitted by 31st December? Why was it submitted only after 26th January,2002? This is a clear-cut case of political opportunism. The Government wanted to increase the poll prospects and so they did not want to cause disheartenment to the people so that people do not go against them in the municipal elections. In the annual fiscal framework the Hon'ble Chief Minister has indicated only a modest increase in power subsidy in the ensuing financial year. The same has been shown by the Hon'ble Finance Minister in his Budget Speech. This increase would not be sufficient to fill the deficit faced by the AP TRANSCO. The AP TRANSCO proposed now a tariff hike to bring an additional revenue of Rs. 481 crores during 2002-03. The APERC has conducted public hearings on the proposed power tariff hike. All the political parties, NGOs, farmers' organisations and citizens organisations which participated in the public hearings so far stoutely opposed the power tariff hike.

**ఉ.11.50**

Sir, this power tariff hike has become a big political issue, more so, because this is linked with power sector reforms now under way in the State, with the assistance of World Bank.

Under the Andhra Pradesh Power Restructuring Project, the World Bank had agreed to provide financial assistance of 100 crore dollars, approximately Rs.4,500 crores, in five instalaments, over a period of eight to nine years. So, far, an amount of 21 crore dollars, about Rs.900 crores has been released by the World Bank under adoptable programme of lending. Sir, apart from the conditions that has been imposed under the A.P. Power Sector Restructuring Project, under the World Bank Adotable Programme of Lending, the Bank had asked the State Government to reduce the power

subsidy considerably, from the years 2003-04, 2004-05 and stop it completely from 2005-06 onwards.

Sir, under Demand for Power, a revenue gap of Rs.2882,.44 crores has been shown. I would like to know from the Hon'ble Chief Minister as to why despite the last power tariff hike effected in May 2000 and provision of subsdy by the State Government, the financial position of AP Transco had gone from bad to worse. Sir, AP Transco received Rs.4083 crores from the State Government towards subsidy and other assistance during 2000-01 and 2001-02. A.P. Power Finance Corporation, which is a State Government Undertaking issued Power Bonds for Rs.2301 crores. During the financial year 2000, 2001 and 2002 more and more cash mobilisation bonds amounting to Rs.928 crores were issued in lieu of instalment of A.P. Transco dues Transco had received hundreds of crores through power tariff hike since 2000 and 2001. It had also borrowed heavily from JBIC, Power Finance Corporation and other Central Government Financial Institutions. It had also collected hundreds of crores of rupees from power consumers towards fines, compounding fees, charges for alleged pilferage etc. They have conducted thousands of raids on houses, commercial establishments and booked cases. But despite all these resource mobilisation efforts, AP Transco seems to be perennially under losses, necessitating power tariff hike and thereby causing hardships to every section of the consumers. Sir, here it is pertinent to point out that the tariff charged by A.P. Transco is higher than all other States including southern States. The people are yet to recover from the previous tariff hikes. It is unfortunate they are supposed to face more tariff hikes in the coming years.

Sir, I doubt that this Government ever thought as to why there was a big outcry about these tariff hikes. The reason is simple. Because, this is going to be the Fifth Tariff Hike during the last Seven years. Sir, through you, I would like to submit to this august House, some figures pertaining to power hike. In 1995 it was 20%, in 1996 it was 33%, in 1999 it was 20% and in June 2000, it was 14.5%, being charged at compound rates. Thus one can easily see the invariable and burdensome impact of these successive hikes in domestic sector. Sir, on domestic sector, the hike was a further 6% in 1999 and 27% in the year 2000 and for Non-domestic commercial Consumers, the hike was 30% in 1996, 22% in 1999 and 13% in the year 2000. So, in all these years, it was the Telugu Desam Party which effected these hikes.

Sir, despite having tariff hikes, despite getting loans from World Bank, Power Finance Corporation and various other Central Government Agencies, the State Government is still showing losses in the power sector. Sir, they have conducted raids, fined the people left and right and collected crores of rupees as pilfierage charges. But still they are showing losses. Definitely, the situation would make us think as to what were the real causes, which contributed to this sorry state of affairs ?

Sir, as far as our Party is concerned, the reasons for the hike are two, namely, the higher rates at which the IPPs were entered into and the ever growing staff costs. Sir, apart from these two causes, one more cause is there, which should be taken note of seriously. Sir, AP Transco, every year earmarks a huge budget for procurement of equipment and material to meet the maintenance needs. While power purchase cost is under close scrutiny of APERC, the huge maintenance and capital expenditure did not have similar scrutiny and it is here that corruption thrive in AP Transco. Consumers were made to pay for these corrupt practices, in the form of enhanced tariff and are also being harassed in the name of raids and pilferage.

Sir, power purchase from Central Generating Stations was brought down by this Government from 8409 m.uts. to 4175 m. uts. But power purchase from IPPs are growing. It has grown from 4106 m. uts. To 7337 m. uts. Sir, I have to say something about agricultural pumpsets and connections. In June, 2000, Farmers Janmabhoomi was conducted. The Government then received 2.75 lakh applications for the regularisation of agricultural connections. Sir, out of the 2.75 lakh applicaions

received, 2.35 lakh are from Telangana Region. Sir, through you, I would like to know from the Hon'ble Minister, the steps taken by this Government to regularise those agricultural connections.

Sir, the Hon'ble Chief Minister gone on record by saying that the laying of power lines would be done free of cost and no amount would be collected with regard to the same. But despite Chief Minister's assurance to this august House, the ground reality speaks differently. In fact, farmers are asked to pay for the lines. This naturally makes one wonder as if these are farmers lines or the Chief Minister's lines ? I hope, the Minister while stand up to give his reply would answer to this point.

Sir, it is a known fact that if Transco reduces 1% of its T & D losses, it could easily save Rs.80 crores I want, what is that the Transco had achieved in this direction, inspite of APERC's guidelines ? Are they able to reduce even 1% of their losses ?

Sir, under the guise of raids, the common people are being harassed. This issue has been raised here over and over again. Sir, they have booked 22,000 cases, out of which 4,000 are from south of Hyderabad. Second comes Ananthapur and third comes Nalgonda district. I would like to know from the Hon'ble Minister that out of 4,000 cases booked in old city, nearly 2000 are pertaining to faulty seals. Sir, I had met the Managing Director, AP Transco, along with their vigilence chief. At that time, he had assured the old city MLAs that the Transco would change the metres and then only conduct the raids. Sir, despite that assurance, they did not change the seals till now, but are continuing with their raids. The words of Chief of AP Transco have gone in vain.

మ. 12.00

Sir, the fact is, whenever they would conduct the raids, they themselves would shake the seal, and book the case as a tampering one. They have their own collection methods. They would harass the people in the name of faulty meters. Sir, how can they do that when they themselves have not changed the seals ? Sir, the meters installed are faulty meters and there is no proper check over them. In a day, a domestic metre has to show 7 to 10 units of consumption. But the meters are rotating like a hundred meter sprint and are showing great readings which a common man was unable digest. I requests the Hon'ble Chief Minister to kindly look into this problem.

Sir, AP Transco and AP Genco put together had 25 directors. Out of that not even one representative is there from Minority Community. There are also efficient people in Minority Community and they should be immediately given posting as directors in both the organisations. Sir, I want to say something about maintenance. Every now then there are breakdowns in the old city. Only one maruthi van was given with very few personnel to look after an area resided over by 80,000 people. Is it physically possible for them them to take care of such a big area. Sir, transformers would stop functioning within 24 hours of their erection. If a MLA would inaugurate a transformer, it would stop functioning within 24 hours. Many a time such incidents took place. What are the real reasons for this ?

Sir, in Hyderabad city alone, 13 fatal accidents have taken place. The victims include their own contract labourers. The Chief of the AP Transco gone on record saying that the families of these 13 people would be provided with employment. Sir, three children in my constituency Khazipura have also became victims of these accidents. When the bodies were there in the hospital, they sent their CE and SE and have assured that their families will be provided with employment. They gave it in writing. But so far nothing had took place. They went back on their word. Had the lines have been properly looked into, these accidents should not have been taken place.

Sir, I want to say something about Consumer Centres. Eight Consumer Centres have been constructed in Hyderabad. On each of these centres, nearly Rs.30.00 lakhs have been spent. These

centres are not satisfactorily discharging their work. No work is being done in these centres, inspite of spending lot of money. There is no liaison officer in these centres.

Sir, with regard to distribution companies, I want to present some points. These distributory companies act as subsidiaries of AP Tranco. Sir, what is the Government's policy towards these distributory companies. Sir, these distributory companies are going to be privatised as joint ventures and majority shareholding of these companies are going to be owned by private people. According to the World Bank documents, these distributory business has to be privatised by 2004. Sir, I want to know the Government Policy on this. Day-in and day-out, we see the Hon'ble Chief Minister speaking about reforms. He often says that reform process is the panacea for all the ills in power sector. Sir, reforms are not a magic wand to tackle each and every problem. They are not an end in themselves. But the Telugu Desam Party projects power sector reforms as if they are, be all and end all of everything. My advice to the Government is, for God's sake, take every care and ensure that power sector reforms do not become albatross upon the neck of consumers.

Sir, the Government is habituated in saying that the opposition Member would not give any suggestions, but only involve in mere criticism. Therefore, here are some suggestions to the Government.

First of all, the operational efficiency of the generating stations should be improved, so that the power purchase cost of Transco may get optimised.

Secondly, there is an urgent need to intitiate measures to bring about optimum hydel-thermal mix for power generating capacity in the State. All the hydel projects are located around river Krishna. Therefore, river Godavari should be exploited expeditiously, so as to contribute to more hydel generation.

There is every need to strengthen the transmission network in the State. This can be done by upgrading the voltage levels to 400 KV so as to reduce the transmission losses.

The State Government should abolish Electricity Duty on Power Generation. Earlier, the Central Government continued with this practice and somehow withdrawn it. Now, the State Government is continuing with this practice to fill-up its coffers. I think the Hon'ble Chief Chief Minister would clarify his Government's policy on this point.

Sir, in the explanatory momorandum, unfortunately, the Finance Minister could not give a convincing reply with regard to consumption and sale of electricity. I hope at least the Hon'ble Minister would answer to the same while giving his reply. Sir, it was Rs.86 crores last year and now it was projected as Rs.497 crores. Sir, from Rs.86 crores they have increased it to Rs.497 crores. I do not know how the Government is going to generate revenue in this regard? What steps are they going to take ? I hope the Minister will give answer to these questions while presenting his reply to his august House.

Sir, I want to say something about pollution. In Hyderabad city we have the highest levels of pollution. I do not know as to how the city is getting clean and green prize every year. Is it because of match-fixing or is it because the present Government holds an important position in the Central Government ? I do not know. But, Sir, one thing I can say with certainty. Hyderabad city is the most polluted city in the country. I can even prove it. Sir, one can see the Star News. After the news programme, they will show the various pollution levels in the country and in that Hyderabad city comes first.

The Pollution Control Board is the most corrupt Board in Andhra Pradesh. Despite giving so many representations to the A.P. Pollution Control Board, they are not taking any action against the people who are causing pollution. In my constituency Nehru Zoological Park is situated at Bahadurpura. A lion died because of the pollution. Due to the pollution caused by the dal mills, rice mills and oil mills the underground water has been totally polluted. As an area M.L.A., I had given numerous representations to the Pollution Control Board as well as to the Hon'ble Minister for Forest and Environment. The people of that area have given representations to the Hon'ble Chief Minister when he visited that area. Early in the morning and at 12'o clock in the mid night pungent smell is being experienced by the people of the area. The people of the area are also experiencing eye burning sensation. Due to this pollution, the animals are dying in the Nehru Zoological Park. What is the Pollution Control Board doing? Because of the pollution caused by the dal mills, rice mills and oil mills the entire Mira Alum Tank has been destroyed. Basically it is a residential area having more than fifty thousand residents. The wells of these residents have been destroyed. The black smoke that comes out of these factories/mills falls in their houses and if they put out their clothes for drying purpose they are getting black. What is stopping the Hon'ble Minister for Environment to issue closure orders under Section 33(a) of Water Act, 1988 and Section 31 (a) of Air Act, 1997?

Further, despite the judgement of the Supreme Court, the Pollution Control Board is trying to revive five industries at Himayat Sagar and Osman Sagar. The Board is claiming that they have installed new equipment and by installation of this new equipment the pollution levels will come down. I want to know under whose pressure they want to revive those industries? It is the same case at Chandrayangutta Cross Roads. The residents of Hashimabad, Pool Bagh, Farooq Nagar, Fatima Nagar, Bandlaguda and Hafiz Baba Nagar are suffering from burning sensation of eyes and bronchitis. Atleast for God sake let the Government protect those people. The Government held a meeting with the people of that area and ensured that these factories will be shifted from Khatedaan. Let the Government Issue closure orders because the residents of that area are suffering a lot.

Lastly, our party strongly objects to the measures that are being taken by the Government to take over six acres of land, which belongs to the Nizam's Gradson viz., Mufhakum Jha Bahadur at K.B.R. National Park. Why are you going on those lines? He is the gradson of Nizam, whose family has given a lot to the Hyderabad City. Why can't you leave him alone? The Government has taken the whole land belonging to them and converted it into a national park and they had not even put his name to that park. And now the Government wants to take over six acres of land. We strongly oppose such a move. I hope the Government will stop these measures immediately. This is not an allegation, this is a fact. If you want the file number, I can produce it by Monday.

I request the Hon'ble Minister for Environment to please take keen interest in controlling pollution levels. What is the Hyderabad Waste Management doing? In Hyderabad City every day about 1100 tonnes of solid waste is coming, out of which M.C.H., people are catering to only 150 tonnes. The Government talks about the Netherland's project but what about disposing of the remaining 950 tonnes? When the Government talks about Clean and Green, there is an immediate need to stop the levels of pollution. I thank you for the opportunity given to me.

శ్రీ యన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి(కోదాడ): అధ్యక్షా, ఇరిగేషన్ డిమాండ్‌పై మాట్లాడుతున్న సందర్భంగా, పాలసీ స్టేట్‌మెంట్‌లో , నల్గొండ జిల్లాలోని నాగార్జునసాగర్ రైట్ కెనాల్‌పై 41 లిఫ్ట్ యిరిగేషన్ స్కీమ్స్ ద్వారా సుమారు 80 వేల ఎకరాల ఆయకట్‌ను ప్రభుత్వం గత సంవత్సరం టేకోవర్ చేస్తూ, ఆయొక్క స్కీమ్స్‌ను పూర్తి స్థాయిలో రివైవ్ చేయకపోవడం విషయంలో మా నిరసన తెలియజేస్తున్నాము. Absolutely, there is no mention at all in this Policy Statement about the schemes taken over by the Government or the budgetary support or the maintenance which could be attended to in the future. ఈ ప్రభుత్వం యస్‌యల్‌బిసి, కల్వకుర్తి, దేవాదుల లిఫ్ట్ యిరిగేషన్ ద్వారా రెండు, మూడు లక్షల ఎకరాల భూమికి నీరు యివ్వడం కోసం రు. 1500 కోట్లు, రు. 2000 కోట్లు ఖర్చు చేస్తామని ప్రకటనలు చేస్తున్నది. లక్ష

ఎకరాలకు కేవలం రు. 3.90 కోట్లు కేటాయింపు చేస్తే ఎంటయిర్ కాంటెంప్లేటెడ్ ఆయకట్ పూర్తిగా యిరిగేట్ అవుతుంది. The entire contemplated ayacut will be fully irrigated. అదే విధంగా లిఫ్ట్ యిరిగేషన్ టేక్ వోవర్ గురించి ఏవయితే ఉత్తర్వులు యిస్యూ చేశారో, దాని విషయంలో పూర్తి కన్ఫ్యూజన్ వుంది. Absolutely, there is no mention about this. నాగార్జునసాగర్ రైట్ కెనాల్ లిఫ్ట్సను పూర్తిగా ప్రభుత్వ ఖర్చుతో మెయిన్‌టెయిన్ చేస్తూ వుంటే, తెలంగాణాలో వున్న లెఫ్ట్ కెనాల్ లిఫ్ట్సను రైతులే మెయిన్‌టెయిన్ చేసుకోవాలని అంటున్నారనే విషయం ప్రభుత్వ దృష్టికి పలుమార్లు తీసుకురాగా ప్రభుత్వం టేకోవర్ చేసింది. ఆ జీవో చాలా కన్ఫ్యూజన్‌గా వుంది. A proper G.O., with a proper framework needs to be issued for the lift irrigation schemes under Nagarjunasagar Left Canal. ఇంజనీర్లు 41 లిఫ్ట్ యిరిగేషన్ స్కీమ్స్ ద్వారా 80 వేల ఎకరాలకు నీరు యివ్వడానికి రు. 6.60 కోట్లు కావాలంటే, పోయిన సంవత్సరం యిరిగేషన్ డిపార్ట్‌మెంట్ కేవలం రు. 2.75 కోట్లు కేటాయించడం జరిగింది. ఈయొక్క లిఫ్ట్ యిరిగేషన్ కాకుండా వెనుకబడిన ప్రాంతాలలోని పలు మారుమూల గ్రామాల్లో డ్రింకింగ్ వాటర్ లేదు. మేము మంత్రిగారికి , ముఖ్యమంత్రిగారికి కూడా పలుమార్లు విజ్ఞప్తి చేశాము. There is no clarity in the mater and also there is no sufficient budgetary allocation for the same. రు. 20 లక్షల బడ్జెట్‌తో 5000 ఎకరాల భూమిని సాగులోకి తీసుకొని రావచ్చు. అదేవిధంగా ఏడు, ఎనిమిది ఫ్లోరైడ్ ఎఫెక్టెడ్ గ్రామాలకు కూడా డ్రింకింగ్ వాటర్ యిచ్చే అవకాశం వుంటుంది. సెవరల్ టైమ్స్ రిప్రజెంటేషన్స్ యిచ్చాము. నల్గొండ జిల్లాలోనే కాకుండా మొత్తం రాష్ట్రంలో ఈరోజు 6 లక్షల ఎకరాల భూమి లిఫ్ట్ యిరిగేషన్ క్రింద వుంది. ఇందులో సుమారు 50 శాతం కాంటెంప్లేటెడ్ డిజైన్డ్ ఆయకట్ కంటే తక్కువ సాగు జరుగుతోంది. మీరు రు . 1500 కోట్లు, రు. 2000 కోట్లు ఖర్చుపెడతామని అంటున్నారు, సంతోషం . కానీ మొత్తం 6 లక్షల ఎకరాలకు ఆల్‌రెడీ ఎక్స్‌పెండిచర్ చేయడం జరిగింది. బడ్జెట్ కేవలం రు. 10 కోట్ల నుండి రు.12 కోట్లు యిస్తే ఈ 6 లక్షల ఎకరాలు సాగులోకి వస్తుంది.

ప్రస్తుతం వున్న లిఫ్ట్ యిరిగేషన్ స్కీమ్స్‌ను మీరు విస్మరించి, క్రొత్త ప్రాజెక్టులకు పోవడం సమంజసమా అని అడుగుతున్నాను. అధ్యక్షా, మా ప్రాంతం నాగార్జునసాగర్ డ్యామ్ నుండి 60 కిలోమీటర్లకంటే తక్కువ డిస్టెన్స్‌లో వుండగా, 200 కిలోమీటర్ల అవతలి వారికి నీరు యిస్తున్నారు. The Nagarjunasagar Left Canal flows through my constituency and today the position is that the water flows to nearly 200 kms. away to Andhra area but our farmers are close to suicides because they do not have the water. 30, 40 ఎకరాల విస్తీర్ణంలో పత్తి, మిర్చి వేసుకున్న రైతులు టెయిల్ ఎండ్ ప్రాంతం జోన్ వన్‌లో నీరు లేక పంటలు పూర్తిగా డ్రై అయిపోయే పరిస్థితి వుంది. ఈ జోన్ వన్‌లో , ప్రత్యేకంగా మా ప్రాంతంలో కొన్ని సంవత్సరాల క్రితం నాగార్జునసాగర్ నీటిని వాడుకొని పంటలు పండించేవారు. ఈరోజు వాటర్ తక్కువగా వస్తూ, ఐడి క్రాప్ ఒక్క తడికి కూడా నోచుకోవడంలేదు. ఇది స్థిరీకరించబడిన ఆయకట్. ఇది రైతుల హక్కు. మా ప్రాంతాన్ని అన్యాయం చేస్తూ లెఫ్ట్ కెనాల్ నుండి వాటర్‌ను 200 కిలోమీటర్ల దూరం తీసుకుపోవడం జరిగింది. 60 కిలోమీటర్ల దూరంలో వున్న మాకు నీరు యివ్వకపోవడం అన్యాయం అని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. టెయిల్ ఎండ్ ఏరియాస్‌లో రైతులు వారి స్వంత ఖర్చుతో బోర్‌వెల్స్ వేసుకుంటే విద్యుత్ ఛార్జీలు మాత్రమే కాకుండా వాటర్ సెస్ కూడా వసూలు చేస్తున్నారు. ప్రాజెక్టు ద్వారా నీరు లభించక స్వంతగా బోర్ వేసుకొని యిరిగేట్ చేసుకుంటే వారికి డబుల్ ట్యాక్సేషన్ వేయడం జరుగుతోంది. నీటితీరువా మరియు విద్యుత్ బిల్, రెండూ కట్టవలసి వస్తోంది. ప్రభుత్వ దృష్టికి ఒక విషయం తీసుకువస్తున్నాను. మల్లెచెరువు, మఠంపల్లి మండలాలు నాగార్జునసాగర్ రిజిస్టర్డ్ ఆయకట్‌లో వుండి, గత కొన్ని సంవత్సరాలుగా నీరు సరిగా రాక బాధపడుతున్నారు. ఈ యొక్క రెండు మండలాలు హైయెస్ట్ రెవిన్యూ వోరియెంటెడ్ మండలాలు. In entire Andhra Pradesh highest revenue comes in these two mandals because the entire cement industries are based in these two mandals. హైయెస్ట్ రెవిన్యూస్ వస్తున్న ఈ రెండు మండలాలకు అదనపు బడ్జెట్‌ను కేటాయించాలని, సప్లిమెంటరీ స్కీమ్స్ చేపట్టాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మ.12.20

మీరు గత సంవత్సరం రీస్ట్రక్చరింగ్ ప్రాజెక్ట్ క్రింద వరల్డ్ బ్యాంక్ నిధులిచ్చారు. చాల సంతోషం . అయితే కనీసం ఇప్పటి నుండైనా రైతులు కట్టే నీటి తీరువా మీదనే నీటి సంఘాలకు నిధులు అందేలాగా చేస్తారా? చివరగా ఇరిగేషన్ అండ్ పవర్ మినిస్టర్లకు సంబంధించిన విషయం గురించి చెబుతున్నాను. స్మాల్ హైడ్రోస్ విషయంలో హైలెవెల్ కమిటీని ఏర్పాటు చేశామని చెప్పారు. గత రెండేళ్ల నుండి 500 మెగావాట్లకు సంబంధించిన అప్లికేషన్లు చిన్న చిన్న కారణాల వల్ల పెండింగ్‌లో ఉన్నాయి. మరి ముఖ్యమంత్రి గారు ఎప్పుడూ చైనా గురించి మాట్లాడుతూ ఉంటారు. మరి చైనాలో కేవలం కొన్ని లక్షల మెగావాట్లు కేవలం స్మాల్ హైడ్రోస్ వల్లనే ప్రొడ్యూస్ అవుతున్నాయి. మరియు డీసెంట్రలైజేషన్ ఆఫ్ పవర్ జనరేషన్ వల్ల కూడా అక్కడ జనరేషన్ పెరగడంతో పాటు లోవోల్టేజి సమస్యలు లేకుండా పోయాయి. కాబట్టి ఈ రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజానీకానికి ఎంతగానో ఉపయోగపడే స్మాల్ హైడ్రోస్ విషయంలో ప్రభుత్వం ఏమాత్రం జాప్యం చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ ముగిస్తున్నాను.

శ్రీ బి.దుర్గాప్రసాద రావు(గూడూరు): అధ్యక్షా, నెల్లూరు జిల్లా కలల పంట సమగ్ర సోమశిల, తెలుగు గంగ. ఆ నాడు ఈ సోమశిల ప్రాజక్టును 78 టి.ఎమ్.సి.ల కెపాసిటీ అంచనాలతో రూపొందించగా ఈ నాడు అది కేవలం 48టి.ఎమ్.సి.ల స్టోరింగ్ కెపాసిటీకి తగ్గిపోయింది. తెలుగు గంగ ప్రాజెక్ట్ 68టి.ఎమ్.సి.ల కెపాసిటీ అంచనాలతో రూపొందించగా ఈ నాడు అది కేవలం 15టి.ఎమ్.సి.ల స్టోరింగ్ కెపాసిటీకి తగ్గిపోయింది. అక్కడ ల్యాండ్ ఆక్విజిషన్ ప్రొబ్లమ్స్ వల పనులు సక్రమంగా జరగడం లేదని ఎన్నోసార్లు మంత్రిగారి దృష్టికి తీసుకురావడం జరిగింది. 75 శాతం కాంపెన్జేషన్ చెల్లించినప్పటికీ అక్కడ ఇంకా సమస్యలు అట్లాగే ఉన్నాయి. పోయిన సంవత్సరం అక్టోబర్ 16న వచ్చిన వరదల వల్ల బంగారుపేట, జంగాలపల్లి దగ్గర కె.పి.కెనాల్ బ్రీచ్ కావడంతో వచ్చిన నీటి వల్ల గూడూరు, సూళ్లూరుపేట, నాయుడుపేట ప్రాంతాలలోని చెరువులన్నీ తెగిపోయాయి. దాని గురించి అనేక సర్వేలు జరిపి నివారణ కోసం నివేదికలు కూడా ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రి గారు కూడా సందర్శించి అక్కడ లో ఈ చెరువులకు మరమ్మతులు చేస్తే ఎలా తెగిపోయాయని ఆశ్చర్యపోయారు. కాబట్టి ఆ కె.పి.కెనాల్‌ను మరింతగా మరమత్తులు చేసి స్ట్రెంగ్తెన్ చేయవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను. దానికి ఈ జంగాలపల్లికి సంబంధించి చాలా మైన్యూట్ ప్రొబ్లమ్ ఉంది. అదేవిధంగా అక్కడ ల్యాండ్ ఆక్విజిషన్‌కు సంబంధించి కూడా చెల్లింపు విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా కైవల్య రివర్‌కు వచ్చిన ఫ్లడ్స్ వల్ల అక్కడి వీవర్స్ మొదలైన వారు ఏన్నో ఇబ్బందులనెదుర్కొన్నారు. అక్కడికి సి.ఇ., మైనర్ ఇరిగేషన్ మినిస్టర్‌గారు కూడ సందర్శించడం జరిగింది. కాబట్టి ఇకమీదట ఫ్లడ్స్ వచ్చి అపార నష్టం కలగకుండా తగిన చర్యలు తీసుకోవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను. ఈ సోమశిల, తెలుగు గంగ కంప్లీట్ చేసినట్లయితే మా జిల్లాకు ఫ్లడ్స్ కూడా రావని తెలియజేస్తున్నాను. అయితే ఈ సంవత్సరం బడ్జెట్‌లో సోమశిల ప్రాజక్ట్‌ను పూర్తి చేయడం కోసం రు.193 కోట్లు అవసరమవుతుందని అంచనా వేయడం జరిగింది. ను అయితే ఈ సంవత్సరం బడ్జెట్‌లో సోమశిల ప్రాజక్ట్ కోసం కేవలం రు.60 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది. ఈ విధంగా కేటాయించినట్లయితేరెండేళ్లలో ఎలా పూర్తి చేస్తారని మంత్రి గారిని అడుగుతున్నాను. కాబట్టి దీనికి కావలసిన బడ్జెట్‌ను పెంచి వెంటనే పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. అదేవిధంగా ఈ సంవంత్సరం బడ్జెట్‌లో తెలుగు గంగ బ్రాంచ్ కెనాల్స్‌కు సంబంధిచిన ఊసే లేదు. ఈ తెలుగుగంగ బ్రాంచ్ కెనాళ్లు పూర్తి చేసినట్లయితే దాదాపు రెండు లక్షల 54 వేల ఎకరాలు గూడూరు, రాపూరు, సూళ్లురుపేట, సర్వేపల్లి ప్రాంతాలలోనిదాదాపు రెండు లక్షల 54 వేల ఎకరాలు సాగయ్యే అవకాశముంది. వీటిని వంద శాతం ప్రజల శ్రమదానంతో చేయడానికి ప్రజలు ముందుకొస్తే హైడ్రాలిక్ పర్టికులర్స్ పెండింగ్‌లో ఉన్నాయంటున్నారు. ఈ తెలుగుగంగ ఛీఫ్ ఇంజనీర్ ఆఫీసు శ్రీ కాళహస్తిలో ఉంటే ఈఈఖ సమావేశాలు నెల్లూరులో జరగడం వల్ల ఆ తెలుగుగంగ ఛీఫ్ ఇంజనీర్‌ను ఒక్కసారి కూడా నెల్లూరుఈఈఖ లో చూడలేకపోతున్నాము. అంటే ఆయన ఆ సమావేశాలకు హాజరు కావడం లేదని అందువల్ల ఈఈఖ సమావేశాలు నెల్లూరులో కాకుండా శ్రీ కాళహస్తిలోనే జరిపితే బాగుంటుందని మా జిల్లా మరియు కడప జిల్లా శాసనసభ్యులం ఎన్నోసార్లు అనుకొనడం జరిగింది. ఈ రోజున తెలుగుగంగ ప్రాజక్ట్ కోసం ఈ బడ్జెట్‌లో రు.84 కోట్లు మాత్రమే ఇచ్చారు. దానిని కంప్లీట్ చేయడానికి ఈ డబ్బు ఏమాత్రం సరిపోదు కాబట్టి కనీసం తెలుగుగంగ బ్రాంచ్ కెనాల్స్‌నా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవలసిన అవసరముంది. ంఅదేవిధంగా అక్కడ ప్రత్యామ్నాయ రోడ్ల కోసం టెండర్లు పిలవడం జరిగింది. ఆ రోడ్లకు

సంబంధించిన భూసేకరణ విషయంలో నష్టపరిహారం చెల్లింపు గురించి కొన్ని సమస్యలు తలెత్తడం జరిగింది. అక్కడ చాల మందికి 15 ఏళ్ల క్రితమే నష్టపరిహారం చెల్లించినప్పటికీ ఆ భూములను ఖాళీ చేయకుండా ఉన్నందు వల్ల ఆ పనులు మొదలుకాకుండా ఉన్నాయి. అదేవిధంగా బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారి భూములను సేకరించినందువల్ల వారి పునరావాసం కోసం ప్రత్యామ్నాయ ప్రభుత్వ భూములను మంజూరు చేసినప్పటికీ వాళ్లు కూడా ఆ భూములను ఇంకా ఖాళీ చేయనందువల్ల సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ సమస్యలన్నీ వెంటనే తీర్చడానికి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. అదేవిధంగా ఇక్కడ తరచుగా ఫ్లడ్స్ వస్తున్నాయి కాబట్టి వాటి నివారణ కోసం స్వర్ణముఖి, పెన్నార్ ఫ్లడ్ బ్యాంక్స్ నిర్మించినట్లయితే ఆ సమస్య నుండి అధిగమంచే అవకాశముంది. ఎన్నోసార్లు ఇక్కడ వరదలు వచ్చినప్పుడు ఎందో మంది అధికారులు వచ్చి చూసి సర్వేలు చేసి పోతున్నారు కాని ఆ వరదలు రాకుండా ఏమి చర్యలు తీసుకోవాలో పక్కాగా సూచించడం లేదు. సోమశిల రిజర్వాయర్ క్రెస్ట్ గేట్లు తెరిచినప్పుడు ఆ చుట్టుపక్కల నియోజకవర్గాల్లో జరుగుతున్న నష్టాన్ని నివారించడానికి స్వర్ణముఖి, పెన్నార్ ఆయకట్టుల ఎత్తు పెంచినట్లయితే ఈ వరద నష్టాన్ని నివారించే అవకాశాలున్నాయి. కాబట్టి అందుకు చర్యలు తీసుకోవలసిన అవసరముందని మంత్రి గారికి మనవి చేస్తున్నాను. నెల్లూరు జిల్లా సమగ్ర అభివృద్ధి గురించి ముఖ్యమంత్రి గారు ఫర్మ్‌గా ఉన్నారు కాబట్టి మరొక మూడు సంవత్సరాల్లో ఈ జిల్లాను సస్యశామలం చేస్తాననివారు ప్రకటించడం జరిగింది కాబట్టి సమగ్ర సోమశిల, తెలుగుగంగ ప్రాజెక్ట్ పనులను సత్వరమే పూర్తి అయ్యేలా చర్యలు తీసుకొని అపర భగీరథుడు అని మా నెల్లూరు ప్రజలతో కీర్తింపబడాలని కోరుతున్నాను. ఆవిధంగా ముఖ్యమంత్రి గారు ప్రకటించిన మేరకు సాధ్యమైనంత త్వరలో మా జిల్లాలోని ప్రాజక్టులను సత్వరమే పూర్తయ్యేలా చర్యలు తీసుకోవలసిందిగా ఇరిగేషన్ మంత్రి గారిని కోరుతున్నాను.

మ 12.30

ముఖ్యంగా ఈ సోమశిల తూర్పు, దక్షిణ కెనాల్స్‌ను ఎప్పటి నుంచో అనాదిగా త్రవ్వుతున్నామని అంటున్నారు. సంగం బ్యారేజీని నిర్మించినట్లయితే దాదాపు 75 లక్షల ఎకరాలు సాగులోకి వచ్చి రైతులకు ఉపయోగపడే పరిస్థితి వుంది. ఈ సంగం బ్యారేజీకి సోమశిల నీరు వదలినప్పుడెల్లా ఇసుక బస్తాలు వేసి హెడ్డప్ చేస్తే గాని కావలి కెనాల్‌కు వాటర్ పోయే పరిస్థితి లేదు. కాబట్టి ప్రతిసారీ ఈవిధంగా ఒక తరుణోపాయంగా తాత్కాలికమైన నివారణ చేసే కార్యక్రమం కాకుండా పక్కాగా పర్మనెంటుగా వుండేలా చర్యలు తీసుకోవాలి. మన ముఖ్యమంత్రిగారి ఆలోచనా విధానం ఏదైతే వుందో ఆ దిశలో ఆలోచించాలి. సంగం బ్యారేజీని నిర్మిస్తామని, ఎఐబిపి క్రింద దీన్ని ఇన్‌క్లూడ్ చేస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. కాబట్టి దీన్ని ప్రధానంగా గుర్తు పెట్టుకోవాలి. ఈ బడ్జెటులో కూడా దీనికి కేటాయింపులు చేయడం జరగలేదు. నెల్లూరు జిల్లాలోని తెలుగు గంగ బ్రాంచి కెనాల్స్‌కు, సంగం బ్యారేజీకి, సోమశిల ప్రాజెక్టుకు ప్రాధాన్యం ఇచ్చి సంపూర్ణ స్థాయిలో వాటిని తీసుకొచ్చినట్లయితే నెల్లూరు జిల్లాలో కరువు కాటకాలు, ఫ్లడ్స్ వచ్చే పరిస్థితి వుండదని తెలియజేస్తున్నాను.

ఇకపోతే ఎస్.ఎస్. కెనాల్, అంటే సోమశిల-స్వర్ణముఖి కెనాల్ వుంది. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలైన రాపూర్ మండలం, వెంకటగిరి, డక్కలి, ఏర్పేడు, ఏ ప్రాంతాలకైతే తెలుగుగంగ పారే పరిస్థితి లేదో, వంటి ప్రాంతాలకు ప్రధానంగా ఇది ఉపయోగపడుతుంది. దీని వల్ల దాదాపు 1700 క్యూసెక్స్ సెప్టెంబర్ నుంచి డిసెంబర్ వరకు వరద కాలువలో నీరు సమృద్ధిగా లభిస్తుంది . సమగ్రంగా ఈ సోమశిల-స్వర్ణముఖి కి ఏర్పేడు దగ్గర లింక్ కెనాల్ వచ్చినట్లయితే చాలా ఉపయోగకరంగా వుంటుంది. సోమశిలకు ఎస్యూర్డ్ వాటర్ వుందని కొంతమంది చెబుతున్నారు. కండలేరు క్రింద కొంత మెట్ట ప్రాంతం వుంది. తెలుగుగంగ, సోమశిల ప్రాజెక్టుల వల్ల నీరు లభించని ప్రాంతాలు కొన్ని వున్నాయి, ఆ ప్రాంతాల వారికి ఈ లింకు కెనాలు వల్ల సంపూర్ణంగా ప్రయోజనం చేకూరే పరిస్థితి వుంది. దాదాపు రెండు లక్షల యాభై వేల జనాభాకు నీరు లభించే పరిస్థితి వుంది. కొండను ఆనుకుని వున్న పడమటి కనుమలలో కొంత మెట్ట ప్రాంతం వుంది. ఈ లింక్ కెనాల్ వల్ల ఈ ప్రాంతానికి ప్రయోజనం చేకూరుతుంది కాబట్టి ఈ ఎస్.ఎస్. కెనాలును డీటెయిల్డ్‌గా ఎగ్జామిన్ చేయవలసిన అవసరం వుంది. ఇది సెంట్రల్ గవర్నమెంట్ కావేరీ ప్రాజెక్టులో వున్న ప్పటికీ దీన్ని ఆ దిశలో ఆలోచించి బడ్జెటులో ప్రొవిజన్ ఏర్పాటు చేశారు. దీన్ని థొరో ఇన్వెస్టిగేషన్

చేయాలని కోరుతున్నాను. నెల్లూరు జిల్లాలో వున్న తెలుగుగంగ, సోమశిల, ఎస్ఎస్ కెనాలు, సంగం బ్యారేజీలను కంప్లీట్ చేసినట్లయితే ముఖ్యమంత్రిగారిని ఆ జిల్లా ప్రజలు అపర భగీరథుడు అని పొగిడే పరిస్థితి వుంది. ఆ విధంగా ప్రయత్నం చేయాలని కోరుకుంటూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. గెడ్డన్న(ముథోల్): అధ్యక్షా, తమరికి ముందుగా నేను ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఎందుకంటే ఇది ఒక మంచి సబ్జెక్ట్ . ఇరిగేషన్ కాని, కరెంటు గాని ఇవన్నీ రైతులకు సంబంధించిన సబ్జెక్ట్స్ . మనకు రైతులు చాలా ముఖ్యం . ఎందుకంటే రైతులే మనకు, మన దేశానికి వెన్నెముక. ఈవిధంగా రైతులే వెన్నెముక అని చెప్పుకుంటూ చెప్పుకుంటూ ఎంతోమంది మహా నాయకులు పోయారు. మహాత్మాగాంధీ గారు కూడా రైతులే దేశానికి వెన్నెముక అని చెప్పారు. ఇప్పుడు కూడా ఎలక్షన్స్ వచ్చినప్పుడెల్లా రైతులే వెన్నెముకని అంటారు. వెన్నెముక, వెన్నెముక అంటూనే చివరికి ఆ బొక్కల్నే విరగ్గొట్టే పరిస్థితి ఈనాడు వుంది. ఎందుకంటే అధ్యక్షా, మీరు పెద్దలు, వ్యవసాయం చేస్తున్న వాళ్లేనని అనుకుంటాను. మీరు కూడా వ్యవసాయం చేసే రైతు బిడ్డేనని అనుకుంటున్నాను. మీరు ఒక సారి వ్యవసాయం లెక్కలు చూసినట్లయితే, మీకు అప్పులే వున్నాయి గాని మీకు ఏమీ మెనకబడదు. ఇక్కడ దొరికే జీతం కలుపుకుంటేమో చెప్పలేము గాని లేకుంటే అంతా అప్పులే. కాబట్టి రైతులను చూడవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. వాళ్లే మనల్ని ఇక్కడికి పంపుతున్నారు, రైతులు, రైతు కూలీలే ఇక్కడికి పంపిస్తున్నారు. మనం పొద్దున నాష్ట చేసి వచ్చాం, రైతు గోధుమన పండించకోతే మనం ఏమై పోతామో తెలుసుకోవాలి. దేశానికి, దేశ ప్రజానీకానికి రైతు ఒక జల . చెలిమలో నీరు తోడినకొద్దీ వస్తూనే వుంటుంది. అవిధంగా రైతు జేబులో డబ్బు వుంటే అది అందరి దగ్గరా వున్నట్లే . కాబట్టి ఆ జల ఎండిపోకుండా మనం వాళ్లకు ఏమైనా చేయవలసిన అవసరం వుంది. ఏదైనా చేయాలంటే ఒక మంచి టీము వుండాలి. ఇరిగేషన్ డిపార్టుమెంటులో ఆవిధమైన మంచి టీము వుంది, సిఇ లు, సెక్రటరీలు, ఇఎన్సి తదితరులు నీతిపరులున్నారు. ఇతర డిపార్టుమెంట్లలో కూడా నీతిపరులుంటారని అనుకుంటున్నాను. ధనం రెండు రకాలు, ఒకటి – డబ్బు రూపంలో వుండే ధనం, రెండవది – ఆశీర్వాద ధనం . రైతుల ఆశీర్వాదం తీసుకుంటేనే అది పెద్ద ధనం క్రింద భావించాలి. ఒక నెల రోజుల క్రితం శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో ఏమి నష్టం జరిగింది, ఏమి చేయవలసి వుందని వారు మమ్ములను అడిగినందుకు వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈ అసెంబ్లీలో ఒక పద్ధతి వుంది . అదేమంటే ఏ పార్టీ వారు ఆ పార్టీ నాయకులను పొగడడం జరుగుతోంది, మన నాయకులను మనం పొగడడం ఏమిటి? మన నాయకులను ప్రజలు పొగడాలి కాని, మనం పొగుడుకుంటే లాభమేమిటి? ఎప్పుడో సర్ ఆర్థర్ కాటన్‌గారు ఆంధ్రలో ధవళేశ్వరం ఆనకట్ట కట్టారు. అక్కడ ఆయనను దేవునిగా భావించి ప్రజలు మొక్కుతున్నారు. అలాగే ప్రకాశం బ్యారేజీ కట్టారు, కట్టిన ఇంజినీర్లను దేవుళ్లుగా భావించి మొక్కుతున్నారు. వారి ఆశీర్వాదంతోటే ఈరోజు మనం బియ్యం ఇస్తున్నాం . పండిట్ నెహ్రూ గారు భాక్రానంగల్ ప్రాజెక్టును, నాగార్జునసాగర్ ప్రాజెక్టును, పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టులను కట్టారు. ఈనాడు కావలసిన వరి ధాన్యాన్ని పండించి బియ్యం ఇస్తున్నాం . ఆంధ్రకు అన్నదాత అనే పేరుంది. ఎవరి వల్ల ఈపేరు వచ్చింది? ఆరోజు వున్న నాయకుల వల్ల, ఇంజినీర్ల వల్ల ఆపేరు మనకు వచ్చింది. అందువల్ల ఇప్పుడు కూడా నేను కాంగ్రెస్ వాణ్ణి అయినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి కంగ్రాచ్యులేషన్స్, థ్యాంక్స్ చెబుతున్నాను. మాదగ్గర సుద్దవాగు ప్రాజెక్టును కడతామని చెప్పారు. మా నెహ్రూ గారి పేరు తీసుకోకపోయినా చంద్రబాబు నాయుడు గారి పేరు తీసుకుంటున్నాను . గౌరవ మంత్రిగారు కడియం శ్రీహరి గారు కూడా చెప్పారు, పోచంపాడు ప్రాజెక్టు , సిల్ట్ అరెస్టెడ్ స్కీములను, కాలువలను చేసి తీరుతామని చెప్పారు, అందుకు వారికి కూడా నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. కాని మేము ఇప్పుడు శ్రీరాంసాగర్‌లో మునిగిపోయిన వాళ్లం . మా ప్రాంతం ముంపుకు గురి కావడం వల్ల మా తల్లిదండ్రులు, తాతలు, ముత్తాతల గోరీల దగ్గరకు పోయి దీపం పెట్టే అవకాశం కూడా లేదు మాకు. ఆదిలాబాదు జిల్లా, నిజాంబాదు జిల్లాల్లో దాదాపు 30, 40 గ్రామాలు మునిగిపోయాయి. అయినా మాకు బాధ లేదు, ఎందుకంటే మా క్రింద కొంతమంది రైతులు బతుకుతున్నారు. 1983, 89లో బ్యాక్ వాటర్ వల్ల చాలా గ్రామాలలోని ఇళ్లల్లోకి నీరు వచ్చింది. వర్షాకాలం వచ్చిందంటే ఆ ఇళ్లల్లోని వారు నిద్రపోకుండా మేల్కొనే వుంటున్నారు.

మ.12.40

ఎప్పుడు నీరు వస్తుందో, ఎప్పుడు వరదలు వస్తాయోనని భయపడుతున్నారు. ఊరూరు లేపాలని, కాంపెన్‌సేషన్ ఇవ్వాలని అనటంలేదు. కనీసం ఎన్ని ఇండ్లలో నీరు వస్తుందో అన్ని ఇండ్లకు కాంపెన్‌సేషన్ ఇచ్చి లేపాలని తమరిని నేను ప్రార్థిస్తున్నాను. మా రహదారులకు రెండువైపులా వ్యవసాయభూములే. ఆడవారు పిల్లలకు పాలు త్రాపించటానికి పొలాలనుండి వస్తుంటారు. సుద్ద వచ్చినప్పుడు, నీరు వచ్చినప్పుడు వారు తమ ఊర్లలోకి కూడా పోకుండా వేరే జాగాల్లో పండుకోవలసి వస్తోంది. పిల్లలకు పాలు త్రాగించటానికి పోయే అవకాశం కూడా లేదు. మన ఇంజనీర్ మారుతిగారు, ఇ.ఎన్.సి.గారిని ప్రార్థిస్తే అటువంటి జాగాల్లో 16 డామ్స్ ఇచ్చారు. ఆ 16 పూర్తికాలేదు, అట్లానే ఉండిపోయాయి. వాటిని త్వరగా పూర్తిచేసి అక్కడి ప్రజల ఆశీర్వాదం తీసుకోవాలని తమరిని ప్రార్దిస్తున్నాను. ప్రాజెక్ట్ సర్వేలో ఎక్కడదాకా నీరు వచ్చిుందని బండలు, పోల్స్ పాతారో అంతకంటే ఎక్కువ దూరం నీరు వస్తున్నది. అందువల్ల అక్కడ ఇళ్లు మునిగిపోతున్నాయి. కనుక ఇంకొకసారి సర్వే చేపించాలని కోరుతున్నాను. వారెంత ఇమాందారులో, నీతినిజాయితీ ఉన్నవారో చెబుతాను. 1984లో స్వర్గీయ ఎన్.టి. రామారావుగారు, ఆయన ఎక్కడ ఉన్నాడో, దేవుడు ఆయనకు మేలు చేయాలని, ఆయనకు స్వర్గప్రాప్తి కలుగచేయాలి. ఎన్.టి. రామారావుగారు సిల్ట్ అరెస్ట్ స్కీమ్ క్రింద 152 చెరువులు, 26 ఆనకట్టలు మాకు ఇచ్చారు. మా ఏరియాలో 7 నదులు ఉన్నాయి. పోచంపాడు మనకు దక్కాలన్నా, ఏ ప్రాజెక్ట్ మనకు దక్కాలన్నా సిల్ట్ రాకుండా చూడటం మన ధర్మం. అప్పటి సెక్రటరి నటరాజన్‌గారు, రామన్‌గారు ఎన్నోసార్లు మీటింగ్స్ పెట్టి సిల్ట్ తొలగించటానికి స్కీమ్స్ తీసుకున్నారు. ఆ కార్యక్రమం సగం అయినది, సగం ఉండిపోయినది. దానిక్రింద మీరు ఇప్పుడు రూ.12 కోట్లు ఖర్చుచేస్తే సుమారు 20,000 ఎకరాలు సాగులోకి వస్తుంది. 20,000 ఎకరాలు సాగులోకి రావాలంటే 90 కోట్ల రూపాయలు కావాలి. ఇటువంటి స్కీమ్స్ వెనుకబెట్టి మన రాష్ట్రానికి, దేశానికి, తెలంగాణాకు అన్యాయం చేస్తున్నారు. తెలంగాణా అని కాదు, మేము మునిగిపోయాము కాబట్టి అడుగుతున్నాము. తమరు (మంత్రివర్యులు) చాలా అదృష్టవంతులు, తమరు చాలా పుణ్యం చేయటంవలన ఈ డిపార్ట్‌మెంట్ వచ్చింది. తమరికి ఒక షేర్ చెబుతాను.

شعر بولتا ہوں سنئے ' اردو میں آپ کو سمجھ میں آتا ہے۔ اگر سمجھ میں نہیں آتا تو بازو والوں سے پوچھئے :۔

مٹادے اپنی ہستی کو اگر کچھ مرتبہ چاہے
کہ دانہ خاک میں ملکر گل وگلزار ہوتا ہے

---

భూమిలో ఒక విత్తనం విత్తితే దాని తరువాత ఎన్నో విత్తులు మొలకెత్తుతాయి. ఆ విత్తు మట్టిలో కలసిపోతుంది.

مٹادے اپنی ہستی ' اپنی ہستی بڑی ہستی نہیں ہے' پیسہ بڑا نہیں ہے ' نام بڑا نہیں ہے' پُنّایا بڑا ہے ' ثواب بڑا ہے غریبوں کی سیوا بڑی ہے۔

---

మీకు పైసలపైన ఆశలేదు, నేను అంతా సర్వే చేసుకున్నాను. మీ ఇరిగేషన్ టీమ్‌కు కూడా ఆశలేదు, నిస్వార్థమైన టీమ్ ఉంది. మంచి టీమ్ ఉంది కాబట్టి తెలంగాణాకు జరిగిన అన్యాయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. రాయలసీమలోగాని, సర్కారులోగాని ఇరిగేషన్ టేకప్ చేస్తే తప్పులేదు. మాకు మాత్రం మీరు ఇప్పుడు గోదావరి వాటర్ యుటిలైజేషన్ ప్రోగ్రామ్ పెట్టారు. పెద్దలు, గౌరవ ముఖ్యమంత్రిగారు ఆదిలాబాద్‌ను ఒక మోడల్ జిల్లాగా చేస్తామన్నారు. మాకు ఆ విశ్వాసం ఉన్నది.

ఆయనపైన విశ్వాసం పోలేదు. ఇంకా కొన్ని రోజులు ఆ విశ్వాసం ఉంటుంది. మాకు వాటర్ చాలా ఉన్నది. మహారాష్ట్రనుండి నా బాసరలోకే ముందు గోదావరి వస్తుంది. నాకు ఒక్క లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ అయినా ఉన్నదా? ఇది అన్యాయం. ఐ.ఐ.టి. బాసరవి తెస్తున్నందుకు మధ్యప్రదేశ్, మహారాష్ట్ర , ఆంధ్ర వారందరికీ థాంక్స్ చెబుతున్నాను. ముఖ్యమంత్రిగారికి, మంత్రులకు, ఒక్కొక్క గౌరవసభ్యునికి థాంక్స్ చెబుతున్నాను. గోదావరి నది నా నియోజకవర్గంనుండే వస్తుంది కాబట్టి రామన్‌గారు సెక్రటరీగా ఉన్నప్పుడు బ్రహ్మేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ సర్వే చేపించారు. మాకు 15, 20 కిలోమీటర్ల ఏరియాలో గోదావరి ఉన్నది. అక్కడ మీకు నచ్చినచోట 5, 6 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్‌పెట్టి 30 వేలనుండి 40 వేల ఎకరాలకు నీరు ఇవ్వాలని తమకు వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను. పోచంపాడు, శ్రీరాంసాగర్ ప్రాజెక్టులక్రింద మునిగిన గ్రామాలకు కమ్యూనికేషన్ ఇవ్వాలి. గోదావరి నీటిలో సిల్ట్ పేరుకుపోవటంవల్ల మా పశువులు నీరు త్రాగటానికి వెళ్లి దిగబడిపోయి చనిపోతున్నాయి. నేను గోదావరి ఒడ్డుకు వెళ్లి పశువుల డెడ్‌బాడీస్ చూసి చెబుతున్నాను. ఏయే గ్రామాలకు నష్టం జరిగినదో ఆయా గ్రామాల్లో మీరు మందిరాలు, మసజిద్‌లు, త్రాగునీరు, పశువులకు నీరు, దోబీఘాట్స్, లింక్ రోడ్స్ , ఇంటర్నల్ రోడ్స్ మొదలైనవి కల్పించాలని కోరుతున్నాను. వారికి ఇంకో జీవితం వచ్చింది కాబట్టి ఒక స్పెషల్ బ్యాంక్ అక్కడ పెట్టి మునిగిపోయిన ఏరియా డెవలప్ చేయాలని రిక్వెస్ట్ చేస్తున్నాను.

آپ تھوڑی مہربانی کیجئے -------

آپ کو ایک شعر بولتا ہوں :

آپ اتنے بلند ہیں کرنم سری ہری صاحب ۔

خودی کو کر بلند اتنا کہ ہر تقدیر سے پہلے

خدا بندے سے خود پوچھے' بتا تیری رضا کیا ہے

ہوم منسٹر صاحب سمجھ گئے ہوں گے۔

---

కడియం శ్రీహరిగారు గౌరవనీయులు, పెద్దలు. ఎంతో ప్రార్ధన చేస్తేనేగాని ఈ శాఖకు మంత్రి కావటం జరగదు.

مہربانی کریئے آپ کا نصیب بلند ہو اور بلند رہے' کسانوں کا آشیرواد لے بلند رہے ۔

---

మ.12.50

నూటికి 95 మంది రైతులు అప్పులలో ఉన్నారు. రైతులు, రైతు కూలీలు పంపితే మనం ఇక్కడకు వచ్చాము. ఎలక్ట్రిసిటీవారు వెళ్లి వారి ఫ్యూజులు అన్నీ పీకుతున్నారు. అయ్యా సుబ్బారాయుడుగారూ, మా ఆదిలాబాద్ జిల్లాలో గోదావరి ఉంది. పెనుగంగ, ప్రాణహిత, పెద్దవాగులు ఉన్నాయి. తెలంగాణా ఏరియాకు చాలా డెవలప్‌మెంటల్ స్కీమ్స్ ఇవ్వాలి. తెలంగాణా

అంటున్నానని ఆంధ్రకు చెయ్యొద్దని కాదు. ఆంధ్రకు, రాయలసీమకు కూడా చెయ్యాలి. తెలంగాణాకు అన్యాయం జరిగిందని మీరు వచ్చారు. ఎన్ని స్కీమ్స్ తెలంగాణా కొరకు చేయగలరో అన్ని స్కీమ్స్ చేయండి. మీకేమి ఫర్వాలేదు. చంద్రబాబునాయుడుగారు ఉన్నన్ని రోజులు అప్పు తీసుకురావటంలో ఎప్పుడూ వెనుకాడరు. మీకు డబ్బు తక్కువ పడనీయడు. ఆయనకు ఆ దశ ఉన్నది. ప్రతి రాజకీయ నాయకుడు ఆయనను మరలా ఉండాలని అంటాడు. మా నాయకుడు రాజశేఖరరెడ్డిగారు ఈరోజో, రేపో ముఖ్యమంత్రి కాక తప్పదు. ముఖ్యమంత్రి అయిన తరువాత ఆయన కూడా మరచిపోరాదు. చంద్రబాబునాయుడుగారికి మరలా ముఖ్యమంత్రి అయ్యేది ఉంది. ముఖ్యమంత్రి పదవి కాంగ్రెస్‌కు, తెలుగుదేశంకు తప్పితే మరొకరికి కాదు. నేను ఏదో జోక్‌గా అన్నాను. ముఖ్యమంత్రి అయ్యే అదృష్టం ఎవరికి ఉందో మనం చెప్పలేము.

میں مکھیا منتری کے بارے میں ایک شعر کہنا چاہتا ہوں

ہاتھوں سے بہت جھٹکا پٹکا — زنجیر کے آگے کچھ نہ چلا

تدبیر بہت سے ہے اکبر — تقدیر کے آگے کچھ نہ چلا

آپ کو کچھ سمجھ میں نہیں آیا ہوگا شاید...........

---

మనం ఎన్ని పైసలుపెట్టి ఓట్లు కొన్నప్పటికీ చివరకు కావలసింది అదృష్టమే. మా పైసలు పనికిరావు, మీ పైసలు పనికిరావు. జనంలో తెలివి వచ్చింది. మేము పైసలు ఇచ్చినా మమ్మల్ని నమ్మరు, మీరు పైసలు ఇచ్చినా మిమ్మల్ని నమ్మరు. చేసిన పనే మనకు వచ్చేది. ప్రజలు అవకాశం ఇచ్చారు. ఆ అవకాశాన్ని పోగొట్టుకోకుండా పనిచేసి నాలుగు కాలాలపాటు పేరు గుర్తుంచుకోగలిగేట్లు చూసుకోగలగాలి. ఈయన కాలంలో ఇది అయినదని ప్రజలు గుర్తుంచుకోగలగాలి. పేరు గుర్తుంచుకునేట్లు పనిచేయాలి. నేను కూడా మీలాగానే ఉన్నాను, మీరు కూడా నాలాగానే ఉన్నారు. పనిచేయాలని చెబుతున్నాను. సుబ్బారాయుడుగారూ, మీరు చూస్తే యువకులుగా ఉన్నారు, చాలా యువకులు. కాని మీరు కరెంట్ డిపార్ట్‌మెంట్ తీసుకుని ప్రజల ఆశీర్వాదం తీసుకునే బదులు తిట్లు పడుతున్నారు. మీరు ఎన్ని తిట్లు తిట్టినా పడేట్లుగానే ఉన్నారు. ఆ ఓపిక మీకు ఉన్నది. మీరెప్పుడూ నవ్వుతూ మాట్లాడతారు. కనుకనే ఆ ఓపిక మీకు ఉన్నది. ఒక మోటారు కాలిపోతే ఇవ్వటానికి మీవద్ద రూ.2000 నుండి రూ.3000 కూడా లేవా? మా ఏరియాలో నూరు మోటార్లు ఉంటే కేవలం ఒకటి, రెండు ట్రాన్స్‌ఫార్మర్లు పెడితే సరిపోతుందా? కరెంట్ విషయంలో మాత్రం రైతులు చాలా బాధల్లో ఉన్నారు. మీరందరూ కలసి పాపం రమాకాంతరెడ్డి, మంచివాడిని తెచ్చుకున్నారు, చాలా మంచివారు. సంపత్‌గారు కూడా మంచివారే. రైతులను ఇంతగా ఎందుకు బాధపెడతున్నారని వారిని అడిగితే తమ చేతుల్లో ఏమీ లేదని, పాలసీ డెసిషన్ తీసుకోవాలని అన్నారు. ముఖ్యమంత్రిగారికి, తమకు మేమందరం కలసి ప్రార్థనచేస్తున్నాము. నేను మాత్రం ప్రార్థనే చేస్తున్నాను. కరెంట్ విషయం కొంచెం బాగుచేయాలి. ఫ్రీగా ఇవ్వమని మేము అనటం లేదు. ఫ్రీగా మీరు ఇవ్వరు, మేము ఇస్తాము. మాకు కొంచెం సరైన రీతిలో, రైతు ఎప్పుడు అడిగితే అప్పుడు కరెంట్ ఇచ్చేట్లు చూడాలి. కరెంట్ బోర్లపైన మా జీవితం ఎక్కువగా ఆధారపడి ఉన్నది. కనుక రైతు అడిగినట్లు కరెంట్ వచ్చేట్లు చూడాలని కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలియచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ పై. ఎల్లారెడ్డి(మక్తల్): అధ్యక్షా, ఇరిగేషన్ డిమాండ్స్‌పైన మాట్లాడటానికి అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. అతి తక్కువ వర్షపాతం కలిగిన జిల్లా మహబూబ్‌నగర్ జిల్లా. అతి తక్కువ సాగునీటి సౌకర్యం కలిగిన జిల్లా మహబూబ్‌నగర్ జిల్లా. యావత్ రాష్ట్రంలో వ్యవసాయ కూలీలు వలసపోయే జిల్లా కూడా మహబూబ్‌నగర్ జిల్లా. ఈ విషయం తమరికి తెలియంది కాదు. ఒకసారి గత చరిత్రను పరిశీలిస్తే స్టేట్స్ రీఆర్గనైజేషన్ సమయంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటప్పుడు మహబూబ్‌నగర్ జిల్లాకు తీరని నష్టం జరిగింది. ఆ రోజుల్లో గ్రేటర్ హైదరాబాద్ స్టేట్ ఉన్నప్పుడు, గుల్బర్గా జిల్లాలో యాదగిరి తాలూకాలో తుంగమెట్ట వద్ద భీమా ప్రాజెక్ట్ కట్టి ఉంటే మహబూబ్‌నగర్ జిల్లాలో 5, 6 లక్షల ఎకరాలకు ఎక్కువ గ్రావిటీద్వారా నీటి సౌకర్యం అంది ఉండేది. అది

పోగొట్టుకున్నాము, దురదృష్టం. ఈనాడు దానిగురించి విచారించినా ప్రయోజనంలేదు. జాతీయస్థాయిలో ప్రయోజనాలను కాపాడేందుకు పెద్దలు నిర్ణయం తీసుకున్నారు కాబట్టి ఈనాడు నష్టపోయామని విచారిస్తే వచ్చేది కాదు. భీమా ప్రాజెక్ట్, కల్వకుర్తి ప్రాజెక్ట్, నెట్టెంపాడు ప్రాజెక్ట్ల పేర్లు ఎప్పటినుండో వింటున్నాను. నేను విద్యార్థి దశనుండి భీమా ప్రాజెక్ట్ పేరు వింటున్నాను. ఎప్పుడూ రాజకీయ నాయకులు ఎన్నికల్లో ఈ ప్రాజెక్ట్ల పేర్లు చెబుతూ వచ్చేవారు. వాస్తవంగా ఈ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాతే భీమా ప్రాజెక్ట్యొక్క సమగ్ర సర్వే జరపడం జరిగింది. వాస్తవానికి భీమా నదిలో నీరు లేవు. కృష్ణా నది నా నియోజకవర్గంద్వారానే ఆంధ్రప్రదేశ్లోకి వస్తుంది.

మ.1.00

భీమానది కృష్ణానదిలో నా నియోజకవర్గంలోనే కలుస్తుంది. అయినప్పటికి సాగునీటికి, త్రాగునీటికి మాకు అనేక యిబ్బందులు వున్న విషయం తమకు తెలుసు. యన్.టి రామారావుగారు ముఖ్యమంత్రి అయిన తరువాత సమగ్ర సర్వే కోసం ఆదేశించారు. అప్పుడే సమగ్ర సర్వే చేయించడం జరిగింది. తదుపరి మన ప్రియతమ నాయకుడు చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత , భీమాకు ఏవిధంగాను నీరు కేటాయించబడనందున, కృష్ణా మోడ్రనైజేషన్ ద్వారా 20 టియంసి వాటర్ను భీమాకు కేటాయింపు చేయించడం జరిగింది. నిజంగా చంద్రబాబునాయుడుగారు ఈ రకంగా మహబూబ్నగర్ జిల్లాకు వరం ప్రసాదించారని చెప్పవచ్చు. మహబూబ్నగర్ జిల్లా రైతాంగం చంద్రబాబునాయుడు పట్ల కృతజ్ఞతతో వుంటుంది. ఆ రకంగా భీమాకు నీటిని కేటాయించడమే కాకుండా సిడబ్ల్యుసి క్లియరెన్స్ను కూడా చంద్రబాబునాయుడుగారు పొందడం జరిగింది. ఈ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా వుండి, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వుండగా 1996లో సిడబ్ల్యుసి క్లియరెన్స్ను పొందడం జరిగిందని మనవిచేస్తున్నాను. వాస్తవంగా తెలుగుదేశం ప్రభుత్వానికి, చంద్రబాబునాయుడు గారికి చిత్తశుద్ధి వుంది కాబట్టే ఎంతో ప్రయత్నం చేసి, కృషి చేసి కేంద్ర జలసంఘం నుండి ఎన్నో ప్రాజెక్టులకు అనుమతిని తీసుకొని రావడం జరిగింది. అందులో భీమా ప్రాజెక్టు ఒకటి అని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, భీమా ప్రాజెక్ట్ లిఫ్ట్ యిరిగేషన్ స్కీమ్. కృష్ణా బ్యాక్ వాటర్ను జూరాల ప్రియదర్శిని ప్రాజెక్ట్ ద్వారా లిఫ్ట్ చేసి సంగంబండ ప్రాజెక్ట్ రిజర్వాయర్ మొదటి స్టేజ్లో నీరు వేసి, తద్వారా నీటిసౌకర్యం కల్పించాలని వుద్దేశించడం జరిగింది. ఆయొక్క సంగంబండ ప్రాజెక్టుకు 1995 డిసెంబర్లో ముఖ్యమంత్రిగారు దయతో శంఖుస్థాపన చేశారు. సంగంబండ ప్రాజెక్టు కోసం గత నాలుగైదు సంవత్సరాలుగా బడ్జెట్లో నిధులను కేటాయించినప్పటికీ అనుకున్న విధంగా ప్రగతిని సాధించలేకపోయినాము. సంగంబండ ప్రాజెక్టును ముఖ్యమంత్రిగారు జెబిఐసి స్కీమ్లో ప్రతిపాదించడం మా అదృష్టంగా మేము భావిస్తున్నాము. తప్పకుండా జెబిఐసి ద్వారా నిధులు మంజూరు అవుతాయి కాబట్టి , ప్రభుత్వం బడ్జెట్లో రు. 30 కోట్ల నుండి రు. 40 కోట్ల వరకు కేటాయించినట్లయితే, మరొక నాలుగైదు నెలల్లో వచ్చే జెబిఐసి నిధులనుండి ఎడ్జెస్ట్ చేసుకోవచ్చు కనుక ఆ విధంగా చేయవలసిందిగా ప్రభుత్వాన్ని తమ ద్వారా కోరుతున్నాను. అధ్యక్షా, మైనర్ యిరిగేషన్ మంత్రిగారు యిక్కడ దృష్టి వుంచాలని కోరుతున్నాను. రు. 40 కోట్ల వరకు ఖర్చు చేసినట్లయితే ఎర్త్ డ్యామ్, స్పిల్ వే తదితర కార్యక్రమాలను చేపట్టడానికి అవకాశం వుంటుంది. అందుకు కావలసిన ఎస్టిమేట్స్ రెడీగా వున్నాయి. ఈయొక్క బడ్జెట్లో ప్లాన్ క్రింద తప్పకుండా రు. 40 కోట్లు కేటాయించవలసిందిగా కోరుతున్నాను.

అధ్యక్షా, కల్వకుర్తి ప్రాజెక్ట్ మా జిల్లాలో వున్న పెండింగ్ ప్రాజెక్టు. ఇది నాలుగు నియోజకవర్గాలకు నీరు యిచ్చే ముఖ్యమైన ప్రాజెక్టు. దీనిమీద లిఫ్ట్ ద్వారా నీరు యివ్వడానికి మొదట్లో సర్వే చేసినప్పుడు 10, 11 స్టేజెస్ కావాలని అన్నారు. స్వర్గీయ మాధవరెడ్డిగారి పేరుతో చేపట్టిన యస్యల్బిసికి నూతన పద్ధతులను చేపట్టి పూర్తి చేసిన విధంగా, దీన్ని కూడా చేపట్టినట్లయితే కేవలం మూడు స్టేజెస్తోనే, మూడు లిఫ్ట్ల ద్వారా దాదాపు 2 లక్షల 5 వేల ఎకరాల భూమికి నీరు అందించవచ్చు. తద్వారా 262 గ్రామాలు లాభపడతాయి. ముఖ్యమంత్రిగారిని, మేజర్ యిరిగేషన్ మినిస్టర్ గారిని, తప్పకుండా ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి కావలసిన అన్ని చర్యలను తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఈ ప్రాజెక్టు కొరకు సుమారు రు. 50 కోట్లు ప్లాన్

బడ్జెట్ క్రింద కేటాయిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. అదే విధంగా నెట్టెంపాడు ప్రాజెక్టు , ఈ ప్రాజెక్టుకు కూడా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాతనే సర్వే చేయడం జరిగింది. ప్రాజెక్టులను తీసుకురావడం ద్వారా మహబూబ్‌నగర్ జిల్లావాసులకు నీటి సౌకర్యం కలిగించాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి కలిగింది. ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. అందువల్ల తప్పకుండా నెట్టెంపాడు ప్రాజెక్టును పూర్తి చేయాలని, అందుకు కావలసిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. యస్‌యల్‌బిసి లిఫ్ట్ యిరిగేషన్ స్కీమ్‌ను సత్వరమే పూర్తి చేయడం కోసం అక్కడ ఏవిధంగా నయితే ప్రజాప్రతినిధులతో కమిటీ వేశారో, అదే విధంగా యిక్కడ కూడా ప్రజాప్రతినిధులతో ఒక కమిటీ వేసి , ఆ కమిటీ ద్వారా ప్రాజెక్టును పూర్తి చేయవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా ఎప్పటినుండో ఆర్‌డియస్ ప్రాజెక్టు వుంది. ఆ ప్రాజెక్టు ద్వారా 80 వేల ఎకరాల భూమికి నీరు అందవలసి వుండగా కేవలం 30 వేల ఎకరాలకో, 40 వేల ఎకరాలకో మాత్రమే నీరు అందుతోంది. టెయిల్‌ఎండ్ ప్రాంతంలోని మరొక 40 వేల ఎకరాల భూమికి నీరు అందించే విధంగా తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

మా దగ్గర మీడియం యిరిగేషన్ ప్రాజెక్టులు వున్నాయి. కోయిల్ సాగర్ ప్రాజెక్టు వుంది. గత నాలుగైదు సంవత్సరాలుగా ఒక్క సంవత్సరం కూడా ఆ ప్రాజెక్టు నిండలేదు, అక్కడ పంట పండలేదు. ఆ ప్రాజెక్టు ఆయకట్టు భూములలో పంట పండని విషయం ఎంతో విచారంతో మనవి చేస్తున్నాను.

// బెల్ //

భీమా ప్రాజెక్టుకు ఈ సంవత్సరం ఈ ప్రభుత్వం కావలసిన నిధులను కేటాయించి పూర్తి చేయాలనే ఆలోచనతో వుంది కాబట్టి నేను ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదేవిధంగా జూరాలకు సంబంధించిన పవర్ ప్రాజెక్టు పూర్తి చేయకపోతే, పెండింగ్‌లో వున్నటువంటి లిఫ్ట్ యిరిగేషన్ స్కీమ్స్, భీమా, నెట్టెంపాడు పూర్తి కావు. కాబట్టి తప్పకుండా పవర్ ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి తగుచర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

// బెల్ //

ఈ ప్రాజెక్టులు గత పాలకుల నిర్లక్ష్యానికి గురి అయినాయి. కరెంట్ విషయంలో కూడా గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత కొన్ని సబ్ స్టేషన్స్ కొత్తగా నిర్మించడం జరిగింది. రైతులకు వ్యవసాయానికి కరెంట్ యివ్వడంపట్ల శ్రద్ధ చూపుతోంది. ఇంకా కొన్ని సబ్‌స్టేషన్స్ నిర్మాణం చేయవలసిన అవసరం వుంది. అధ్యక్షా, తమ ద్వారా పవర్ మినిస్టర్ గారికి మనవి చేస్తున్నాను. డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ యింకా కావలసిన అవసరం వుంది. అంతే కాకుండా మైనర్ యిరిగేషన్ విషయంలో యిప్పటికే ఈ ప్రభుత్వం ఎపిఆర్‌సి నిధుల ద్వారా చాలా చెరువులకు, గుంటలకు మరమ్మత్తులు చేయించడం జరిగింది. ఇంకా మిగిలిన చెరువుల రిపెయిర్స్ కూడా వీలైనంత త్వరగా పూర్తి చేయవలసిందిగా కోరుతున్నాను. ఈ డిమాండ్స్‌పై మాట్లాడడానికి అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.
మ.1.10

శ్రీ పి. కిష్టారెడ్డి(నారాయణఖేడ్): అధ్యక్షా, సమయాభావం వున్నప్పటికీ తమరు నాకు అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు. అధ్యక్షా, మహబూబ్ నగర్ జిల్లా ఎలా వుందో, మెదక్ జిల్లా కూడా అదే విధంగా వుంది. యావత్ రాష్ట్రంలో అన్ని రంగాల్లో వెనుకబడ్డ జిల్లా మెదక్ జిల్లా. రాష్ట్రంలో 40 శాతం ఫ్లో యిరిగేషన్ వుంటే, మెదక్ జిల్లాలో 15 శాతం మాత్రమే ఫ్లో యిరిగేషన్ వుంది. అందులోను మా నారాయణ్‌ఖేడ్ కాన్‌స్టిట్యుయెన్సీలో 5 శాతం మాత్రమే ఫ్లో యిరిగేషన్ వుంది. మా జిల్లా

మొత్తానికి మంజీరా నది ఒకటి మాత్రమే వుంది. మెదక్ జిల్లా ప్రజలు త్యాగం చేసి హైదరాబాదుకు త్రాగునీటిని సమకూర్చారు. సింగూరు ప్రాజెక్టులో 32 వేల ఎకరాల భూమి సబ్‌మెర్షన్‌కు గురి అయింది. సింగూరు ప్రాజెక్టును చేపట్టినప్పుడు 40 వేల ఎకరాల భూమికి నీరు యిస్తామని జీవో యిష్యూ చేయడం జరిగింది. కానీ యిన్ని సంవత్సరాలు గడిచినా ఒక్క ఎకరానికి కూడా నీటి సౌకర్యం కల్పించలేదు. గత సంవత్సరం మా నాయకుడి నాయకత్వంలో 25 మంది ఎంఎల్ఏలము సింగూరు ప్రాజెక్టు వద్దకు పోయి, హైదరాబాదుకు ఐదవ పైప్‌లైన్ వేయకూడదని చెప్పడం జరిగింది. ముందుగా 40 వేల ఎకరాలకు సాగుకొరకు నీరు యివ్వాలని అడిగితే యింతవరకు చర్య ఏమీ లేదు. ముఖ్యమంత్రిగారు ఎనౌన్స్ చేసి సంవత్సరం అయింది. మీడియం యిరిగేషన్ మంత్రిగారు చాలా అనుభవజ్ఞులు. వారు ఎడ్యుకేషన్ మినిష్టర్‌గా వుండగా నారాయణఖేడ్ వచ్చారు. మా నియోజకవర్గంలోని మీడియం యిరిగేషన్ ప్రాజెక్ట్ నల్లవాగు ప్రాజెక్ట్. దాని క్రింద 6 వేల ఎకరాల భూమి సాగు అవుతుంది. నిజామాబాదు జిల్లాలో 900 ఎకరాల భూమి సాగు అవుతుంది. దానికి లైనింగ్ వేసి 20 సంవత్సరాలు గడిచిపోయింది. రైట్ కెనాల్ ద్వారా నారాయణఖేడ్ ప్రాంతంలోని 4500 ఎకరాల భూమికి నీరు పారుతుంది. దీనికి లైనింగ్ వేసినట్లయితే నీరు వృథా కాదు. లైనింగ్ వేసినట్లయితే మరొక రెండు వేల ఎకరాల భూమి సాగులోకి వచ్చే అవకాశం వుందని ఎన్నోసార్లు హౌస్‌లో తెలిపాను. మండవ వెంకటేశ్వరరావుగారు హౌస్‌లో ఎస్యూరెన్సు యిచ్చినప్పటికీ, ఈ సంవత్సరం ఒక్క రూపాయి కూడా ఎలకేట్ చేయలేదు. మెదక్ జిల్లాలో మేజర్ యిరిగేషన్ లేదు. మైనర్ యిరిగేషన్, మీడియం యిరిగేషన్‌కు ఒక్క రూపాయి కూడా ఎలకేట్ చేయకపోవడం విచారకరమైన విషయం . 32 వేల హెక్టార్ల భూమిని త్యాగం చేస్తే, ఈనాడు హైదరాబాదు వాసులు నీరు త్రాగుతున్నారు. మా జిల్లాకు సాగు నీరు ఈనాటికీ యివ్వడం లేదు. భూములను కోల్పోయిన వారికి, ఇళ్లను కోల్పోయిన వారికి రు. 70 కోట్లు యిస్తామని హౌస్‌లో ఎస్యూరెన్సు యిచ్చి ఈనాటికి ఒక్క రూపాయి కూడా ల్యాండ్ ఎక్విజిషన్ కొరకు కేటాయించలేదు. ఇది ఎంతో విచారకరమైన విషయం . భూములు, ఇళ్లను కోల్పోయిన రైతులు బిచ్చం ఎత్తుకొని బ్రతికే పరిస్థితి వచ్చింది. హోం మంత్రిగారు మా జిల్లా యిన్‌ఛార్జ్ మంత్రిగారు కూడా. డిడిఆర్‌సి మీటింగ్‌లో ఈ అంశం వారి దృష్టికి కూడా తీసుకువచ్చాము. '' తప్పకుండా ఈ బడ్జెట్ సెషన్‌లో డబ్బు యిప్పించడానికి ఏర్పాటు చేస్తాను'' అని వారు హామీ యిచ్చారు. నేను తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి ఒక అంశం తీసుకువస్తున్నాను. ''సొమ్ము ఒకరిది, సోకు ఒకరిది '' అన్నట్లుగా హైదరాబాదు వాసులు త్రాగే నీరు మెదక్ నుండి వస్తుంది. కానీ మాకు యివ్వవలసిన రు. 70 కోట్లు కూడా ప్రభుత్వం యివ్వదు. ఎంతోమంది తమ ఆడపిల్లలకు పెళ్లిళ్లు కూడా చేయలేని దుర్భర పరిస్థితి వుంది. ఇరిగేషన్ మంత్రిగారిని కోరుతున్నాను. ఈ సంవత్సరం ఒక్క రూపాయి కూడా బాకీ లేకుండా డబ్బు యివ్వండి. లేనట్లయితే మెదక్ ప్రజల నుండి ఈ ప్రభుత్వం విషమ పరిస్థితిని ఎదుర్కొనవలసి వుంటుంది అని హెచ్చరిస్తున్నాను. నా నియోజకవర్గంలో 2 టియంసి వాటర్‌కు సంబంధించి 5 లిఫ్ట్ యిరిగేషన్ స్కీములను మంజూరు చేశారు. అందులో రెండు కంప్లీట్ అయినాయి. మరో మూడింటికి పనులు చేపడతామని అంటున్నారు. పోయిన సంవత్సరం సెప్టెంబర్‌లోనే 15 రోజుల్లో పనులు మొదలుపెడతాము అని అన్నారు. ఇంతవరకు దోర్నాల, చలకుర్తి, హంద్రీ మీద పనులు మొదలుకాలేదు. పనులుమంజూరు అవుతే నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మొత్తం 60 గ్రామాలకు గాను 30 గ్రామాలు ఎఫెక్ట్ అవుతాయి. ఇంకా ఇటుకపల్లి, రాయిపల్లి, సాల్వాపూర్, దెల్లాపూర్ మొదలైన చోట్ల ఎన్నో స్కీములు వున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం వున్నప్పుడు నారాయణ్‌ఖేడ్ ప్రాంతానికి 2 టియంసి వాటర్‌తో, ఐదు లిఫ్ట్ యిరిగేషన్ స్కీములను అప్పటి ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారు తీసుకున్నారు. అందులో రెండు లిఫ్ట్ స్కీములను మాత్రమే తీసుకున్నారు. మిగతా స్కీములు మంజూరై చేపట్టే స్థితిలో వున్నా చేపట్టడం లేదు. మంజూరైన లిఫ్ట్ యిరిగేషన్ స్కీములను వెంటనే చేపట్టవలసిందిగా కోరుతున్నాను. గతంలో జీవో యిష్యూ చేసి 40 వేల ఎకరాలకు సాగునీరు యిస్తామని, మంజీరా నదిలో మునిగిపోయిన అందరికీ, జోగిపేట, సంగారెడ్డి నియోజకవర్గాలకు సాగునీరు యిస్తామని చెప్పారు. దాన్ని అమలు చేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను. అదే విధంగా నల్లవాగుకు సిమెంట్ లైనింగ్ చేయడం కోసం వెంటనే చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. మెదక్ జిల్లాలో చాలా సోర్సెస్ వున్నాయి. మా జిల్లాలోని అన్ని కాన్‌స్టిట్యుయెన్సీలలో గ్రౌండ్ వాటర్ తక్కువగా వుంది. గ్రౌండ్ వాటర్‌ను పెంచడం కోసం ఎక్కువగా వాటర్ షెడ్ ప్రోగ్రామ్స్ తీసుకొని గ్రౌండ్ వాటర్ పెంచవలసిందిగా కోరుతున్నాను. వున్న

సోర్సెస్‌కు సంబంధించి యిన్వెస్టిగేట్ చేయించి, సర్వే చేయించి, మంజూరు చేయించి ఎక్కువ యిరిగేషన్ ఫెసిలిటీస్ కల్పించవలసిన అవసరం వుందని తెలియజేస్తున్నాను. తెలంగాణాలో అందరూ బోర్‌వెల్స్ పై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు.

// బెల్ //

ఎన్నికలకు ముందు మా నాయకుడు తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఫ్రీ కరెంట్ యిస్తామని చెప్పడం జరిగింది. తెలంగాణా ప్రాంతం వారు వ్యవసాయం కొరకు నూటికి 90 శాతం కరెంట్‌పై ఆధారపడి వున్నారు. ఈ ప్రభుత్వానికి రైతులను ఆదుకునే విషయంలో చిత్తశుద్ధి వుంటే , తెలంగాణా రైతాంగానికి ఫ్రీ కరెంట్ యివ్వాలని కోరుతున్నాను. అదే విధంగా సింగూర్ ప్రాజెక్టు క్రింద మెదక్ జిల్లాలోని 65 గ్రామాలు ఎఫెక్ట్ అయినాయి. ప్రభుత్వం ఆ గ్రామాలకు సంబంధించి రిహాబిలిటేట్ చేయవలసి వుంది. యం . వెంకటేశ్వరరావు గారు మేజర్ యిరిగేషన్ మంత్రిగా వుండగా రిహాబిలిటేషన్ క్రింద డబ్బు యివ్వని గ్రామాలకు డబ్బు యిస్తామని, ఇళ్లు కట్టిస్తామని చెప్పారు. చెప్పి ఒకటిన్నర సంవత్సరాలు గడిచినా ఈ ప్రభుత్వం కళ్లు తెరవకపోతే ఎలా? అది, యిది చేస్తామని చెప్పడం తప్ప, చేయడంలో మాత్రం జీరోగా వుంది. భూములు, ఇళ్లు కోల్పోయిన వారికి రిహాబిలిటేషన్ చేయవలసిన అవసరం వుంది. అవసరమైన చోట్ల లిఫ్ట్ యిరిగేషన్ స్కీములను చేపట్టవలసిందిగాను, 40 వేల ఎకరాలకు సాగునీటి సౌకర్యం కల్పించాలని కోరుతూ, ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి(అలంపూర్): అధ్యక్షా, ఈ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు. కేవలం మహబూబ్‌నగర్ జిల్లాలకే కన్‌ఫైన్ అయి మాట్లాడతాను. మహ బూబ్‌నగర్ జిల్లా తక్కువ వర్షపాతం వున్న జిల్లా. ఆంధ్రరాష్ట్రంలో రెండవ వెనుకబడిన జిల్లా. కరువు కాటకాలకు నిరంతరం గురి అవుతున్న జిల్లా. కేంద్రప్రభుత్వం గుర్తించిన 10 జిల్లాలలో మహబూబ్‌నగర్ జిల్లా ఒకటి. అటువంటి జిల్లా గత ఐదు సంవత్సరాలుగా అభివృద్ధిచెందుతోంది. వలసపోతున్న కార్మికుల వలసలు ఆపడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో దత్తత జిల్లాగా గుర్తింపబడి , ఈ జిల్లా అభివృద్ధి చెందుతుందనే ఆశతో ప్రజలు ఎదురుచూస్తున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా ప్రొఫైల్ తీసుకుంటే , మొత్తం 221 జిల్లాలలో మహబూబ్‌నగర్ జిల్లాలో కల్టివబుల్ ఏరియా 35 లక్షల 32 వేల ఎకరాలు. అంటే మొదటి స్థానంలో వుంది. చివరిగా 22వ జిల్లా రంగారెడ్డి జిల్లా వుంది. అదేవిధంగా యాక్చువల్ కల్టివేషన్‌కు వస్తే గుంటూరు జిల్లా ప్రథమస్థానంలో వుంది. మహబూబ్‌నగర్ జిల్లా 21వ స్థానంలో, మెదక్ జిల్లా చివరి స్థానంలో వున్నాయి. కల్టివబుల్ ఏరియా తీసుకుంటే 76.5 శాతం వుంది. యాక్చువల్ ఆయకట్ ఏరియా 3.01 శాతం మాత్రమే వుందని ఈ సందర్భంగా తమ ద్వారా మనవిచేస్తున్నాను.
మ.1.20

ఇవన్నీ కుంటలు, చెరువులు ద్వారా ఏర్పాటైన ఇరిగేషన్. ఈనాడు చెరువులు, కుంటలు పూడికలైపోయి, తెగిపోయాయి. యాక్చ్యువల్ కల్టివబుల్ ల్యాండ్ కేవలం 1.20 . అదే విధంగా గత 50 సంవత్సరాలుగా మహబూబ్‌నగర్ జిల్లాకు ఏ విధంగా అన్యాయం జరిగిందో ఒకసారి చూస్తే, వాస్తవంగా కృష్ణా బేసిన్‌ను 100 శాతం తీసుకొంటే, కృష్ణా బేసిన్ నుండి ఇంకొక బేసిన్‌కు నీటిని పంపించకూడదు. కాని దురదృష్టవశాత్తు, ప్రక్క బేసిన్‌కు పంపించడం జరిగింది ఎట్ ది కాస్ట్ ఆఫ్ మహబూబ్‌నగర్. ఆంధ్రరాష్ట్రంలో కృష్ణా నది 592 కి.మీ.లు ప్రవహిస్తే, అందులో 248 కి.మీ.లు ఒక్క మహబూబ్‌గర్ జిల్లాలోనే ప్రవహిస్తుంది. అంటే మహబూబ్‌నగర్ జిల్లాలో 42 శాతం ప్రవహిస్తున్నది. మొత్తం అలొకేటెడ్ వాటర్ 800 టిఎంసి. లు అయితే, మహబూబ్‌నగర్ జిల్లాలో కృష్ణా బేసిన్ క్రింద క్యాచ్‌మెంట్ ఏరియా 23.20 . దాని వల్ల 188.15 టి.ఎం.సి. ల నీటిని ఉపయోగించుకొనేందుకు మహబూబ్‌నగర్ జిల్లాకు హక్కు ఉంది. కాని వాస్తవ యుటిలైజేషన్ 31 టి.ఎం.సి.లు మాత్రమే. సర్‌ప్లస్ వాటర్‌లో కూడ జిల్లాకు అన్యాయం జరిగింది. ఎవరినైనా దత్తత తీసుకొంటే, దత్తత తీసుకున్న తల్లిదండ్రుల ఆధ్వర్యంలో ఆ పాపకు మంచి పోషణ లభిస్తుంది. కాని దత్తత తీసుకోబడిన మహబూబ్‌నగర్ జిల్లా ఈనాడు అనాధగా పెరుగుతున్నది.

మా దగ్గర ఆర్.డి.ఎస్., జూరాల అనే రెండు మేజర్ ప్రాజెక్టులున్నాయి. ఆర్‌డిఎస్ 1958 లో ప్రారంభమయింది. ఒకప్పుడు అది స్టేట్ ప్రాజెక్టు . భాషా ప్రయుక్త రాష్ట్రాల వల్ల అది ఇంటర్ స్టేట్ ప్రాజెక్టుగా మారిపోయింది. ఎక్కువ సమస్యలతో ఈనాడు అది బాధపడుతున్నది. ఆర్‌డిఎస్‌కి 15.91 టిఎంసిల వాటర్ రావలసి ఉంటే, 1958 నుండి 2002 వరకు కేవలం 8 టిఎం సిల వాటర్ కన్నా ఎక్కువ రాలేదు. దిన దినం నాసిరకంగా మారుతున్నది. 87, 500 ఎకరాలకు గాను 39 వేల ఎకరాలకు మించి ఇరిగ్రెట్ కాలేదు దాని క్రింద అంటే మీరు ఆశ్చర్యపోతారు. 87,500 ఎకరాల సాగుకు గాను ఈనాడు లింక్ ఛానల్ ఒకటి ఏర్పాటు చేస్తున్నారు. 30 వేల ఎకరాలకు ఇవ్వాలని, దానిని జూరాలతో అనుసంధానం చేసి, ఆర్‌డిఎస్‌ను అభివృద్ధి చేయాలని, ఆర్‌డిఎస్ క్రింద ఉన్న ఆయకట్టును స్టెబిలైజ్ చేయాలనే ఆలోచన జరుగుతున్నది. అయితే ఆర్‌డిఎస్ యొక్క రోగాలేమిటో ముందు గుర్తించండి. ఇరిగేషన్ మినిస్టర్ ద్వారా ఎంతో మంది డాక్టర్లు వచ్చారు. రోగాన్ని గుర్తిస్తున్నారు కాని ట్రీట్‌మెంట్ సరిగ్గా జరగడం లేదు. కనీసం ఆనరబుల్ మినిస్టర్ కడియం శ్రీహరిగారు ఈసారి అయినా గుర్తించి, సరైన ట్రీట్‌మెంట్ ఇస్తారనే నమ్మకంతో వారికి చెప్పడం జరుగుతున్నది. ఆర్‌డిఎస్ యొక్క ఉద్దేశ్యం ఏమిటంటే, ఆర్‌డిఎస్ ద్వారా 5 వేల ఎకరాలకు నీరు అందించాలని అందుకు గాను 1.1 టిఎంసి వాటర్ అలోకేట్ అయితే, అందుకు భిన్నంగా 3 టిఎంసిల కంటె ఎక్కువగా వాడుతున్నారు. 5 వేల ఎకరాల ఆయకట్టును 11 వేల ఎకరాలకు పెంచుకున్నారు. అదే విధంగా ఏదయితే కాలువ నిర్మాణం చేశారో, అది లోపభూయిష్టంగా జరిగింది. 850 క్యూసెక్కుల నీటి ప్రవాహం కొరకు కెనాల్‌ను డిజైన్ చేస్తే , ఈనాడు అందులో, కేవలం 770 క్యూసెక్కుల నీరు మాత్రమే ప్రవహిస్తున్నది. బార్డర్ దగ్గర 500 క్యూసెక్కుల కన్నా ఎక్కువ వాటర్ రావడం లేదు. దాని వల్ల ఆయకట్టు తగ్గిపోతున్నది. ఆర్‌డిఎస్‌ను డెవలప్ చేయాలనే విషయం మీ దృష్టిలో ఉంటే, ఏదయితే ఫ్యాలో ఏరియా ఏదయితే ఉందో దానిని అభివృద్ధి చేయాలంటే, కాలువను వెడల్పు చేయవలసిన అవసరం ఉంది. కాలువను వెడల్పు చేయడాకి 30 కోట్ల రూ.ల అంచనాలతో ఒక స్కీమ్ సిద్ధం చేశారు. కాబట్టి ఆ 30 కోట్ల రూ.లు ఖర్చుపెడితే కాలువ వెడల్పు కావడానికి అవకాశం ఉంది. అదే విధంగా ఆ కాలువ మేయిన్‌టెనెన్స్ కొరకు మన రాష్ట్రం కర్ణాటకకు 13 కోట్ల రూ.లు బాకీ ఉందని ఇటీవల చంద్రశేఖర్‌రావుగారు అక్కడి మంత్రిని కలిసిన సందర్భంగా చెప్పడం జరిగింది. కనుక ఆ బాకీ ఇచ్చినట్లయితే కాలువను వెడల్పు చేయడానికి వీలవుతుంది. తద్వారా మనకు రావలసిన వాటా ఏదయితే ఉందో, 770 క్యూసెక్కులు, 15.9 టిఎంసిల వరకు మనకు ఖచ్చితంగా వస్తుంది. ఆ విధంగా ఆర్‌డిఎస్‌ను డెవలప్ చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

ఇక జూరాల ప్రాజెక్టు విషయానికి వస్తే, 1998 లో దానిని జాతికి అంకితం చేశారు ముఖ్యమంత్రిగారు. కాని రైతులకు మాత్రం అంకితం జరగలేదు. 315 మీటర్ల లెవల్ వరకు దానిని ఆపేశారు. 315 మీటర్ల లోపల అయితే ప్రెజర్ బిల్డప్ కాదు. కాలువలో నీరు ప్రవహించదు. టేయిల్ ఎండ్‌కు నీరు పోయే పరిస్థితి లేదు. 318.6 మీటర్ల ఎత్తులో నీటిని నిలువ చేయవలసిన అవసరం ఉంది. దాని సామర్థ్యం పెంచవలసిన అవసరం ఉంది. 318.6 మీటర్ల ఎత్తుకు పెంచి, 11 టిఎంసిల నీటి నిలువ సామర్థ్యం పెంచినట్లయితే కర్ణాటక రాష్ట్రంలోని ప్రాంతం మునకకు గురవుతుంది కాబట్టి ఆ మేరకు కనీసం 30 కోట్ల రూ.లు వారికి కాంపన్‌సేషన్ ఇవ్వవలసి ఉంటుంది. కాంపెన్‌సేషన్ ఇస్తే గాని వారు అలా చేయరు. అలా చేస్తేనే గాని మనకు టేయిల్ ఎండ్‌కు నీరు అందదు. టేయిల్ ఎండ్‌కు నీరు ఇవ్వాలంటే, ఆర్‌డిఎస్ ద్వారా లింక్ ఛానల్‌కు నీరు పంపించాలంటే లైనింగ్ చేయవలసిన అవసరం ఉంది. లైనింగ్ చేయాలనుకొంటే, లెఫ్ట్, రైట్ సైడ్స్ ఒకేసారి చేసే బదులు, రైట్ సైడ్ కెనాల్ యొక్క లైనింగ్ ముందు పూర్తి చేసి, ఆ తరువాత లింక్ ఛానల్ ద్వారా ఆర్‌డిఎస్‌కు నీటిని పంపమని మీ ద్వారా కోరుతున్నాను. ఆర్‌డిఎస్ లింక్ ఛానల్ సక్సెస్‌ఫుల్‌గా పూర్తి కావాలంటే లైనింగ్ అవసరం . జూరాలకు లైనింగ్ అవసరం . దానికొరకు 75 కోట్ల రూ.లు కేటాయించారు. కాని అది సరిపోదు. ఇంకా తగినంతగా కేటాయించి ఆ లైనింగ్‌ను పూర్తి చేయమని మీ ద్వారా కోరుతున్నాను.

జూరాల ప్రాజెక్టు 1981లో ప్రారంభమయింది. 1998లో దానిని జాతికి అంకితం చేశారు. కాని ఇప్పటి వరకు 40 శాతం కన్నా ఎక్కువ ఇరిగేషన్‌కు క్రిందకు రాలేదు. ఇంకా 60 శాతం ఫ్యాలో ఏరియా డెవలప్ కావలసి ఉంది. దానికి గాను

తగినన్ని నిధులు కేటాయించవలసిన అవసరం ఉంది. నీటి కొరకు ప్రభుత్వం తగిన శ్రద్ధ వహించవలసిన అవసరం ఉంది. అదే విధంగా ఆర్‌డిఎస్‌కు సంబంధించి గత క్వార్టర్‌లో సుమారు 105 లక్షల రూ.ల లయబిలిటీస్ ఉన్నాయి. కంట్రాక్టర్లకు పేమెంట్ చేయవలసి ఉంది. లాస్ట్ క్వార్టర్ రిలీజ్ చేయకపోవడం వల్ల కంట్రాక్టర్లు ఎవరూ 13వ స్ట్రక్చర్‌ను కట్టడానికి ముందుకు రావడం లేదు. అది పూర్తి కాకపోతే లింక్ ఛానల్‌లో నీరు ప్రవహించదు. కాబట్టి మంత్రిగారు దీని మీద శ్రద్ధ వహించాలి. గత క్వార్టర్‌ను వెంటనే రిలీజ్ చేయవలసిన అవసరం ఉంది. కొత్తగా మళ్లీ 68 లక్షల రూ.లను బడ్జెట్‌లో కేటాయించారు. దానిని కూడ తొందరగా ఇస్తే గాని ఈ లింక్ ఛానల్ పూర్తి కాదు.

ఇక అసలు విషయానికి వస్తాను. లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ ద్వారానే మహబూబ్‌నగర్ జిల్లా సస్యశ్యామలం అయ్యే అవకాశం ఉంది. లిఫ్ట్ ఇరిగేషన్ గురించి ప్రతిసారి ఏవో మాటలు చెపుతున్నారు. కాని సరైన అవగాహనతో పని చేయడం లేదని మీ ద్వారా మనవి చస్తున్నాను. ఈనాడు భీమా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు సెంట్రల్ వాటర్ కమిషన్ వారి క్లియరెన్స్ ఉంది, టెక్నో ఎకనామికల్ క్లియరెన్స్ ఉంది. 200 టిఎంసిల వాటర్ దానికి ఇచ్చారు. 2 లక్షల ఎకరాలకు నీటిని పారించాలి. 31-12-1995లో దానికి ముఖ్యమంత్రి గారు శంఖుస్థాపన చేశారు. దానిని లిఫ్ట్ 1, 2 అనే రెండు ఫేజ్‌ల్లో చేయాలి. కాని ఇంతవరకు దానికి డబ్బులు కేటాయించిన పాపాన పోలేదు. అన్ని క్లియరెన్సులున్నప్పటికీ ఎందుకు ఆలస్యం చేస్తున్నారు?

అదే విధంగా సంగంబండ రిజర్వాయర్ భీమా ప్రాజెక్టులో ఒక భాగం . సంగంబండ రిజర్వాయర్‌కు సుమారుగా 140 కోట్ల రూ.లు అవసరం . దానికి క్లియరెన్సు కూడ ఉంది. వెంటనే ఈ రిజర్వాయర్‌ను పూర్తి చేయండి. ఇంతవరకు కేవలం 5 కోట్ల రూ.లు మాత్రమే ఖర్చుపెట్టారు. 1.9 కోట్ల రూ.లు రిలీజ్ చేసి 15 లక్షలో, 20 లక్షల రూపాయాలు మాత్రమే ఖర్చు పెడితే అది ఎప్పటికీ పూర్తి కాదు. దీనిని వెంటనే టేకప్ చేయాలి. ఇది భీమా ప్రాజెక్టులో అంతర్భాగంగా ఉంది కాబట్టి, భీమా ప్రాజెక్టును కూడ వెంటనే పూర్తి చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, ఇక నెట్టంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ విషయానికి వస్తే, Right side pf off-shor. Nettampadu was envisaged for two lakh acres. కాని దానిని 27 వేల ఎకరాలకు కుదించడం జరిగింది.
మ.1.30

27 వేల ఎకరాలైతే పూర్తి కాదు. దీనికి ముఖ్యమంత్రి గారు శంకుస్థాపన చేశారు. ఈ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషను రెండు లక్షల ఎకరాలకు పెంచడానికి ప్రయత్నం చేయండి. 2 లక్షల ఎకరాల పూర్తి అయితే గాని ఈ నాలుగు మండలాల్లో ఒక్క అంగుళం కూడా సస్యశ్యామలం కాదు.

మూడవది, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషను. కృష్ణా నుంచి నీళ్లు లిఫ్ట్ చేసి 11 లిఫ్ట్‌లతో దీనికివ్వాలని అంచనా. కాని దీనికి హై టెక్నాలజీతో హై గ్రావిటీ, హై హెడ్‌తో పుట్టంగూడెం, ఎస్ఎల్‌బిసిలో నీరు తీసుకున్న పద్ధతిలో ఇచ్చినట్లు ఈ కల్వకుర్తి, నెట్టెంపాడు తీసుకోడానికి అవకాశం ఉంది. ప్రభుత్వం వీటి విషయం ఆలోచించిందా? వీటిని తీసుకోడానికి కమిట్‌మెంటు ఉండాలి. కమిట్‌మెంటు లేకపోతే కాదు. ఎస్ఎల్‌బిసిలో జీఓ ఇష్యూ చేశారు. అక్కడున్న ఎమ్మెల్యేలను కమిటీ మెంబర్సు చేశారు. ఆ కమిటీ సూచనల మేరకు ఏ విధంగా మానిటరింగ్ చేశారో ఆ పద్ధతిలో చేస్తే గాని ఈ ప్రాజెక్టులు పూర్తి కావు. నామ మాత్రంగా ఉంటే ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి కూడా చెడ్డ పేరు వస్తుంది. నేను మనవి చేసేది, మహబూబునగరు జిల్లాను వాస్తవంగా ఆదుకోవాలనే దృష్టి ఉంటే అసమానతలను తొలగించాలని వుంటే, తెలంగాణాకు అన్యాయం చేయకూడదని వుంటే, వ్యత్యాసం తొలగించాలనుకుంటే ఈ 3 లిఫ్ట్ ఇరిగేషను ఈ హైహెడ్, హై గ్రావిటీ లతో పుట్టంగూడెం, ఎస్ఎల్‌బిసి టైపులో జీవో ఇష్యూ చేసి మహబూబునగరు జిల్లా ఎమ్మెల్యేలను కమిటీలో మెంబర్సుగా పెట్టి పని చేయించడానికి ముందుకు వస్తారా?

అదే విధంగా కోయిల్‌సాగర్ ఉంది. దీనికి 4.9 టిఎంసి ఎలొకేషను ఉంది. కాని రాలేదు. 1.9 టిఎంసి మాత్రమే వస్తోంది. 13 వేల ఎకరాలకు మించి సాగుబడిలోకి రాలేదు. దీనికి క్లియెరెన్సు కూడా ఉంది. దీనిని చిత్తశుద్ధితో నిర్మించుకోడానికి సమయం ఆసన్నమైంది. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి చొరవ తీసుకుంటే, గౌ.మంత్రి శ్రీహరి గారు చొరవ తీసుకుంటే మహబూబునగరు అభివృద్ధి చేయడానికి అవకాశం ఉం టుంది. ఇలాగే కాలం గడిచిపోతే, అసంతృప్తి వస్తుంది. మహబూబునగరు జిల్లా ప్రజలు క్షమించరు.

శ్రీ వై.జి. శివరామరెడ్డి (ఉరవకొండ):- అధ్యక్షా, భారతదేశంలోనే అత్యల్ప వర్షపాతం నమోదవుతున్న రెండవ జిల్లాగా మా అనంతపురం ఉన్నదన్న విషయం మనకందరకూ తెలుసు. అయినప్పటికీ ఇప్పటివరకూ ఎంతోమంది రైతులు అక్కడ ఆత్మహత్యలు చేసుకుంటున్నప్పటికీ, ఆ జిల్లాను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఇది చాలా దురదృష్టకరం. ప్రతిసారీ ఎలక్షన్సు వచ్చినపుడు హంద్రీ నీవా కు అక్కడక్కడ శంకుస్థాపన చేయడం ప్రజలను మభ్య పెట్టడం చేస్తున్నారు. అలా 3 సార్లు శంకుస్థాపనలు చేశారు. నేటి బడ్జెటులో కేవలం రూ.20 కోట్లు మాత్రమే ఎలకేట్ చేశారు. అంటే సుమారు రూ.2 వేల కోట్లు కావలసిన దానికి ఈ ప్రాజెక్టులో 40 టిఎంసిల సామర్థ్యంతో నిర్మించుకోవలసిన అవసరం ఉన్నదానికి త్రాగునీరు స్కీముగా మార్చి, కేవలం 5 టిఎంసి మాత్రమే ఇస్తామని ప్రభుత్వం నిర్ణయించడం చాలా దురదృష్టకరం. దీనిని ఎట్టి పరిస్థితులలోనూ సంవత్సరానికి సుమారు రూ.500 కోట్లు లేక రూ.600 కోట్లు కేటాయిస్తే తప్ప దీనిని అనంతపురం జిల్లా వాసులకు అందించే పరిస్థితి ఉండదని, ఈ వాస్తవాన్ని ప్రభుత్వం గుర్తించాల్సిన అవసరం ఉందని కోరుతున్నాను. దానిపై తగిన చర్యలు వెంటనే ప్రభుత్వం తీసుకుని అసలు అన్ని రకాలుగా వెనుకబడిన అనంతపురం జిల్లాను ఆదుకోవాలని సభా ముఖంగా తెలియజేస్తున్నాను.

అలాగే తుంగభద్ర హైలెవెల్ ప్యారెల్ కెనాల్ నిర్మిస్తామని గత 10 సంవత్సరాలుగా ప్రభుత్వం చెబుతున్నప్పటికీ కర్ణాటక ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసినప్పటికీ దీనిపై ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రి గారు కనీసం ఆ గవర్నమెంటుతో సంప్రదింపులు జరపడానికి సుముఖత చెప్పకపోవడం దురదృష్టకరం. ప్రతిసారీ అనంతపురం జిల్లా వెనుకబడిన ప్రాంతమని, ప్రతి ఒక్కరూ చెబుతున్నారు కానీ ఇంత వరకూ దానికి అవసరమైన చర్యలు తీసుకోకపోవడం మాత్రం చాలా సిగ్గు చేటైన విషయం.

పిఎబిఆర్ డ్యాం 10 టిఎంసి ఎలొకేషన్ తో నిర్మాణం చేయాల్సి ఉన్నప్పటికీ అది ఒక మాన్యుమెంటుగా మిగిలిపోయే పరిస్థితి ఉంది. ఎలక్షను ముందు ఎన్నికల ప్రణాళికలో తెలుగుదేశం పార్టీ వారు చెప్పారు 10 టిఎంసి ఎలకేట్ చేస్తామని అనంతపూర్ జిల్లాను అభివృద్ధి చేస్తామని చెప్పారు. కాని ఇంతవరకూ ఎలాంటి చర్యలూ తీసుకున్న పాపాన పోలేదు. దయచేసి, ఎట్టి పరిస్థితుల్లోనూ వారు ఎనౌన్సు చేసిన విధంగా ఎలకేట్ చేయాలని కోరుతున్నాను.

ఎన్నో చెరువులు ఉన్నప్పటికీ బడ్జెటులో రిపేర్సుకి కేవలం రూ.10 వేలు, 8 వేలు ఒక్కొక్క చెరువుకి పెట్టడం జరిగింది. ఇది కేవలం అనంతపురం జిల్లావాసులను మోసం చేయడమే తప్ప దీని వల్ల ఎలాంటి ఉపయోగం లేదని, ఈ వాస్తవాన్ని ప్రభుత్వం గుర్తించాలని కోరుతున్నాను.

అలాగే మద్దిలేరు చెరువు ఎన్నో అవకతవకలతో ఉంది. వర్షాలు బాగా పడి, ఎంతో నీరు దానిలోకి చేరుతున్నప్పటికీ కాంట్రాక్టర్లు, ఇంజనీర్ల అవినీతి వల్ల కనీసం వాటర్ నిల్వ చేయలేకపోయిన పరిస్థితి ఉంటే, దానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? సంబంధిత ఇంజనీర్లు, కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుని, ఈ ప్రభుత్వం పెట్టిన డబ్బు రికవరీ చేయాల్సిన అవసరం ఉంది.

కొద్దోగొప్పో బోర్లు కింద, బావుల కింద పండించుకుందామని, కష్టపడి అప్పులు తెచ్చుకుని, రైతులు ఇబ్బందులు పడుతూవుంటే, కరెంటు లోవోల్టేజి సమస్యలు కూడా వచ్చాయి. 13 గంటలు ఇస్తామని ముఖ్యమంత్రి గారు ఇంతకు ముందు

చెప్పారు గానీ కాలేదు. తర్వాత 9 గంటలన్నారు. కనీసం నాలుగైదు గంటలు కూడా సరిగా కరెంటు రాని పరిస్థితి అనంతపురం జిల్లాలో ఉంది. అనంతపురం జిల్లా అన్ని రకాలుగా వెనకబడి ఉంది. ఇప్పటికి ఉన్న కరెంటు బిల్లులను రద్దు చేసి, ఫ్రీ కరెంటు ఇవ్వాలని కోరుతున్నాను.

ఇప్పటికే వలసలు ప్రారంభమైనాయి. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కాబట్టి ఒక స్పెషల్ ప్యాకేజీ ఎనౌన్సు చేసి తగిన చర్యలు తీసుకోవలసిందిగా సభాముఖంగా కోరుతూ, ఎట్టి పరిస్థితులలోనూ ఈ అనంతపురం జిల్లా వాసులను ఆదుకోవాలని, రైతులను ఆత్మహత్యల నుంచి కాపాడాలని, ఆ బాధ్యత ప్రభుత్వం పై ఉన్నదని తెలియజేస్తున్నాను. సాధ్యమైనంత త్వరగా నిర్ణయాలు తీసుకుని, సాగునీరు పై వివిధ రకాల ప్రోత్సాహకాలను రైతులకు ప్రకటించి, వారికి చేయూత నివ్వాలని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను.

అలాగే రాబోయే రోజులలో వేరుసెనగ, ఇతర పంటలకు సబ్సిడీ ని ఇవ్వాలి. ఇరిగేషను పైన ప్రభుత్వం దృష్టిని సారించాలని, తప్పకుండా వేల కోట్ల రూపాయలను మా జిల్లాకు కేటాయించాలని తప్పకుండా మా జిల్లాపై ప్రత్యేక శ్రద్ధను పెట్టి, ఫ్రీ కరెంటును ఇవ్వాలని కోరుతూ నాకీ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.
మ.1.40

శ్రీ పి. వెంకటేశ్వరరావు(ముదినేపల్లి) : నేను మూడు విషయాల గురించి ప్రస్తావించదలచాను. కృష్ణా బ్యారేజ్ క్రింద డెల్టా ఆయకట్టు11 లక్షల 9 ఎకరాలు ఉంది. దీనికిగాను బ్యారేజ్ గేట్లు చాలా సంవత్సరాలుగా రిపేర్లు చెపట్టడం లేదు. ఈ సంవత్సరం ఏపిఇఆర్‌పి క్రింద చేపడతామన్నారు. దాని క్రింద ఎంతఅమౌంట్ అనేది ఇందులో ప్రస్తావించలేదు. కేవలం రు.11లక్షల 50వేలు కేటాయించాలని చెప్పారు. రాబోయే రెండు సంవత్సరాలలో పూర్తి చేస్తామని చెప్పారు. ఈ ప్రకాశం బ్యారేజ్ మొట్టమొదట రైతుల కోసం కట్టారు. రైతుల ప్రయోజనాలు కాపాడడం కాకుండా ఈనాడు విటిపిఎస్‌కి దీనినిపెట్టడం వల్ల రాష్ట్రానికి ప్రయోజనం కలగడం లేదని అనడం లేదు. రైతుల ప్రయోజనాలు దెబ్బతింటున్నాయి. విటిపిఎస్ నుండి కోటానుకోట్ల రూపాయలు లాభం వస్తుంది కాబట్టి దానికి వేరే సదుపాయం వారు చూసుకోవలసింది. రైతులకు ఇవ్వాలంటే 11 అడుగుల ఎత్తున నీటిని నిలువ చేయవలసిన పరిస్థితి ఉంది. 11 అడుగుల నీరు ప్రకాశం బ్యారేజ్‌లో నిలువ చేయవలసిన అవసరం ఉంది. ఎన్నో సంవత్సరాల నుండి రిపేర్లు చేయకపోవడంవల్ల బ్యారేజ్‌లో 11 అడుగుల వరకూ నీరు ఉంటే ఉంటుందా, లేదా అనే పరిస్థితి ఈనాడు ఉంది. ఈనాడు అక్కడి రైతాంగం ఆందోళన చెందుతున్నారు. మొన్న ఢిల్లీ నుండి ఎక్స్‌పర్ట్ కమిటి వచ్చి చూశారు. నీరు రిమూవ్ చేస్తేతప్ప రిపేర్లు చేయడానికి వీలు లేదని అంటున్నారు. విటిపిఎస్ నుండి వచ్చిన కమిటివారు రిపేరు చేయించడానికి నీరు ఉన్నా చేయవచ్చని చెబుతున్నారు. ఈ విధంగా రెండు రకాల స్టేట్‌మెంట్స్‌వల్ల జిల్లా ప్రజలకు కన్‌ఫ్యూషన్ ఉంది. ప్రభుత్వం ఎటూ తేల్చిఈ విధంగా చేస్తామని చెప్పడం జరగలేదు. ఏపిఇఆర్‌పి క్రింద ఇంత అమౌంట్ కేటాయిస్తున్నామని మంత్రిగారు సమాధానం చెప్పాలి.

ఇక రెండవది, ఎన్నో సంవత్సరాల నుండి ఈ డెల్టా సిస్టం కృష్ణా, గుంటూరు, ప్రకాశం, పశ్చిమ గోదావరి జిల్లాలకుసంబంధించింది. ఈ రైతాంగం పంట అంతా ఎండిపోయే పరిస్థితి ఉంది. గత నాలుగు సంవత్సరాల్లో చూసినట్లయితే, ఆల్‌మట్టి ఎత్తు ఎప్పుడయితే పెంచారో అప్పటి నుండి పూర్తిగా డెల్టా ఎండిపోయిన పరిస్థితి ఉంది. ఇంతకుముందు, ఇప్పుడు సీజన్‌లో చూసినట్లయితే అప్పుడు 25 బస్తాలపైన పండించిన ఈ ప్రాంత రైతాంగం ఇప్పుడు నీరు దొరకక పొలాలన్నీ ఎండిపోయి ఈల్డ్ 10, 15 బస్తాలదిగుబడి స్థాయికి చేరుకుంది. ఇక్కడున్న నాయకులు చాలా మంది పెద్ద అపోహలో ఉన్నారు. కృష్ణా జిల్లా డెల్టారైంతాంగం గత ఎన్నో సంవత్సరాల నుండి ఎంతో లాభంతోపండించుకుంటున్నారు. డెల్టారైతాంగం కేవలం 20, 30 శాతం వరకూ మాత్రమే పండించే వీలుంది. కానీ కొల్లేరులో ఉన్న మా ప్రాంతం కానివ్వండి, వడ్లమూడి ప్రాంతం ఇవన్నీ కూడా ఇప్పుడు

ముంపుకు గురయి ఒక్కో పంట పోయే ప్రమాదం ఉంది. ఇప్పుడు కూడా గట్టిగా పండిన దాఖలాలు లేవు. ఈ డెల్టాలో నీరు రావాలన్నా పులిచింతల ప్రాజెక్ట్ కంపల్‌సరీగా రావలసి ఉంది. అనేక మంది నాయకులు పులిచింతలవస్తే ఏదో ప్రమాదం జరుగుతుంది, లేకపోతే డెల్టావారికి ప్రభుత్వం దోచి పెడుతుందనే అపోహాలో ఉన్నారు. అది ఎంతమాత్రమూ వాస్తవం కాదు. ఎన్నో సంవత్సరాల నుండి ఈ రాష్ట్రాన్ని ఆదుకొంటున్న డెల్టా రైతాంగాన్ని ఈ రకంగా నష్టపరచడం భావ్యం కాదు. ఏదయితే ప్రాంతీయ అసమానతలను చూపిస్తున్నారో ఆ అసమానతలు ఈ సభలో వస్తే దురదృష్టకరము. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత చూసినట్లయితే డెల్టాకి ఏ ఒక్క ప్రాజెక్ట్ కట్టిన దాఖలాలు లేవు. ప్రకాశం బ్యారేజ్ కట్టింది బ్రిటిష్‌వారి కాలంలో. నాగార్జునసాగర్ డ్యామ్ కట్టిన తరువాత కృష్ణా డెల్టావాసులకు లాభం జరగలేదు కానీ ఏవయితే తెలంగాణా ప్రాంతాలని చెబుతున్నారో, ఖమ్మం, నల్గొండల్లో ఎక్కువ లాభం చేకూరింది. కానీ కృష్ణా డెల్టా రైతులకు లాభం చేకూరలేదు.

ప్రత్యేకంగా మంత్రిగారికి చెప్పేదేమంటే, వాటర్ యూజర్స్ అసోసియేషన్స్‌వల్ల ప్రత్యేకంగా నాకు తెలిసినంతవరకూ డెల్టా ఏరియాలో ఎటువంటి ఉపయోగకరమయిన కార్యక్రమాలు జరగలేదు. రాజకీయాలకు అతీతంగా ఈ కమిటీలు ఉన్నాయని చెప్పారు. తమిరస, రుద్రపాక అనే వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ ఆ నాటి మంత్రిగారు స్టే ఇప్పించడం వల్ల అప్పటి నుండి ఇప్పటి వరకూ అంటే ఐదు సంవత్సరాలపాటూ ఎన్నికలు జరగలేదు. రాజకీయాలకు అతీతంగా లేదు. ఈ విషయం తెలుస్తోంది. వాటర్ యూజర్స్‌అసోసియేషన్ ద్వారా రైతులను ఆదుకుంటామని చెప్పడం ఎంతవరకూ సబబు. ఐదు సంవత్సరాల నాడు ఈ కార్యక్రమాలను చేపట్టి ప్రాజెక్టు కమిటీలుఏర్పాటు చేస్తామని చెప్పి ఈ రోజు వరకూ ఏమీ లేదని చెప్పడానికి విచారిస్తున్నాను. దయచేసి నేను చేతులు జోడించి తమ ద్వారా సభ్యులందరికి చెప్పేదేమంటే, డెల్టా ప్రాంతానికి అంతా దోచిపెడుతున్నారు, తెలంగాణా ప్రాంతానికి అంతా దోచి పెడుతున్నారనే భావం తీసేయాలి. ఎక్కడయితే నీటి అవకాశాలు ఉన్నాయో, ఎక్కడయితే మాగ్జిమం ఈల్డింగ్ తీసుకురావడానికి అవకాశం ఉందో అటువంటి చోట్ల తగువిధంగా సహాయం చేయాలి. అక్కడి రైతులకు కృషి చేయాలి. డెల్టాకి లాభం జరుగుతుందని చెప్పడం మంచి పద్ధతి కాదు.

ముఖ్యమంత్రిగారు సభలో ఉంటే వారికే చెప్పాలని అనుకున్నాను. మంత్రిగారికి తమ ద్వారా చెబుతున్నాను. పులిచింతల ప్రాజెక్ట్‌ఆయువుపట్టుగా ఉన్న డెల్టా ప్రాంత రైతాంగం అంతా 5 సంవత్సరాల పాటు తాము డబ్బు ఇస్తామని ఎకరానికి బస్తా చొప్పున కంట్రిబ్యూట్ చేస్తాము, 5 సంవత్సరాలే కాదు, 10 సంవత్సరాలు ఇవ్వాలన్నా చెప్పమనండి, దాని ప్రకారంగా రైతాంగాన్ని ఒప్పిస్తాము. కావాలంటే అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసియినా చెప్పమనండి. ఎలాగయినా ఈ ఎడారిగా తయారవుతున్న కృష్ణా డెల్టాను కాపాడమంటున్నాను. పులిచింతలకు కోటి రూపాయలు కేటాయించారు. అది సరిపోదు. కోటి రూపాయలు బోర్డులు పెట్టడానికి, ఇంజనీర్లను అపాయింట్ చేయడానికి అవుతుంది. కానీ పులిచింతల ప్రాజెక్ట్‌కు ఏ మాత్రం సరిపోదు. రైతుల కంట్రిబ్యూషన్‌ను ఉపయోగించుకోమనండి, వారు పెట్టవలసిన డబ్బును పెట్టమనండి. కేంద్ర జలసంఘం నుండి శాంక్షన్ రాలేదని అనేక సంవత్సరాలు ఆపారు. 96లో శాంక్షన్ వస్తే ఈనాటి వరకూ ఏ ఏర్పాటూ చేయకుండా , 1999లో రు.1 కోటి 70 లక్షలు పెట్టామన్నారు. దాన తరువాత నయాపైసా కేటాయించకపోవడం దురదృష్టకరం. దీని మీద చర్య తీసుకోవాలని కోరుతూ, నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలుతెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

Mr. Deputy Speaker: The House is adjourned to meet again at 8.30 a.m, on Monday, the 18th March, 2002.

[ Then the House adjourned at 1.48 P.M. to meet again at 8.30 a.m. on Monday, the 18th March,2002 ]